వార్త
తెలుగు జాతీయ దినపత్రిక

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

కర్నూలు fb.com/vaartha

Published from Kurnool, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Anantapur, Kadapa, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

21-9-2024 శనివారం సంపుటి: 30 సంచిక: 234 పేజీలు: 10+4 వెల: 6.50




మిస్ ఇండియా-వరల్డ్ వైడ్-24 సుందరిగా ధ్రువీ పటేల్ 2లో



# తిరుమల లడ్డూ కల్తీపై సమగ్ర నివేదిక ఇవ్వండి

## కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా ఆదేశం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూ తయారీకి వినియోగించే నెయ్యిలో జంతువుల కొవ్వులు కలిపినట్లు వచ్చిన ఆరోపణలను కేంద్ర ప్రభుత్వం తీవ్రంగా పరిగణించింది. తాజాగా కేంద్ర ఆరోగ్యశాఖ మంత్రి జెపి నడ్డా దీనిపై స్పందించారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర నివేదికను ఇవ్వాలని ఆయన ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును కోరారు. ఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో నడ్డా మాట్లాడుతూ నేను ఆయనతో మాట్లాడాను. వారి వద్ద ఉన్న సమాచారాన్ని పంపించమని చెప్పాను. కేంద్రం ఈ విషయంలో రాష్ట్రానికి పూర్తిగా సహకరిస్తుంది. ఫుడ్ సేఫ్టీ అండ్ స్టాండర్డ్స్ అథారిటీ ఆఫ్ ఇండియా నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకొంటాం. ఇప్పటికి నివేదికే కోరాం అని తెలిపారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై మరో కేంద్ర మంత్రి బండి సంజయ్ కూడా స్పందించారు. ఇది ఏ మాత్రం క్షమించరాని నేరమని ఆయన అభివర్ణించారు. అదే సమయంలో ఈ వ్యవహారంలో మత కోణం ఉంటుందనే అనుమానం వ్యక్తం చేశారు. బోర్డులో అన్యమతస్తుల కారణంగానే కల్తీ నెయ్యి సరఫరా అయిందన్నారు. తిరుమల ప్రసాదంలో కల్తీపై బిజెపి సీనియర్ నేత ముక్తార్ అబ్బాస్ నఖ్వీ స్పందించారు. ఇది ప్రజల విశ్వా సంపై నేరుగా జరిగిన దాడి. వారి నమ్మకాన్ని వమ్ముచేయడమే. పక్కా ప్రణాళికతో జరిగిన కుట్ర ఇది. కేవలం వ్యాపార ప్రయో జనాల కోసం కోట్ల మంది భక్తుల మనోభావాలను దెబ్బతీశారు. దీనికి కారకులను కఠినంగా శిక్షించాలి. ఇది ఏ మాత్రం క్షమిం చరాని నేరం అని వ్యాఖ్యానించారు. వైఎస్సార్సీ హయాంలో అపవిత్రంగా లడ్డూలు తయారుచేశారు. వాటిల్లో వినియోగించిన ముడిసరుకులు నాణ్యమైనవి వాడకపోవడం ఒక ఎత్తు. అపవిత్రమైనవి వాడటం మరో ఎత్తు. తితిదే పరీక్షలు చేయించగా ఈ విషయం నిర్ధారణ అయింది అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. తిరుమలలో ఇప్పటికే ఈ విషయంలో మార్పులు చేశామన్నారు.

# 'కొండ' లడ్డూకు కల్తీ జిడ్డు!



## ఆ పాపానికి 'కర్త'లెవరు?

## టిటిడి వర్గాలు, భక్తుల్లో అలజడి

## అరెస్టులు అనివార్యం!

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** తిరుమలలో ఎంతో పవిత్రంగా తయారుచేసే లడ్డూలకు కల్తీ నెయ్యి సరఫరా అయినా పట్టించుకోని పాపం ఎవరిదనే చర్చ మొదలైంది. గత ఐదేళ్లలో నాణ్యతలేని, కల్తీ నెయ్యి తక్కువ ధరకు సరఫరా చేస్తామని పలువురు మిల్క్‌డైరీ కాంట్రాక్టర్లు ఆసక్తి చూపినా దేవు నిఖజానాకు గండికొట్టి దోపిడీచేసిన పాపంలో, తప్పిదాలకు టార్గెట్ ఎవరనేది ఇప్పుడు అటు టిటిడి వర్గాల్లో ఇటు దేశవ్యాప్తంగా ఉన్న శ్రీవారి భక్తుల్లో చర్చనీయాంశంగా మారింది. లడ్డూల తయారీలో కల్తీ నెయ్యినేగాక ఏకంగా జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు , చేపనూనెతో బాటు ఇతరత్రా సోయాబీన్, పోద్దుతిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజోన్న, పత్తిగింజలతో నూనె వినియో గించారనేది ఇప్పుడు పెద్ద దుమారంరేపుతోంది. నిజంగా టిటిడి అధికారులకు, ధర్మకర్తలమండలికి ఈ వాస్తవాలు తెలి యదా?! తెలిసినా కమీషన్ల కోసం కక్కుర్తిపడి నోరుమూసుకుని పాలనసాగించారా అనేది సంచలనంగా మారింది. 2019లో రాష్ట్రంలో వైసిపి అధికారంలోకి వచ్చి ముఖ్య మంత్రిగా వైఎస్ జగన్మోహన్‌రెడ్డి హయాంలో తొలుత రెండుసంవత్సరాలు స్వయాన జగన్ బాబాయి, మాజీ ఎంపి వైవి సుబ్బారెడ్డి ఛైర్మన్‌గా నియమితు >>2


# క్షమించరాని నేరం

## తిరుమల శ్రీవారి ప్రసాదం కల్తీ బాధ్యులు తప్పించుకోలేరు..

## విచారణకు ఆదేశించాం

## తక్షణ నివేదిక ఇవ్వాలని టిటిడి ఇఒకు ఆదేశం

## మంత్రులు, అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు



**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల తిరుపతి దేవస్థానంలో శ్రీవారి లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో అపవిత్ర పదార్థాలు వాడిన అంశంపై రాష్ట్ర ప్రభుత్వ సీరియస్‌గా ఉంది. అత్యంత పవిత్రమైన తిరుమలలో జరిగిన ఈ అపచారం పై ప్రపంచ వ్యాప్తంగా వెల్లువెత్తుతున్న తిరుమలలో ఆందోళనలను భక్తుల ఆవేదనను ప్రభుత్వం పరిగణలోకి తీసుకుంది. గత ప్రభుత్వ పాలనీ సమయంలో తిరుమల లడ్డూ తయారీలో నాణ్యతా లోపాలు, అపవిత్ర పదార్థాల వాడకంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో ఉన్నత స్థాయి సమీక్ష చేశారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ హిందువుల మనోభావాలు దెబ్బతీసే రీతిలో మాజీ సీఎం జగన్ ప్రభుత్వం అనేక అక్రమాలకు పాల్పడిందన్నారు. దీనికి ప్రసాదానికి వినియోగించే నెయ్యిని కల్తీ చేయడమన్నారు. ఇందులో క్షమించరాని విషయం ఉందన్నారు. గత అయిదేళ్ళగా టీటీడీలో జరుగుతున్న అక్రమాలను నిలదీస్తూ వచ్చామన్నారు. ఇక్కడ జరిగిన దారుణాలకు గత ప్రభుత్వం పూర్తి బాధ్యత వహించాలన్నారు. శ్రీవారి ప్రసాదం కల్తీకి పా ల్పడిన వారు ఎక్కడకు తప్పించుకోలేరన్నారు. గత పాలకులకు ప్రజలకు గట్టిగానే బుద్ధి చెప్పారన్నారు. వారి అరాచకాలను సహించమన్నారు. వెంటనే ఈ అంశంపై విచారణకు ఆదేశిం చామన్నారు. ప్రసాదం కల్తీకి పాల్పడిన వారు ఎందుకు ఇంత దిగజారారో ఆలోచిస్తే అసహ్యం వేస్తోందన్నారు. గత అయిదేళ్ళల్లో టీటీడీ చైర్మనులు, కార్య నిర్వాహణాధికారులందరిని ప్రసాదం కుట్రలో భాగస్వామ్యం చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధానకార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్, మంత్రులు ఆనం రామనారాయణ రెడ్డి, >>2

## కఠిన చర్యలు తప్పవు

## డి.సిఎం పవన్



**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వివాదంపై ఏపీ డిప్యూటీ సీఎంపవన్ కల్యాణ్ స్పందించారు. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని >>2



## జత్వానీ కేసులో కీలక మలుపు 2లో

నిందితుడు కుక్కల విద్యాసాగర్ అరెస్టు

## ఆ కల్తీకి చంద్రబాబే బాధ్యుడు

అబద్ధాలకు రెక్కలు కట్టడంలో ఆయన సిద్ధహస్తుడు: మాజీ సిఎం జగన్







E-BOOK TODAY AT WWW.MARUTISUZUKI.COM OR VISIT YOUR NEAREST MARUTI SUZUKI DEALERSHIP.

BENEFITS UP TO ₹81 854**

MARUTI SUZUKI AUTHORISED DEALERS: RAYALSEEMA: JAYALAKSHMI: (ANANTHAPUR) CALL: 9456615555. ADARSHA: (KURNOOL) CALL: 9703492222. SRI DURGA: (ANANTHAPUR) CALL: 9573488873. MSA: (KURNOOL) CALL: 9100907770. BHARGAVI: (TIRUPATI) CALL: 9248709123. VISHNU CARS: (TIRUPATI) CALL: 8008080853. E-OUTLET: BHARGAVI: (CHITTOOR) CALL: 9248709123, (MADANAPALLY) CALL: 9248709123. MSA: (CUDDAPAH) CALL: 9848876006, (NANDYAL) CALL: 6309949735. SRI DURGA: (HINDUPUR) CALL: 9573688815. VISHNU CARS: (NAGARI) CALL: 7842230888. (PILERU) CALL: 6309038666. (PALAMANERU) CALL: 9154983857.

** Offer includes consumer offer, retail support, exchange offer, and ISL/ Corporate offer (wherever applicable) on select models/ variants. For more details, please contact your nearest ARENA dealership. **Maruti Suzuki reserves the right to withdraw offers at any point in time without any advance notice. Offers valid for limited models and in select states only. Terms & Conditions apply. The terms and conditions are subject to change without any prior notice. *Accessories and features shown in the pictures may not be part of the standard equipment and may vary according to the variant. Creative Visualization. Images used are for illustration purposes only. Car colour shown may vary from actual body colour due to printing on paper. Black Glass shade on the car is due to lighting effect. ^As certified by the Test Agency under Rule 115(G) of Central Motor Vehicles Rules 1989. ^1.2L Zxi Petrol Variant. Above offers are valid till 30th September 2024 or till stocks last, whichever is earlier.



శుక్రవారం జార్ఖండ్‌లోని రాంచీలో ఎన్ఐఎస్ఎ కారక్రమంలో పాల్గొన్న రాష్ట్రపతి ముర్ము

# క్షమించరాని నేరం

>> నిమ్మల రామానాయుడు అనగాని సత్యప్రసాద్ కొల్లురవీంద్ర, కొలుసు పార్థ సారథితో పాటు ఉన్నతాధికారులతో తిరుమల అంశంపై ముఖ్య మంత్రి సమీక్ష చేశారు. లడ్డూ తయారీలో గత ప్రభుత్వ హయాంలో జరిగిన తప్పిదాలపై ఈ రోజు సాయంత్రంలోగా సమగ్ర నివేదిక ఇవ్వాలని టీటీడీ ఈవోను ఈ సందర్భంగా ముఖ్యమంత్రి ఆదేశించారు. తిరుమల పవిత్రత కాపాడే విషయంలో ఆగమ వైదిక, ధార్మిక పరిషత్‌తో చర్చించి చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ప్రకటించారు. భక్తుల విశ్వాసాలను ఆలయ సంప్రదాయాలను కాపాడతామని సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు.





శుక్రవారం విజయవాడలో మీడియాతో మాట్లాడుతున్న శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్‌జీ

## కఠిన చర్యలు తప్పవు: డి.సిఎం పవన్

>> దెప్పారు. ఎక్స్ లో ఓ సంస్థ ఫిర్యాదు చేస్తూ పెట్టిన పోస్టుకు ఆయన రిప్లై ఇచ్చారు. ఈ అంశం పై తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నట్లు పవన్ పేర్కొన్నారు. వైకాపా హయాంలో ఉన్న తితిదే బోర్డ్ ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పాల్సొన్నారు. తిరుమల లడ్డూలో జంతువుల కొవ్వు వినియోగించడం ఆందరి మనోభావాలను దెబ్బతీసిందన్నారు. ఆలయాల్లో జరిగే అంశాల పర్యవేక్షకు జాతీయ స్థాయిలో సనాతన ధర్మరక్షణ బోర్డు ఏర్పాటు చేయాల్సిన సమయం ఆసన్నమైందని పవన్ అభిప్రాయపడ్డారు. దీనిపై అన్ని వర్గాల వారితో జాతీయస్థాయిలో చర్చ జరగాలన్నారు. సనాతన ధర్మానికి ఏ రూపంలో ముప్పు వచ్చినా మనమంతా కలిసికట్టుగా నిర్మూలించాలని పేర్కొన్నారు. జగన్ మోహన్‌రెడ్డి హయాంలో తితిదే మహాప్రసాదమైన లడ్డూల తయారీలో వినియోగించిన నెయ్యిలో పంది కొవ్వు, గొడ్డు కొవ్వు, చేప నూనె వంటికి కలగలిసి ఉండొచ్చనే అనుమానాన్ని గుజరాత్‌కు చెందిన నేషనల్ డెయిరీ డెవలప్‌మెంట్ బోర్డు కాఫ్ లిమిటెడ్ సంస్థ వ్యక్తం చేసినట్లు తెలిపా తెలిపింది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో తాము పలు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలిసి ఉన్నట్లు ఆ పరీక్షలో వెల్లడైందని వివరించింది. దీనిపై పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది. ఈ విషయంలో బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఇప్పటికే సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

# 'కొండ' లడ్డూకు కల్తీ జిడ్డు!

>> లయ్యారు. టిటిడిలో ఏకంగా జెఇఒ పోస్టును అప్‌గ్రేడ్ చేసి అదనపు ఇఒ పోస్టును సృష్టించి కేంద్రంలోని రక్షణవిభాగంలో ఉన్న ఏవి ధర్మారెడ్డిని తిరుమలకు తీసుకువచ్చారు. ఆ స్థానంలో ఏకంగా అదనపు ఇఒగా నియమించి పా లన సాగించారు. అప్పట్లో టిటిడి ఇఒగా డాక్టర్ కెఎస్ జవహర్‌రెడ్డి నియమితులై రెండేళ్ళు పాలన సాగించారు. ఇదంతా యధావిధిగా జరుగుతూ సామాన్యభక్తులకు సౌకర్యాలు కల్పించడంలో రాజీలేని ధోరణితో పనిచేశామని బాకా ఊదుకున్నారు. అదేగాక అప్పట్లోనే వరుసగా ప్రతినెలా మొదటి శుక్రవారం నిర్వహించే "డయల్ యువర్ ఇఒ"లోనూ అపరిమితంగా భక్తులు లడ్డూల నాణ్యత, రుచిపై తీవ్రస్థాయిలో అసహనం, అసంతృప్తి, ఆగ్రహం వ్యక్తం చేశారు. అయినా టిటిడి అధికారుల్లో ,ధర్మకర్తల మండలిలో చలనం రాలేదు. ఈ ఫిర్యాదులు కొనసాగాయి. ఈ దశలో సుబ్బారెడ్డి హయాంలోనే టిటిడికి నెయ్యిసరఫరా చేసిన కర్నాటక కెఎంఎఫ్ నందిని డైరీ కూడా ఉంది. అప్పట్లో కొంతవరకు లడ్డూల నాణ్యతపై దుమారం రేగుతూనే ఉన్నా చివరకు 2023లో ధర్మకర్తల మండలి మార్పుజరిగింది. ఈ మార్పుతో టిటిడిలో పూర్తిగా నెయ్యిసరఫరాలో నాణ్యతలేదని, దీనివెనుక టిటిడిలో ఓ ఉన్నతాధికారి హస్తం, తమిళనాడుకు చెందిన ఓ నేత ప్రమేయం కూడా ఉందని టిటిడి వర్గాల్లో చర్చమొదలైంది. ఆ ఐదేళ్ళు ఓ ఉన్నతాధికారి, టిటిడి ధర్మకర్తలమండలి చెప్పిందే వేదం.. చేసిందే శాసనంగా టిటిడిలో మారింది. ఇందుకు తగ్గట్లు ఆలయ అధికారులు, పోటు అధికారులు ,ఇంజనీరింగ్, మార్కెటింగ్ విభాగంలో డిప్యూటీ ఇఒ స్థాయి కీలక అధికారులు, ఆరోగ్యవిభాగం వైద్యులు కూడా నోరుమెదిపిన పాపానలేదు. దీంతో కల్తీచలామణి జరిగిందనేది ఏకంగా పోటు కార్మికులు ప్రస్తుత ఇఒ,అదనపు ఇఒలకు ఫిర్యాదు చేయడం కల్తీని బహిర్గతం చేసింది. ఇప్పుడు లడ్డూలకు వినియోగించిన కల్తీనెయ్యిలో జంతువుల కొవ్వు, కొన్ని నూనెలు వాడారనేది భక్తులను కలచివేస్తోంది. దీనిపై ఇప్పటికే వైసిపి తప్పును సరిదిద్దుకునే పనిలోదారులు వెతుకుతుండగా ,కేంద్రం కూడా తీవ్రంగానే స్పందించింది. మరీ రోజుకు తిరుమలలో 3.50 లక్షల లడ్డూలు తయారు చేస్తారు. ఈ లడ్డూలను అనాదికాలం నుండి భక్తులు ఎంతో పవిత్రంగా, నాణ్యతతో రుచిగా ఉండాలని కోరుకుంటారు. ఏటా 700 కోట్ల రూపాయలవరకు లడ్డూల అమ్మకాల ద్వారా ఆదాయం వస్తున్నా ఇంతటి పాపానికి కల్తీ నెయ్యి సరఫరా జరగడం,దానిని అలాగే తనిఖీలు చేయకుండా వినియోగించడంలో పాపం ఎవరిదనేది మాత్రం ఇప్పుడు దేవుడు లెక్కల్లో చేరింది. బయటి మార్కెట్లో గత ఐదేళ్లలోకూడా నాణ్యమైన నెయ్యి కిలో వెయ్యిరూపాయల వరకు ధర పలికినా టిటిడికి కొన్ని డైరీలు కాంట్రాక్టర్లు కిలో 320రూపాయల నుండి 411 రూపాయలకే ఎలా సరఫరా చేయ గలిగారనేది ఇప్పుడు అధికారుల్లో సంచలనం రేపుతోంది. గత పాలకమండళ్ళు దేవుని సేవలో అనే పేరుతో నాసిరకం ఆహారపదార్థాలు సరఫరా చేసుకుని కమీషన్లు దండుకున్నారనే ఆరోపణలు ఇప్పుడు దేశవ్యాప్తంగా గుప్పు మంటోంది. దేవుని లెక్కల్లో అరెస్టులు తప్పవనేది అధికార వర్గాల్లో పెను దుమారం రేపుతోంది. మరీ సాక్షాత్తు వడ్డీకాసుల వెంకన్న శిక్షలో ఎవరనేది మాత్రం కాలం నిర్ణయించనుంది. ఇదిలా ఉండగా ఇప్పటికే వైసిపి నేతలు ప్రభుత్వ ఆరో పణలకు కౌంటర్ సిద్ధం చేయగా, ఏకంగా హైకోర్టును ఆశ్రయించారు. పలువురు ప్రముఖ భక్తులు కూడా లడ్డూల కల్తీ నెయ్యి బాగోతంపై తమదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేయడం కొసమెరుపు.

# జత్వానీ కేసులో కీలక మలుపు
## కుక్కల విద్యాసాగర్ అరెస్టు

**విజయవాడ క్రైం,సెప్టెంబరు 20,ప్రభాతవార్త:** ముంబాయి సినీ నటి కాదంబరి జత్వానీ కేసులో కీలక నిందితుడైన వైసిపి నేత కుక్కల విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలియవచ్చింది. ఫోర్జరీ పత్రంతో తనపై తప్పుడు కేసు పెట్టి తనను,తన తల్లిదండ్రులను ఇబ్బందులకు గురిచేసారని జత్వాని ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఇబ్రహీంపట్నం పోలీసులు కుక్కల విద్యాసాగర్ తదితరులపై నేరానికి పాల్పడినట్లు తప్పుడు ఆరోపణలు చేయడం,ఫోర్జరీ,ఛీటింగ్,కుట్ర, అసభ్య ప్రవర్తన, తదితర సెక్షన్ల క్రింద కేసు నమోదు చేశారు. దర్యాప్తులో భాగంగా కుక్కల విద్యాసాగర్ ఆచూకీ కోసం పోలీసులు ప్రయత్నం చేశారు. ఆ ప్రయత్నంలో భాగంగా విద్యాసాగర్ తన స్నేహితుడి సెల్‌ను వాడుతున్నట్లు సాంకేతికత ఆధారంగా కనుగొన్నారు. సదరు సాంకేతికత ఆధారంగా విద్యాసాగర్‌ను డెహ్రాడూన్‌లో అరెస్ట్ చేసినట్లు సమాచారం.అతనిని దర్యాప్తు నిమిత్తం విజయవాడకు తీసుకువస్తున్నట్లు తెలియవచ్చింది.

విద్యాసాగర్‌ను విచారిస్తే ఎవరెవరు జత్వానీపై దాడి చేశారో, ఈ వ్యవహారం అంతటికి కర్త,కర్మ,క్రియ ఎవరో,తెర వెనుక నున్న రాజకీయ నాయకుల పేర్లు, జత్వానీపై ఇంటరాగేషన్ పేరుతో దాడి చేసిన పోలీసుల పేర్లు బయటకు వస్తాయని దర్యాప్తు అధికారులు భావిస్తున్నారు.కుక్కల విద్యాసాగర్ తదితరులపై 192,211,218, 220, 354(డి), 467,420, 469,471 రెడ్ విత్ 120(బి) ఐపిసిలతో పాటు 66ఏ ఐటి చట్టం క్రింద కూడ కేసు నమోదు చేశారు.

# జత్వాని కేసు: హైకోర్టులో క్రాంతి రాణా ముందస్తు బెయిలు పిటిషన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్త** ప్రతినిధి: సినీ నటి కాదంబరి జత్వానీపై అక్రమ కేసు వ్యవహారంలో సస్పెండడైన ఐపీఎస్ అధికారి క్రాంతిరాణా తాతా ముందస్తు బెయిలు కోరుతూ ఏపీ హైకోర్టులో పిటీషన్‌ను దాఖలు చేశారు. పిటీషన్‌పై సోమవారం విచారణ జరుపుతామని హైకోర్టు తెలిపింది.జత్వానీపై అక్రమ కేసు బనాయింపు,అరెస్ట్,వేధింపుల వ్యవహారంలో సీనియర్ ఐపీఎస్‌లు పీఎస్ఆర్ ఆంజనేయులు, కాంతిరాణా టాటా,విశాల్ గున్నీలను నిందితులుగా చేర్చే అవకాశముంది. దీనిపై పోలీసు ఉన్నతాధికారులు న్యాయ నిపుణులను సంప్రదిస్తున్నారు. న్యాయ సలహాలు అందిన తర్వాత ఒకటి రెండు రోజుల్లో నిర్ణయం తీసుకోనున్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేత కుక్కల విద్యాసాగర్‌తో పాటు ఐపీఎస్ అధికారులు పీఎస్ఆర్ ఆంజనేయులు,కాంతిరాణా,విశాల్ గున్నీలు చట్ట విరుద్ధంగా వ్యవహరించి ఫోర్జరీ పత్రాల ఆధారంగా తనపై అక్రమ కేసు పెట్టి,అరెస్టు చేశారంటూ ఈ నెల 13న జత్వానీ ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# అమరావతిలో అక్టోబర్ 10న గో ధ్వజస్థాపన

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త:** సనాతన హిందువులందరూ తమ తల్లిగా భావించే గోమాత సంరక్షణ కోసం గోప్రతిష్ఠా ఆందోళన్ కార్య క్రమం నిర్వహిస్తున్నట్లు పూజ్య శంకరాచార్య అవిముక్తేశ్వరానంద్‌జీ తెలిపారు. శుక్రవారం విజయవాడలో మీడియాతో ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటినుండి గోమాత రక్షణకోసం జరుగుతున్న ఆందోళనలో భాగంగా తాము ఈ సంవత్సరం మార్చి 14 నుండి మార్చి 28 వరకు గోవర్ధన్ నుండి ఢిల్లీకి పాదయాత్ర చేశామన్నారు. భారతదేశంలోని 37 రాష్ట్రాల రాజధానుల్లో గో ధ్వజాన్ని ప్రతిష్టిస్తామన్నారు. ఇందులో భాగంగా సెప్టెంబర్ 22 నుండి అక్టోబర్ 26 వరకు తమ నేతృత్వంలో గోప్రతిష్టాయాత్ర జరుపుతామన్నారు. కార్యక్రమంలో ఏపి రాష్ట్ర శంకరా చార్య స్వాగత కమిటీ ఛైర్మన్ వేమూరి ఆనంద్‌సూర్య, సమన్వయ కర్తలు గార్లపాటి విజయకుమార్, వారణాశి దుర్గా సారథి నదిరాజ్ ప్రకాష్, తడకపల్లి రావిం ద్రనాథ్, తాడేపల్లి సూర్యనారాయణ, కుందేటి సుబ్రహ్మణ్యం, బొగ్గారపు వేంకట కోటేశ్వరరావు, కుప్పా సత్యనారాయణ, కృష్ణకుమారి, పాముల పాటి అశోక్ తదితరులు ద్వారా నిర్వహించ బడుతోందన్నారు. ఏపి రాజధాని అమరావతిలో అక్టోబర్10న గో ధ్వజాన్ని ప్రతిష్టించి గోమహా సభను నిర్వహిస్తామన్నారు.

# ఆ కల్తీకి చంద్రబాబే బాధ్యుడు
## అబద్ధాలకు రెక్కలు కట్టడంలో ఆయన సిద్ధహస్తుడు: మాజీ సిఎం జగన్

**విజయవాడ,సెప్టెంబరు20,ప్రభాతవార్తప్రతినిధి:** వాస్తవాలను పక్కత్రోవ పట్టించడంలో సీఎం చంద్రబాబు సిద్ధహస్తుడని వైకాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఆరోపించారు.తిరుమల శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీకి ఆయనే బాధ్యుడన్నారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ తిరుమల లడ్డూపై చంద్రబాబు చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.తప్పుచేసిన వాడు చంద్రబాబే అనే అంశాన్ని తెలియకుండా చేయడానికి ఆయన ప్రయత్నిస్తున్నాడన్నారు. డైవర్షన్ పాలిటిక్స్ చేయడమే చంద్రబాబు పనిగా పెట్టుకున్నారన్నారు.తిరుమలలో కల్తీ నెయ్యి అంటూ రాజకీయాల కోసం దేవుడిని కుడా వాడుకునే నెజం బాబుదన్నారు.తన వైఫల్యాలను కప్పి పుచ్చుకునేందుకు చంద్రబాబు కటు కధలు చెబుతున్నారన్నారు.నెయ్యికి బదులు జంతు కొవ్వు వాడారని దుర్మార్గపు మాటలు మాట్లాడుతున్నారన్నారు.సీఎంగా ఉన్న వ్యక్తి ఇలా మాట్లాడటం కరెక్టేనా? కోట్లాడి మంది మనో భావాలరు దెబ్బతీయం సబుబేనా? అంటూ జగన్ ప్రశ్నించారు.దశాబ్దాల తరబడి ఒకే విధానంలో లడ్డూ తయారీ సామాగ్రి కొనుగోలు ప్రక్రియ జరుగుతుంది. ప్రతి ట్యాంకర్ ఎన్ఏ బీఎల్ సర్టిఫికేట్ తీసుకుని రావాలన్నారు.ఈ తరువా టీటీడీ మూడు నమునాలను తీసుకుని పరీక్షిస్తుందన్నారు.ఈ పరీక్షల్లో ఒకే అయితేనే ఆ సామాగ్రికి టీటీడీ అనుమతినిస్తోందన్నారు.ఈ విధానమంతా దశాబ్దాల నుంచి జరుగుతుం దన్నారు. 2014-19 మధ్య 14 నుంచి 15 సార్లు రిజెక్ట్ చేసారు. మా హయంలో 18 సార్లు రిజెక్ట్ చేసామన్నారు. టీటీడీకి అద్భుతమైన వ్యవస్థ ఉందని చెప్పడం మానేసి అబద్ధాలకు రెక్కలు కడుతున్నారన్నారు.జూలై12న శాంపిల్స్ తీసుకున్నారు. ఆ సమయంలో సీఎంగా చంద్రబాబు ఉన్నారన్నారు. జూలై17న ఎన్‌డీడీ బీకి పంపారన్నారు. 2 నెలల కితం రిజెక్ట్ అయితే ఇప్పటి వరకు బాబు ఏం చేస్తున్నారన్నారు.ఈ అంశంపై న్యాయబద్ధమైన విచారణ కోసం ప్రధాన మంత్రికి, సుప్రీంకోర్టు ప్రధాన న్యాయ మూర్తికి లేఖలు రాస్తామన్నారు.

# మిస్ఇండియా -వరల్డ్ వైడ్-24 సుందరిగా ధృవీపటేల్

**న్యూయార్క్, సెప్టెంబరు 20:** మిస్ఇండియా ప్రపంచసుందరి 2024 పోటీల్లో విజేతగా గుజరాత్‌కుచెందిన ధృవీ పటేల్ నిలిచింది. అమెరికాలో కంప్యూటర్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ విద్యార్థిని అయిన ఆమె అవకాశం వస్తే బాలివుడ్ చిత్రాల్లో నటించాలని ఉందని చెప్పింది. యునిసెఫ్‌కు అంబాసిడర్‌గా కూడా కొనసాగుతోంది. ఈపోటీల్లో మొదటి రన్నరప్‌గా లీసా అబ్దోల్‌హక్, రెండో రన్నరప్‌గా మాళ్విక శర్మలు నిలిచారు. న్యూయార్క్‌లోని ఇండియా ఫెస్టివల్ కమిటీ ఈపోటీలు నిర్వహించింది. టీన్ కేటగిరీలో సియర్రా స్యూరెట్ విజేతగా నిలిస్తే మిసెస్ కేటగిరీలో సువాన్ మౌట్టెట్ విజేతగా ఎంపికయ్యారు. ఈపోటీల్లో విజేతగా నిలవడం తనకు లభించిన అరుదైన గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఈ గౌరవం నాకు ఇచ్చిన కిరీటంకంటే గొప్పదని నా వారసత్వాన్ని ప్రతిబింబిస్తున్నదని, నావిలువలు నాకు వచ్చిన అవకాశాలు ప్రపంచంలోని ఇతరులందరికీ స్ఫూర్తిని స్తాయని భావిస్తున్నట్లు ఆమె తెలిపారు. అమెరికాలోని క్విన్నిపియాక్ యూనివర్శిటీలో కంప్యూటర్ ఇన్ఫర్మేషన్‌కోర్సు చదువుతోంది. ధృవీ కుటుంబం ఎన్నో ఏళ్లక్రితమే అమెరి కాకువెళ్లినా పటేల్‌మాత్రం ఆమె గుజరాతీని అనర్గళంగా మాట్లాడుతుంది. గతంలో మిస్ ఇంగ్లండ్ కిరీటం సొంతంచేసుకున్న ధృవీ బాలివుడ్ నటన తన కోరిక అని చెపుతోంది. 3డి చారిటీ అనే సంస్థను నడిపిస్తున్న ఈ మిస్ వరల్డ్ సుందరి సామాజిక సేవ తనకు ఆత్మసంతృప్తిని కలిగిస్తుందని వెల్లడించింది. అనాథలకు ఆహారాన్ని పంచడం వలంటీర్‌గా సాయంచేయడం ఫుడ్‌డ్రైవ్స్ లో పాల్గొనడం తనకు చాలా ఇష్టమని చెపుతోంది. ప్రకృతితో మమేకం అవుతుంది. బీచ్‌లో గడపడం, మంచు తో ఆడుకోవడం వంటివి మనసుకు ప్రశాంత తనిస్తాయని ఈ విశ్వసుందరి చెపు తోంది. టీన్స్ కేటగిరీలో రన్నరప్‌లుగా నెద ర్లాండ్‌కు చెందిన శ్రేయసింగ్, సూరినామ్‌నుంచి వచ్చిన శ్రద్ధా తేద్జోయ్‌లు నిలిచారు. ప్రవాస భారీయులు నీలమ్, ధర్మాత్మ శరణ్‌లు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

### వారం - వర్జ్యం

తేది : 21-09-2024, శనివారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
భాద్రపదమాసం, దక్షిణాయనం,
వర్షఋతువు, కృష్ణపక్షం,
చవితి సా. 6.14
భరణి రా. 12.35
వర్జ్యం : ఉ.11.27-12.55
దు.ఉ.6.04-7.41
రాహుకాలం - ఉ.9.00-10.30

### వార్తాఫలం

**మేషం :** మిత్రులసాయంతో ముఖ్యమైన పనులు కొంతవరకు పూర్తిచేస్తారు.

**వృషభం :** పట్టుదల పెరుగుతుంది. పారిశ్రామిక, కళారంగాలవారికి కొంత అనుకూలంగా వుండును.

**మిథునం:** భూముల క్రయవిక్రయాలలో లాభాలు పొందుతారు. అనుకోని ఆహ్వానాలు అందుతాయి.

**కర్కాటకం :** కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం. ప్రయాణాలలో నూతన పరిచయాలు.

**సింహం:** ఆర్థిక పరిస్థితి ఏమాత్రం ఆశాజనకంగా వుండదు. వ్యవహారాలు మందకొడిగా సాగుతాయి.

**కన్య :** కుటుంబ సభ్యులతో అకారణంగా విభేదాలు ఏర్పడతాయి. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై వేధిస్తాయి.

**తుల :** వివాహ, ఉద్యోగయత్నాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెట్టినా ముందుకు సాగుతారు.

**వృశ్చికం:** ఎదుటివారిని ఆకట్టుకొని ముందుకుసాగుతారు. దీర్ఘకాలిక సమస్యలు ఎదురై వేధిస్తాయి.

**ధనుస్సు:** వృత్తి-వ్యాపారాలలో స్వల్ప లాభాలు పొందుతారు. జీవితభాగస్వామి సలహాలు తీసుకుంటారు.

**మకరం:** ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తి చేస్తారు. చేపట్టిన కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురవుతాయి.

**కుంభం:** ఆరోగ్య సమస్యలు ఎదురైన చికాకులు పెడతాయి. ఇంటాబయటా మీ మాటే చెల్లుబాటుకాగలదు.

**మీనం:** శ్రమకు తగ్గ ఫలితం లభిస్తుంది. గృహ నిర్మాణ ఆలోచనలు కలిసివస్తాయి. వస్తులాభం.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# ఎఐఐబి సాయంతో పల్లెల్లో పక్కారోడ్లు
## గ్రామీణ రోడ్ల కోసం కొత్త ప్రాజెక్టు: డి.సిఎం పవన్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** నాణ్యత,సాంకేతికత కలగలిపి పటిష్టంగా గ్రామీణ రహదారులు అభివృద్ధి చేస్తున్నట్లు ఏపీ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కొణిదెల స్పష్టం చేసారు.ఓ ప్రాంతం అభివృద్ధి చెందాలంటే మొదట ఆ ప్రాంతంలో రవాణా మార్గాలు మెరుగవ్వాలనేది ఆర్థిక శాస్త్ర ప్రాథమిక సూత్రమన్నారు.శుక్రవారం ఉప ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో ఏఐఐబీ ప్రతినిధులు పవన్ కర్కి,తౌషిక్ రెహ్మాన్,పంచాయితీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖల అధికారులతో పవన్ కళ్యాణ్ ప్రాజెక్ట్ స్థితిగతులపై సమీక్ష నిర్వహించారు. రాష్ట్రంలో 250కి మించి జనాభా వున్న ప్రతి గ్రామానికి పక్కా రోడ్ల సదుపాయం కల్పించేలా,గ్రామాల మధ్య అనుసంధాన దారులను నిర్మించే కార్యక్రమానికి శ్రీకారం చుట్టనున్నారు. ప్రాజెక్ట్ స్వరూపాన్ని బ్యాంకు ప్రతినిధులు,పీఆర్ ఇంజనీరింగ్ అధికారులు ఆయనకు వివరించారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో వేసే రోడ్లు వరదలకు కొట్టుకుపోకుండా,వర్షాలకు ఛిద్రం కాకుండా ఉండాలని, ఆధునాతన పరిజ్ఞానం ఉపయోగించి వీటిని పక్కాగా వేయండి.రోడ్ల నాణ్యత విషయంలో ఏ మాత్రం రాజీపడొద్దు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రగతిలో భాగమై గ్రామీణ రహదారుల నిర్మాణానికి ముందుకు వచ్చి సాయం చేసిన బ్యాంకు ప్రతినిధులకు ఆయన హృదయపూర్వక అభినందనలు,కృతజ్ఞతలు తెలిపారు. బ్యాంకు ప్రతినిధులను సన్మానించారు. ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఇంజనీరింగ్ ఉన్నతాధికారులు బాబూ నాయక్,సివి సుబ్బారెడ్డి,పివి రమణమూర్తి,కె.చక్రవర్తి,బి.డి.శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# 30-31 నాటికి మూడవ అతిపెద్ద ఆర్థికవ్యవస్థగా భారత్
## ఎస్ అండ్ పి గ్లోబల్‌రేటింగ్ ఏజెన్సీ వెల్లడి

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ప్రపంచ ఆర్థికవ్యవస్థల్లో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ ఉన్న దేశంగా భారత్ వృద్ధిని సాధిస్తుందని గ్లోబల్‌రేటింగ్ ఏజెన్సీ ఎస్అండ్‌పి సంస్థ అంచనావేసింది. 2030-31 సంవత్సరం నాటికిభారత్ మూడోఅతిపెద్ద ఆర్థికవ్యవస్థ ఉన్న దేశంగా మారుతుందని అంచనావేసింది. సాలీనా 6.7శాతం వృద్ధిరేటు నమోదవుతుందని తెలిపింది. 2024 ఆర్థికసంవత్సరంలో భారత్ జిడిపి వృద్ధిరేటు 8.2శాతంగా ఉంటుందని, ప్రభుత్వం అంతకుముందు వేసిన 7.3శాతం అంచనాలకంటే ఎక్కువ నమోదవుతుందనివెల్లడించింది. ఎస్అండ్‌పి గ్లోబల్ ఇండియా నాయకత్వ మండలి అధిపతి అభిషేక్ తోమర్ మాట్లాడుతూ మధ్యకాలికంగాచూస్తే భారత్ ప్రగతి ఆరోగ్యకరంగా ఉందని, విభిన్న రంగాల్లో వృద్ధినమోదువుతున్నదని వెల్లడించారు. వాణిజ్యం, వ్యవసాయం, కృత్రిమమేధ, నిర్మాణాత్మక సంస్కరణలు వంటివి కొనసాగుతున్నాయని, ఇంధన డిమాండ్‌కూడా పెరుగుతున్నదని తెలిపారు. ఈ రంగాల్లో వృద్ధితోనే భారత్ ఆర్థికవృద్ధిపెరుగుతుందని అంచనావేసారు. భారత్‌కు మంచి యువ వర్క్‌ఫోర్స్ ఉందని వెల్లడించిన అధిపతి భారత్ ప్రపంచ దేశాల భౌగోళిక పరిస్థితులకు అనుగుణంగా వ్యూహాత్మకంగా మౌలికవనరులను పెంచుకుంటున్నదని, భారత్‌కు విస్తృత కోస్తాతీరం ఉందని, ఈసాయంతో వాణిజ్య ప్రయోజనాలను పెంచుకుంటున్నదన్నారు. భారత్‌లో 90శాతం వాణిజ్యం అంతా కూడా సముద్రర వాణాతోనే జరుగుతున్నదని, అందువల్ల ఓడరేవుల మౌలికవనరులు మరింతగాపెరుగుతున్నదన్నారు. దీనివల్ల ఎగుమతులు పెరుగుతాయని, భారీస్థాయిలో దిగుమతులకు కూడా ఆస్కారం ఉంటుందని తెలిపింది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/09/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 629673
2nd Prize Rs.7000/- 64209
3rd Prize Rs.3500/-
07628 22439 24577 28627 36693
49959 64559 78167 88315 88327
4th Prize Rs.200/-
1257 1314 1837 2008 2529
2738 4326 5936 6579 7381
5th Prize Rs.100/-
0561 0907 1140 1934 2635
2875 4524 4659 6777 6985
6th Prize Rs.50/-
0061 1785 3497 4909 6800 8643
0395 1847 3657 5003 6897 8745
0427 1869 3759 5300 6987 8800
0596 1933 3797 5552 7270 9056
0656 1956 4006 5718 7405 9103
0715 2167 4205 5840 7427 9276
0795 2317 4223 5883 7577 9337
0917 2469 4254 5924 7829 9379
0974 2775 4418 6007 7871 9391
1101 2810 4488 6300 8012 9524
1236 2925 4633 6351 8117 9578
1318 3024 4693 6373 8131 9619
1395 3148 4711 6488 8178 9669
1453 3242 4795 6562 8192 9687
1470 3249 4821 6583 8308 9949
1692 3366 4843 6698 8440
1738 3433 4871 6799 8540

SINGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 863294
2nd Prize Rs.7000/- 55256
3rd Prize Rs.3500/-
04208 21470 31956 39420 41678
48095 73112 81107 85233 95787
4th Prize Rs.200/-
0437 1197 1716 2060 2181
2253 2976 4257 7448 7948
5th Prize Rs.100/-
0196 0403 2216 3985 5135
6808 6994 7295 9429 9864
6th Prize Rs.50/-
0004 1741 3402 4798 6578 8209
0015 1762 3456 4810 6647 8314
0279 1819 3466 4855 6686 8369
0346 1971 3474 4973 6866 8432
0470 2638 3490 5194 6887 8497
0512 2681 3509 5208 7010 8529
0764 2731 3725 5330 7125 8554
0802 2867 3770 5422 7629 8734
0920 2924 3952 5570 7643 8974
1088 3007 3975 5627 7653 9001
1256 3024 4023 5666 7660 9316
1258 3036 4217 5752 7720 9393
1435 3047 4294 5876 7750 9396
1437 3309 4319 5893 7861 9477
1528 3311 4345 6319 8041 9740
1650 3335 4635 6407 8184
1715 3392 4706 6525 8191

KUIL SERIES Dr No:12
1st Prize Rs.100000/- 154625
2nd Prize Rs.7000/- 35442
3rd Prize Rs.3500/-
22560 32423 41538 43512 51106
60301 72806 76865 78637 82697
4th Prize Rs.200/-
0001 0829 1946 2809 3765
5608 6784 8144 8333 8722
5th Prize Rs.100/-
2100 2568 3201 3515 4570
4746 5875 6002 8061 8861
6th Prize Rs.50/-
0128 1844 3281 5297 7080 8219
0156 1878 3354 5353 7103 8315
0215 1897 3356 5355 7244 8510
0260 2009 3434 5388 7275 8535
0390 2148 3545 5494 7326 8708
0401 2149 3633 5554 7364 8928
0418 2181 3719 5649 7375 8930
0735 2357 3727 5791 7380 8978
0791 2380 3753 6115 7454 9028
0910 2460 3781 6195 7496 9060
1052 2636 3949 6228 7796 9354
1056 2842 4103 6498 8064 9371
1332 2860 4223 6505 8099 9759
1359 2902 4528 6654 8106 9948
1470 2912 4723 6690 8153 9968
1549 3038 4756 6768 8187
1733 3231 4848 7043 8201

ROSA SERIES Dr No:12
1st Prize Rs.100000/- 667164
2nd Prize Rs.7000/- 85819
3rd Prize Rs.3500/-
09607 16324 19617 26610 39714
49929 54517 56346 69706 85333
4th Prize Rs.200/-
0725 1463 2358 2765 3690
4136 5744 7397 8474 9404
5th Prize Rs.100/-
0375 4888 4961 5737 6100
6910 7103 7752 8746 9414
6th Prize Rs.50/-
0258 1973 3563 5722 7637 8802
0322 2151 3764 6001 7760 8876
0370 2153 3788 6199 7891 9021
0384 2249 4234 6363 7964 9189
0397 2269 4261 6379 8031 9228
0702 2303 4283 6382 8045 9358
0711 2305 4425 6436 8081 9411
0973 2461 4632 6592 8107 9423
1033 2517 4658 6632 8225 9431
1246 2541 4852 6672 8337 9575
1401 2684 4861 6726 8401 9610
1557 2905 4919 6827 8475 9760
1630 3090 5221 6977 8490 9834
1640 3118 5455 7090 8557 9857
1689 3126 5497 7163 8560 9967
1714 3225 5619 7493 8585
1793 3338 5702 7590 8744

KUMARAN SERIES Dr No:12
1st Prize Rs.100000/- 135323
2nd Prize Rs.7000/- 14826
3rd Prize Rs.3500/-
08537 16663 18661 19243 25776
27976 31396 34691 67615 81103
4th Prize Rs.200/-
1802 2345 3122 4184 4972
5096 5316 6210 8305 9565
5th Prize Rs.100/-
0042 0452 0700 1203 2175
3890 6142 8109 8510 8858
6th Prize Rs.50/-
0150 1724 3070 4608 6511 8125
0151 1755 3146 4702 6572 8163
0310 1838 3250 4766 6697 8314
0313 1848 3557 4884 6778 8454
0366 1947 3575 5015 6860 8553
0735 2116 3646 5034 6998 8639
0747 2165 3655 5501 7023 8674
0764 2301 3765 5568 7054 8936
0842 2369 4014 5656 7222 9181
0936 2467 4016 5732 7516 9310
0961 2690 4108 5741 7535 9351
0992 2789 4142 5801 7610 9438
1045 2829 4186 5847 7619 9761
1099 2866 4196 5890 7659 9971
1136 2925 4200 6121 7830 9997
1531 3008 4202 6204 7868
1629 3046 4371 6448 7884

VISHNU SERIES Dr No:12
1st Prize Rs.100000/- 965892
2nd Prize Rs.7000/- 29797
3rd Prize Rs.3500/-
11531 13806 20579 22332 29205
32061 42308 47469 74159 99493
4th Prize Rs.200/-
3637 4205 4238 5559 5633
5704 7072 7861 7862 9385
5th Prize Rs.100/-
2426 3730 4484 5078 7183
7458 8693 9023 9369 9633
6th Prize Rs.50/-
0237 2055 3686 5065 7143 8378
0411 2098 3709 5162 7327 8517
0425 2297 3782 5208 7337 8526
0426 2299 3831 5339 7358 8935
0504 2344 4044 5375 7510 8995
0722 2366 4082 5781 7537 9115
0740 2624 4105 5814 7581 9171
0787 2690 4157 5880 7632 9207
0849 2793 4184 5905 7639 9219
0908 2835 4272 6029 7663 9267
1059 2967 4396 6123 7678 9393
1173 3212 4470 6360 7783 9397
1503 3277 4664 6390 7844 9933
1640 3338 4752 6485 7876 9952
1671 3346 4784 6680 8032 9977
2027 3415 4824 6832 8327
2030 3503 4949 6843 8368

THE GOVERNMENT OF BODOLAND
Results of 20/09/2024
M.R.P. ₹.2/-

DEAR SERIES Dr No:12
1st Prize Rs.100000/- 526575
2nd Prize Rs.7000/- 86345
3rd Prize Rs.3500/-
16909 20068 28063 37496 39902
44928 56414 59321 70697 79011
4th Prize Rs.200/-
0208 1297 1694 3612 4855
4967 5559 6129 6967 8473
5th Prize Rs.100/-
0490 0665 1738 3066 3499
4649 4808 6071 7359 9984
6th Prize Rs.50/-
0153 1811 3748 5535 6781 8523
0418 1839 3907 5638 6852 8536
0467 1851 4087 5697 6971 8541
0481 1962 4113 5734 7317 8564
0484 2026 4474 5840 7373 8611
0622 2084 4586 5871 7524 8893
0688 2219 4632 5963 7560 9387
0735 2363 4652 6002 7562 9406
0935 2515 4721 6004 7755 9435
0944 2960 4725 6021 7880 9464
0967 3071 4863 6094 7910 9543
1079 3162 4891 6109 7955 9615
1146 3360 5016 6168 7971 9665
1262 3420 5178 6452 8214 9764
1279 3424 5181 6604 8266 9766
1502 3437 5401 6692 8464
1639 3579 5436 6707 8472

THANGAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 864449
2nd Prize Rs.7000/- 44840
3rd Prize Rs.3500/-
00274 23477 23997 39268 52962
81143 84340 89571 95114 98342
4th Prize Rs.200/-
0345 1457 1603 4279 5277
6384 7568 7630 8031 8598
5th Prize Rs.100/-
1554 2685 3192 5657 6506
6960 7998 9054 9419 9654
6th Prize Rs.50/-
0222 2382 3943 5527 6410 8357
0359 2544 3959 5529 6423 8434
0459 2613 4022 5588 6892 8571
0840 2625 4147 5633 6920 8683
0885 2632 4417 5672 7088 8946
0905 2640 4573 5709 7185 8966
0940 2815 4786 5877 7323 9012
1039 3001 4935 5890 7371 9088
1215 3016 5000 5921 7379 9338
1493 3052 5077 5954 7658 9553
1647 3162 5101 6000 7682 9653
1874 3249 5183 6077 7772 9663
2089 3492 5236 6079 7797 9769
2099 3674 5342 6113 7811 9817
2140 3686 5430 6257 7925 9933
2246 3751 5442 6277 7943
2366 3924 5479 6360 8144

ABBLE SERIES Dr No:12
1st Prize Rs.100000/- 734936
2nd Prize Rs.7000/- 95863
3rd Prize Rs.3500/-
09688 15720 18273 23041 35581
44313 46157 69006 94168 94288
4th Prize Rs.200/-
4587 6021 6038 6086 6254
6345 7799 8249 8691 9434
5th Prize Rs.100/-
1565 1820 2874 3494 5613
5830 7034 7220 7906 9958
6th Prize Rs.50/-
0236 1953 3433 5276 6795 8252
0315 2048 3499 5308 6910 8530
0438 2169 3509 5420 6995 8531
0478 2244 3672 5442 7009 8560
0516 2300 3789 5739 7062 8684
0521 2354 3852 5767 7125 8732
0621 2638 4165 5772 7293 8882
0711 2723 4271 5897 7489 8921
0750 2825 4356 5918 7493 9108
0889 2910 4485 5940 7548 9348
1067 2932 4759 6007 7584 9387
1088 3012 4770 6017 7699 9421
1369 3043 4872 6154 7789 9512
1458 3054 5024 6447 7850 9686
1601 3134 5031 6648 7890 9956
1727 3322 5057 6659 7948
1752 3365 5105 6663 8139

NALLANERAM SERIES Dr No:12
1st Prize Rs.100000/- 958713
2nd Prize Rs.7000/- 17599
3rd Prize Rs.3500/-
03699 07659 28300 49997 58013
62995 74073 82196 87605 89485
4th Prize Rs.200/-
4810 4917 4928 5456 6238
6348 6578 7706 7877 8642
5th Prize Rs.100/-
1132 1564 2475 2999 6612
6939 7157 7485 8901 9805
6th Prize Rs.50/-
0040 1115 2168 4229 7227 8503
0139 1178 2256 4556 7274 8796
0166 1189 2467 4560 7346 8920
0194 1196 2481 4691 7353 8921
0282 1229 2667 4871 7361 9156
0310 1298 2910 5138 7431 9199
0422 1320 2957 5318 7580 9212
0479 1478 3029 5377 7831 9234
0583 1529 3375 5993 7895 9406
0632 1541 3380 6067 7976 9638
0642 1559 3571 6130 7984 9703
0760 1606 3661 6393 8021 9818
0836 1634 4051 6528 8025 9848
0920 1712 4074 6617 8032 9906
0968 1718 4091 6989 8288 9950
1009 1725 4124 7066 8348
1057 1846 4136 7166 8462

SWARNALAXMI SERIES Dr No:12
1st Prize Rs.100000/- 262134
2nd Prize Rs.7000/- 73515
3rd Prize Rs.3500/-
16841 27406 27883 38744 49525
51434 62687 62778 84500 95180
4th Prize Rs.200/-
1838 2867 3984 4862 5001
6326 8063 8345 8994 9076
5th Prize Rs.100/-
0038 0102 1003 2700 3851
4372 5215 7420 8189 9846
6th Prize Rs.50/-
0120 2136 3942 5105 6489 8007
0170 2189 3996 5129 6500 8077
0179 2381 3997 5335 6592 8206
0294 2477 4171 5369 6691 8328
0479 2564 4380 5432 6737 8757
0751 2594 4408 5468 6762 8897
0799 2684 4427 5911 6791 9063
0881 3036 4542 5918 6956 9093
0948 3110 4593 6005 6958 9380
1076 3124 4610 6013 7088 9512
1097 3547 4733 6065 7132 9553
1252 3652 4779 6233 7451 9590
1272 3706 4857 6262 7466 9600
1430 3741 4918 6270 7631 9739
1489 3850 5021 6306 7704 9818
1882 3892 5027 6419 7898
1948 3904 5069 6448 7925

LION SERIES Dr No:12
1st Prize Rs.100000/- 237226
2nd Prize Rs.7000/- 94398
3rd Prize Rs.3500/-
15197 26309 26771 37561 37897
48178 61155 61550 72601 83614
4th Prize Rs.200/-
0042 0884 1932 2916 3960
4918 7704 7878 9208 9783
5th Prize Rs.100/-
2041 2592 2603 4273 4374
5293 5526 6546 8434 8607
6th Prize Rs.50/-
0234 2519 3644 4985 6868 8392
0257 2763 3773 5211 6906 8472
0435 2784 3871 5287 6956 8644
0943 2880 3898 5309 6987 8819
0987 2902 3993 5459 7140 8974
1052 2919 4017 5551 7194 9020
1105 3139 4207 5782 7280 9353
1136 3141 4221 5797 7313 9490
1529 3155 4290 5853 7486 9644
1536 3186 4294 5895 7488 9677
1759 3270 4421 5953 7691 9792
1868 3272 4554 6152 7702 9853
1965 3291 4586 6347 7978 9913
1970 3456 4628 6598 8194 9938
2049 3498 4635 6630 8277 9990
2253 3560 4673 6756 8279
2312 3570 4760 6843 8306



# వైఎస్సార్సీ అంతమైనట్లే

## సజ్జల, విజయసాయిరెడ్డి ఆ పార్టీలో ఉండరు:షర్మిల

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూలో కల్తీపై కేంద్ర హోంశాఖకు లేఖ రాస్తామని ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ వ్యవహారంపై సీబీఐ విచారణ జరిపించాలని ఆమె డిమాండ్ చేశారు. గవర్నర్‌ను కలిసి లడ్డూ కల్తీ వ్యవహారంపై ఫిర్యాదు చేస్తాం. వైకాపా విశ్వసనీయతను కోల్పోయింది. వైఎస్ఆర్ మంచి పేరు సాధిస్తే జగన్ చెడ్డపేరు తెచ్చుకున్నారు. హామీలు అమలు చేయకుండా గతంలో మోసం చేశారు. రుషికొండపై ఆయన కబ్జాలు చేశారు. వైఎస్ఆర్‌కు జగన్‌కు పొంతనే లేదు. వైకాపా అంతం అయినట్లే ఆ పార్టీలో జగన్ తప్ప ఎవరూ మిగలరు. సజ్జల విజయసాయిరెడ్డి కూడా అందులో ఉండరు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి అని షర్మిల తెలిపారు.

# సిఐడి అధికారి విజయ్‌పాల్ ముందస్తు బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వు

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ఎమ్మెల్యే రఘురామకృష్ణ రాజు ఇచ్చిన ఫిర్యాదుపై అప్పటి సీఐడీ అధికారి విజయ్‌పాల్‌పై గుంటైరు నగరంపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. ఈ కేసులో ముందస్తు బెయిల్‌కోసం విజయ్‌పాల్ దాఖలు చేసిన పిటిషన్‌పై శక్రవారం హైకోర్టులో విచారణ జరిగింది. ఇరు వైపులా వాదనలు విన్న న్యాయస్థానం తర్పును రిజర్వు చేసింది. ఈ నెల 24న ఈ కేసులో ఉత్తర్వులు ఇస్తామని దర్మాసనం తెలిపింది. రఘురామకృష్ణరాజు తరపున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్దార్థ లూథ్రా, హైకోర్టు న్యాయవాది ఉమేష్ చంద్ర వాదనల వినిపించారు. ఈ కేసులో ఏ1గా ఉన్న పోలీస్ ఉన్నతాధికారి పీఎస్ఆర్ ఆంజనేయులును ఇటీవల సస్పెండ్ చేస్తూ ప్రభుత్వం ఆదేశాలిచ్చిందని రఘురామ తరపు న్యాయవాది కోర్టు దృష్టికి తెచ్చారు. దీంతో గత ప్రభుత్వంలో పోలీసులు తప్పులు చేశారని స్పష్టమవుతోందన్నారు. తప్పు చేసిన అధికారి,ఇప్పుడు ముందస్లు బెయిల్ కోరడం సమంజసం కాదన్నారు. ఇరు వైపులా వాదనలు విన్న న్యాస్థానం తీర్పు రిజర్వు చేసింది.

# దేవాదాయశాఖలో ఇఒల బదలీలు

## శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ ఎవరు?

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** రాష్ట్రంలోని దేవాదాయశాఖలో పని చేస్తున్న పలువురు ఇఓలను బదిలి చేసారు. ఈ నేపథ్యంలో శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జి ఇఒగా తిరుపతి ఆర్‌జెసి ఎన్‌వియస్ఎన్ మూర్తి మూడు నెలల పాటు పని చేసారు. గురువారం జారి అయిన ప్రభుత్వ ఉత్తర్వులలో ముగ్గురు ఇఓలను బదలి చేసారు. కానీ శ్రీకాళహస్తీశ్వరాలయానికి సంబంధించి జివోలు పేర్కొన లేదు. దాంతో ఇక్కడ ఎవరు ఇఒ అనేది చర్చనీయాంశంగా మారింది. అయితే శ్రీకాళహస్తి ఆలయానికి మళ్ళీ తిరుపతి దేవాదాయశాఖ అధికారియే ఫుల్ అడిషనల్ చార్జిగా బాధ్యతలు స్వీకరిస్తారా? అనేది చర్చనీయాంశంగా మారింది.

రెగ్యూలర్ ఇవోను నియమించరా?

శ్రీకాళహస్తీశ్వరాలయ కొత్త ఇఒ ఎవరు? అనేది చర్చనీయాంశంగా మారింది. గత నాలుగు నెలలుగా ఫుల్ అడిషనల్ చార్జి ఇఒగా తిరుపతి ఆర్‌జెసి ఎన్‌వియస్ఎన్ మూర్తి బాధ్యతలు నిర్వహిస్తున్నారు. శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెగ్యూలర్ ఇఒ లేక పోవటంతో పరిపాలనలో పురోభివృద్ధి కొరవడింది. ఉత్సవాలు మాత్రం సజావుగా సాగాయి. గురువారం దేవాదాయశాఖ జిఓ ఆర్‌టి నెంబర్ 647 తేది19.09.2024 మేరకు కొన్ని బదిలీలను చేపట్టారు. ఈ ఉత్తర్వుల మేరకు కొందరు ఇఓలను బదిలి చేసారు. ఈ ఉత్తర్వుల మేరకు శ్రీకాళహస్తీశ్వరాలయ ఫుల్ అడిషనల్ చార్జిగా పని చేస్తున్న ఎన్‌వియస్ఎన్‌మూర్తిని ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఇఒగా బదిలి చేసారు. ఎన్‌వియస్ఎన్ మూర్తి తిరుపతి ఆర్‌జెసిగా పని చేస్తూ శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయం ఫుల్ అడిషనల్‌చార్జి ఇఒగా సమర్థవంతంగా పని చేసారు. తిరుపతి ఆర్‌జెసిగా అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి ఆలయ ఇఒగా పని చేస్తున్న చంద్రశేఖర్ ఆజాద్.ఎస్ ఎస్‌ను నియమిస్తూ ఉత్తర్వులు జారి చేసారు. ద్వారకా తిరుమల ఇఒగా పని చేస్తున్న వి.త్రినాథ్‌రావును సింహాచలం ఇఒగా నియమించారు.

## రాష్ట్ర అతిథులకు జ్ఞాపికలుగా

# మన హస్త కళాకృతులు

### రాష్ట్రంలోని సంప్రదాయ కళారూపాలకు అంతర్జాతీయ స్థాయిలో ప్రాధాన్యం

### లేపాక్షి కళాకృతులు, కలంకారీ వస్త్రాలు పరిశీలించిన పవన్ కల్యాణ్



లేపాక్షి కళాకృతులు,కలంకారీ వస్త్రాలు పరిశీలిస్తున్న డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వంతో సమావేశాలకు వేడుకలు రాష్ట్ర అతిథుల హోదాలో వచ్చే ప్రముఖులు, ప్రతినిధులను గౌరవించి, సత్కరిస్తారు. అదేవిధంగా మన రాష్ట్రం తరపున ఇతర రాష్ట్రాలకుగానీ, దేశ రాజధానీకిగానీ వెళ్ళినప్పుడు మర్యాదపూర్వకంగా జ్ఞాపికలు ప్రధానం చేస్తారు. రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ మన రాష్ట్ర హస్త కళాకారులు రూపొందించిన కళా కృతులు కలంకారీ వస్త్రాలు ఇచ్చి సత్కరించాలని నిర్ణయించారు. తద్వారా మన రాష్ట్ర కళా సంపదకు ప్రాచుర్యం అందించడంతోపాటు హస్త కళాకారులకు ప్రోత్సాహం లభిస్తుందనేది ఉప ముఖ్యమంత్రివర్యుల సదాలోచన. ఇందుకు అనుగుణంగా లేపాక్షి సంస్థలో ఉన్న కళాకృతులను పవన్ కళ్యాణ్ పరిశిలించారు. శ్రీకాళహస్తి పెన్ కలంకరీ వస్త్రాలు, నరసాపురం లేసు, కొండపల్లి, ఏటికొప్పాక బొమ్మలు, కొండపల్లి బొమ్మలతో చేసి దశావతారాలు ధర్మవరం తోలుబొమ్మలు బొబ్బిలి వీణ జ్ఞాపికలు, చిత్తూరు కొయ్య కళాకృతులూ సవర గిరిజనులు వేసిన చిత్రాలు, రత్నం పెన్స్, దుర్గి రాతి బొమ్మలు అరకు కాఫీ, మంగళగిరి శాలు వాలు, ఇలా పలు కళాకృతులు పరిశీలించారు. ఎంపిక చేసినవాటితో గిఫ్ట్ హ్యాంపర్ సిద్ధం చేయించి వాటిపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్ర అండదలో కళాకృతుల వివరాలతో కూడిన కార్డు ఉంచాలని నిర్ణయించారు. 60 శాతం ఖర్చు పవన్ కల్యాణ్ దే. అతిథులు గౌరవార్థం ఇచ్చే జ్ఞాపికలు శాలువాలకు శాఖాపరంగా బడ్జెట్ ఉంటుంది. అయితే పవన్ కల్యాణ్ తన శాఖకు కేటాయించిన సంబంధిత బడ్జెట్ నుంచి 40 శాతం మాత్రమే తీసుకొని మిగిలిన 60 శాతం తన సొంత సొమ్మును జోడించి కళాకృతులతో కూడిన గిఫ్ట్ హ్యాంపర్స్ సిద్దపరచాలని తన పేషీ అధికారులను ఆదేశించారు. కుమార్తె ముచ్చట తీర్చిన ఉప ముఖ్యమంత్రివర్యులు లేపాక్షి సంస్థ ప్రదర్శించిన కళాకృతులను ఉప ముఖ్యమంత్రివర్యులు, వారి కుమార్తె ఆధ్య తిలకించారు. ఆద్య అందులో కలంకారీ వస్త్రంతో చేసిన బ్యాగ్, కొయ్య బొమ్మలు చూసి ముచ్చటపడ్డారు. పవన్ కల్యాణ్ వాటిని కొనుగోలు చేశారు. అందుకు సంబంధించి బిల్లు చెల్లించి బ్యాగ్, బొమ్మలు కొని కుమార్తెకు అందించారు.

# ఎపి నుంచి నేరుగా వియత్నాం విమాన సర్వీసులు

## విజయవాడలో ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్‌క్లేవ్ 2024



ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్‌క్లేవ్ 2024లో ప్రసంగిస్తున్న మంత్రి కందుల దుర్గేష్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** విజయవాడ లోని నోవాటెల్ హోటల్‌లో ఆంధ్రప్రదేశ్-వియత్నాం టూరిజం కాన్‌క్లేవ్ 2024కాన్‌క్లేవ్ సదస్సు జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్య అతిథిగా రాష్ట్ర పర్యాటక , సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ వియత్నాం తరపున ముఖ్య అతిథిగా హాజరైన హెచ్. ఈ ఎంగ్యాయేస్ థాన్వాయ్‌కు హజరయ్యారు. ఆంధ్రప్రదేశ్ వియత్నాం మధ్య పర్యాటక మరియు కల్చరల్ ఎక్స్ఛేంజ్‌కు మరింత బలం చేకూర్చే లక్ష్యంతో అనేక కార్యక్రమాలు ఇండియా ఆంధ్రప్రదేశ్ లో పర్యాటక అవకాశాలు అభివృద్ధిపై దృష్టి సారిస్తామని వారు ఈ సదస్సులో పేర్కొనన్నారు. రాష్ట్రంలో రెండు ప్రధాన బౌద్ధ సర్క్యూట్లను అభివృద్ధి చేయాలని రాష్ట్ర పర్యాటక సాంస్కృతిక సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ ప్రతిపాదించారు. ఇందుకు ఉభయదేశాలు ఒక ఒప్పందానికి వచ్చారు. ఇరు దేశాల పర్యాటకులకు ప్రత్యేక ప్యాకేజీలు ఇవ్వాలని సూచించారు. పర్యాటక రంగ అభివృద్ధికి సాంస్కృతిక జీవన సమన్వయత దోహదం చేస్తుందన్నారు. ఏపీకి వియత్నాం నుంచి నేరుగా విమాన సర్వీసులు నడపాలని కందుల రమేష్ వాచ్. ఈ ఎంగ్యాయేస్ థాన్వాయ్‌ను అడిగారు. త్వరలో వియత్నాం నుంచి విజయవాడకు విమాన సర్వీసులు నడుపుతామన్నారు. అమరావతిలో పర్యాటకరంగ అభివృద్ధికి సహకరిస్తామన్నారు.

# నిరుపేదల ఆకలి తీర్చటానికి రూ.5లకే భోజనం

## శ్రీకాళహస్తిలో రెండు అన్నా క్యాంటీన్లు ప్రారంభం

### మరో రెండు కూడా ఏర్పాటు చేస్తాం: ఎమ్మెల్యే



అన్నా క్యాంటిన్ ప్రారంభించి ఆవరణలో చెట్లు నాతుతున్న దృశ్యం

**శ్రీకాళహస్తి,సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంలో పేద కార్మికులు, దూర ప్రాంతాల నుంచి వచ్చే కర్షకుల ఆకలి తీర్చటానికి రూ.5లకే ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం బోజనం సదుపాయాన్ని కల్పించినట్లు శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం శ్రీకాళహస్తిలోని జయరామారావు పార్కు వద్ద, ఏరియా ఆసుపత్రి వద్ద ఏర్పాటు చేసిన రెండు అన్నా క్యాంటిన్లును శాసనసభ్యుడు సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటును మున్సిపల్ కమిషనర్ లలిత పర్యవేక్షించారు. తెలుగుదేశం, బిజెపి నాయకులు సంయుక్తంగా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఇకనకడ 2017లో అప్పటి మంత్రి, శాసనసభ్యుడు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి ఏర్పాటు చేసారు. వాటిని వైకాపా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత మూసివేసారు. పేదల ఆకలి తీర్చేందుకు తక్కువ ధరలకు ఇక్కడ అల్పాహారం, అందించుటకు అనాన క్యాంటిన్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రంగానూ, అలాగే వ్యాపార కేంద్రంగా ఉందని ఇక్కడకు ప్రతి నిత్యం చుట్టుక్కల గ్రామాల నుంచి వేలాది మంది వస్తుందటారని అలాగే నిత్యం కూలి పనులకు వెళ్ళె వారు వేలాది మంది ఇక్కడ ఉదయం ఉంటారని వారి ఆకలి తీర్చాలంటే హోటళ్ళలో రేట్లు అందుబాటులో లేదన్నారు. దాంతో అన్నా క్యాంటిన్లు ఎంతో ఉపయోగపడతాయని వివరించారు.

**మరో రెండు క్యాంటిన్లు ఏర్పాటు:** శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం కాబట్టి మరో రెండు క్యాంటిన్లు ఏర్పాటుకు ప్రభుత్వం నుంచి మంజూరు చేయమని కోరినట్లు ఎంఎల్ఏ వివరించారు. వాటిని యాత్రికుల రద్దీ అధికంగా ఉండే సన్నిధివీధి, రైల్వే స్టేషన్ల వద్ద ఏర్పాటు చేస్తామన్నారు. ఇక్కడకు వచ్చే భకక్తులకు కారు చౌకగా భోజనం వసతి కల్పించుటకు పేదల ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. తన తండ్రి ఏర్పాటు చేసిన నిరుపేదల ఆకలి తీర్చే క్యాంటిన్లును పునఃప్రారంభించామన్నారు. దీని వల్ల వేలాది మందికి చౌకగా ఆహారం లభిస్తుందని ఆకలితో పనులు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. ఈ కార్యక్రమాల్లో ఎంఎల్ఏతో పాటు బిజెపి రాష్ట్ర కార్యదర్శి కోలా ఆనంద్‌కుమార్, తెలుగుదేశం నాయకులు చలపతినాయుడు, గాలి మురళినాయుడు, చెంచయ్య నాయుడు, మాజీ కౌన్సిలర్లు దుర్గా ప్రసాద్, బషీర్, రేణుకాదేవి, సుప్రజ, బాలు ఢిల్లిబాబు, వజ్రం కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

**క్యాంటిన్లో భోజనం: ఆవరణలో చెట్లు:** శ్రీకాళహస్తిలో రెండు అన్నా క్యాంటిన్లును ప్రారంభించిన శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి బిజెపి నాయకుడు కోలా ఆనంద్‌కుమార్ వారి సహాచరులు భోజనం రుచి చూసారు. కాగా ఆవరణలో చెట్లను నాటారు. ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ లలిత పర్యవేక్షించారు.

# తెలుగు భాషాభివృద్ధికి ఎఎన్నార్ కృషి మరువలేనిది : మండలి బుద్ధప్రసాద్

**విజయవాడ,సెప్టెంబరు19,ప్రభాతవార్తప్రతినిధి:** కృష్ణాజిల్లా, అవనిగడ్డలో దివిసీమ లలిత కళాసమితి, గాంధీ క్షేత్రం సంయుక్త అధ్వర్యంలో దిగ్గజ నటుడు అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన ఎంఎల్ఏ మండలి బుద్ధ ప్రసాద్ అక్కినేని చిత్ర పటానికి పూమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడారు. తెలుగు బాషాభివృద్ధికి అక్కినేని చేసినకృషిని కొనియాడారు. ప్రపంచ తెలుగు మహాసభల నిర్వహణకు, దివిసీమ ఉప్పెన భాధితులకు ఎన్టీఆర్, ఏయన్నార్ విరాళాలు సేకరించి అండగా నిలిచిన తీరు మరువలేనిదన్నారు.


తన పిల్లలు తెలుగు భాషకు దూరం కాకుడదనే ఉద్దేశ్యంతో తెలుగు చిత్ర పరిశ్రమను మద్రాసు నుండి హైదరాబాద్‌కు తీసుకొచ్చేందుకు ఏయన్నార్ ఎనలేని కృషి చేశారని తెలిపారు. అనేక తెలుగు సాంస్కృతిక సంస్థలకు అక్కినేని అందించిన ప్రోత్సాహం మరువలేనిదన్నారు.

# ఎస్సీ, ఎస్టీ వసతిగృహాల్లో సమస్యలు పరిష్కరించాలని ఎఐఎస్‌ఎఫ్ నిరసన

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రభుత్వం ఎస్సీ, ఎస్టీ మైనారిటీ సంక్షేమ వసతిగృహాల్లో సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఆధ్వర్యంలో విజయవాడలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు శివారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన మెస్, కాస్మోటిక్ ఛార్జీలను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

# తిరుమల ప్రక్షాళన చేయాలి.. బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి

## - బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న రామచంద్రయాదవ్

**పుంగనూరు, సెప్టెంబరు 20 ప్రభాతవార్త :** విశ్వమంతటికీ ఆరాధ్యదైవం, కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవేంకటరమణ స్వామివారి ఆలయ ప్రసాదాలలో జంతువుల కొవ్వకలిపి విక్రయించిన దారుణ వైనంపై వెంటనే దర్యాప్తు చేయాలని, ఈచారిత్రక తప్పి దాన్ని సరి దిద్దేందుకు తిరుమల ప్రక్షాళన అవసరమని బిసివై అధ్యక్షుడు రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఈమేరకు విలేకరులతో మాట్లాడారు. ప్రపంచదేశాలలో అత్యున్నత దైవంగా కీర్తించబడుతున్న శ్రీస్వామివారి ఆలయంపై గత ప్రభుత్వం గుత్తాధిపత్యం సాధించి చారిత్రక తప్పిదాలకు పాల్పడిందన్నారు. ప్రపంచంలోనే శ్రీవారి లడ్డూకు విశేష భక్తిపూర్వక ప్రాధాన్యత ఉందన్నారు. తిరుమల ఆలయంలో జరిగే స్వామివారి నిత్యనైవేద్యాలకు ఎంతో పవిత్ర ఉందన్నారు. గత ప్రభుత్వం అర్హత లేని ధర్మారెడ్డి అనే అధికారిని ఇఓ స్థానంలో కూర్చోబెట్టి హిందూ మనోభావాలతో ఆడుకుందన్నారు. ఇవో ధర్మారెడ్డి సారథ్యంలో అప్పటి పాలక మండలి ఛైర్మన్ సహకారంతో ప్రపంచ వ్యాప్తంగా కీర్తింబడే తిరుమల శ్రీవారి లడ్డూ తయారీలో జంతువుల కొవ్వు ఉపయోగించడం దారుణమన్నారు. శాస్త్రీయంగా నిరూపించబడిన ఈదారుణ వాస్తవాన్ని శ్రీవారి భక్తులు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు. ఇంతటి చారిత్రక తప్పిదానికి పాల్పడిన గత అధికారులపై వెంటనే సమగ్ర దర్యాప్తు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. దశాబ్దాల తరబడి తిరుమల ప్రసాదాల తయారీకు విజయా, నందినీ డైరీల నెయ్యివాడుతుండగా, వాటి స్థానంలో జగన్మోహన్‌రెడ్డి సారథ్యంలో, ఛైర్మన్ వైవి సుబ్బరెడ్డి నేతృత్వంలో అత్యంత చవకగా కిలో రూ.320లతో జంతుసంబంధ కొవ్వును దిగుమతి చేసుకుని ప్రసాదాలు తయారుచేయించి అప్పటి ఇఓ ధర్మారెడ్డి, పాలకమండలి చారిత్రక తప్పిదాలకు పాల్పడ్డారన్నారు. హిందూ ఆలయంలో హిందు వేతరుల పెత్తనం చేయడం వల్లనే ఇంతటి అరిష్టానికి తెరలేసిందన్నారు. ప్రసాదాలలో జంతువుల కొవ్వు, చేపనూనె ఉందని, కేంద్ర ప్రభుత్వం ద్వారా లాబ్‌రిపోర్టు వచ్చినప్పటికీ చర్యలు తీసుకోకపోవడం దారుణమన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ధార్మికసంస్థలో జరిగిన ఇంత దారుణ విషయాన్ని వ్యాపారంగా పరిగణించి కాలం గడిపిన గత ప్రభుత్వ విధానాలు హేయమైనవన్నారు.

# ఔను నిజమే ! లడ్డూల కల్తీ నెయ్యిలో జంతువుల కొవ్వు ఆనవాళ్లు

## - గుజరాత్ ల్యాబ్‌లో నిర్ధారణ

## - టిటిడి ఇఓ శ్యామలరావు సంచలన ప్రకటన



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** ప్రపంచ ప్రసిద్దిచెందిన హిందూ పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూలతయారీకి జంతువుల కొవ్వు వినియోగించారని నివేదికలు వచ్చాయని టిటిడి ఇఓ జె.శ్యామలరావు సంచలన ప్రకటన చేశారు. లడ్డూల తయారీకి కల్తీనెయ్యి వినియోగిస్తున్నారని, 100 పాయింట్లు ఉండాల్సిన నెయ్యి నాణ్యత 20పాయింట్లేఉందని చెప్పారు. దీంతో అనుమానం వచ్చి జులై 6వతేదీ, 12వతేదీ రెండు సార్లు తిరుమలకు వచ్చిన నెయ్యిని పరిశీలించి గుజరాత్‌లోని సిఎల్ఎఫ్ ల్యాబ్‌కు పంపామన్నారు. వారంలో ల్యాబ్ నివేదికలు వచ్చాయన్నారు. ల్యాబ్‌రిపోర్టు రెండు భాగాలుగా ఇచ్చారని తెలిపారు. నెయ్యిలో భారీగా జంతువుల కొవ్వుతో కల్తీ జరిగినట్లు నిర్ధారణ అయిన నేపథ్యంలో ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై కమిటీ వేశామని ఇఓ వెల్లడించారు. టిటిడికి ఐదుమంది నెయ్యిసరఫరా గుత్తేదారులు ఉన్నారన్నారు. ప్రీమియర్ అగ్రిపుడ్స్, కృపరామ్‌డైరీ, వైష్ణవి, పరాగ్‌మిల్క్, ఏఆర్ డైరీలు. సాక్షాత్తు కోట్లాదిమంది హిందూ భక్తుల ఆరాధ్యదేవుడు... ఆపదమొక్కులవాడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనం తరువాత పవిత్రమైన లడ్డూల తయారీలో గత వైసిపి ప్రభుత్వం జంతువుల కొవ్వు, పామాయిల్, పందికొవ్వు కూడా ఇందులో చేపనూనెతో ,ఇతరత్రా కొన్ని రకాల పదార్థాలు సోయాబీన్, పొద్దుతిరుగుడు, ఆలివ్, గోధుమబీన్, మొక్కజొన్న, పత్తిగింజలతోబాటు నూనె వినియోగించారనేది సూచించిందన్నారు. స్వచ్ఛమైన పాలు కొవ్వుకు ఆమోదయోగ్యమైన ఎస్ విలువ పరిధి 98.05,104,32మధ్య ఉంటుంది. పరీక్షించిన నమూనాల్లో 23.22,116 నుండి గణనీయ వ్యత్యాసాలను ప్రతిబింబించింది. టిటిడిలో 75లక్షల పరికరాలుతో శాశ్వత పరిష్కారానికి ల్యాబ్‌ను ఏర్పాటుచేస్తున్నట్లు చెప్పారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యాఖ్యల దుమారంపై వస్తున్న తీవ్ర విమర్శలతో ఎట్టకేలకు శుక్రవారం మధ్యాహ్నం టిటిడి ఇఓ జె.శ్యామలరావు ,అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్యచౌదరితో కలసి మీడియాప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో లడ్డూల తయారీలో జంతువుల కొవ్వు, కల్తీనెయ్యి వినియోగించారని ల్యాబ్ నివేదికలు వెల్లడించారు. దేవదేవుడు తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డూ నాణ్యతపై గత ఐదేళ్ళలోనేగాక కొంతకాలంగా ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. నెయ్యిలో తీవ్ర కల్తీజరిగిందని తేలిన వెంటనే చర్యలు చేపట్టామని స్పష్టం చేశారు. నెయ్యి నాణ్యత నిర్ధారణకు టిటిడికి తిరుమలలో సొంత ల్యాబ్‌లేదని, దాంతో గుజరాత్‌లోని ఎన్‌డిడిబి ల్యాబ్‌కు నెయ్యి శాంపిల్స్ పంపామన్నారు. నెయ్యిలో కల్తీ పరీక్షకోసం శాంపిల్స్ ఇలా బయటకు పంపడం టిటిడి చరిత్రలో ఇదే తొలిసారి అని ఇఓ వెల్లడించారు. దేశంలో ఎన్‌డిడిబి ల్యాబ్ చాలా ప్రముఖమైందన్నారు. తమిళనాడుకు చెందిన ఏఆర్ ఫుడ్స్ సరఫరా చేసిన నెయ్యిలో కల్తీ ఉన్నట్లు పరీక్షల్లో తేలిందని వివరించారు. కిలోనెయ్యి 320రూపాయల నుండి 411 రూపాయల ధరతో సరఫరా చేశారన్నారు. స్వచ్ఛమైన నెయ్యిని అంత తక్కువ ధరకు సరఫరా చేయలేరని ఇఓ స్పష్టం చేశారు. అంత తక్కువ ధరకు నెయ్యి సరఫరా చేస్తున్నారంటే కల్తీ చేస్తున్నారన్న అనుమానంతోనే పరీక్షించామన్నారు. దేవుని లడ్డూప్రసాదాలకు వినియోగించే నెయ్యిలో నాణ్యత లోపాన్ని తాను కూడా గుర్తించానని, పోటు కార్మికులు కూడా తనతో వెల్లడించారన్నారు. లడ్డూనాణ్యతగా ఉండాలంటే నెయ్యి స్వచ్ఛమైనది కావాలని వారు చెప్పారన్నారు. దీంతో నెయ్యినాసిరకంగా ఉందని సరఫరా చేసిన కాంట్రాక్టర్లకు చెప్పామని, హెచ్చరించిన తరువాత నాణ్యత పెంచారన్నారు. అంతేగాక నాణ్యతలేని నెయ్యి నాలుగు ట్యాంకర్లు తిప్పి వెనక్కుపంపామన్నారు. దీన్ని బట్టి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యల్లో ఆధారాలు ఉన్నాయనే విషయం భక్తులు ధృవీకరణకు వచ్చారనేది తెలుస్తోంది. మరీ ఈ కల్తీ వ్యవహారం ఇప్పుడు ఎంతవరకు దారితీస్తుందనేది ఆ ఏడుకొండల వేంకటేశ్వరునికే ఎరుక.

# లడ్డూల్లో నాణ్యతలేదని భక్తులు ఆగ్రహం చెందారు

## - తిరుమలేశునికి సరైన నివేదనలు జరగడం లేదు

## - తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు రమణదీక్షితులు



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనానికి వస్తున్న భక్తులు లడ్డూల నాణ్యత లేదని గత ఐదేళ్ళలో అనేక దఫాలుగా ఫిర్యాదులు చేశారని, గత వైసిపి ప్రభుత్వం, ధర్మకర్తలమండలి కూడా పట్టించుకోలేదని తిరుమల ఆలయ మాజీ ప్రధాన అర్చకుడు డాక్టర్ ఏవి రమణదీక్షితులు సంచలన వ్యాఖ్యలు చేశారు. దేవుని లడ్డూల తయారీలో నెయ్యి కల్తీ అయ్యిందని నిర్ధారణ కావడంతో శుక్రవారం ఉదయం ఆయన తిరుమలలోని తన నివాసంలో మీడియా ప్రతినిధుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన కొన్ని నిజాలు వెల్లడించారు. శ్రీవారి ఆలయంలో జరుగుతున్న పరిణామాలు బాధ కలిగిస్తున్నాయన్నారు. గత మూడురోజులుగా జరుగుతున్న పరిణామాలతో భక్తులు తీవ్ర ఆవేదనకు లోనయ్యారన్నారు. భక్తులకు, టిటిడి అధికారులు, ఉద్యోగులు, అర్చకులకు అన్నంపెట్టే దేవుడికి రుచిగా, శుచిగా నివేదనలు పెట్టాలన్నారు. నైవేద్యంలో కల్తీ జరగడం బాధాకరమని, స్వామివారికి నివేదనలు సరిగా జరగడంలేదని గతంలోనూ చెప్పారన్నారు. గతంలోనే అప్పటి టిటిడి ఛైర్మన్, ఇఓ దృష్టికి తీసుకెళ్ళానని, అయితే స్పందించలేదన్నారు. పోటులో సంప్రోక్షణ చేసి లడ్డూ తయారీని పున:ప్రారంభించాలన్నారు. ప్రస్తుత ఆగమకమిటీని ఉద్యోగులతో భర్తీచేశారన్నారు. వాళ్ళు ఎలాంటి నిర్ణయాలు అమలుచేయలేదన్నారు. ఆగమ సలహాదారులుగా ఇతర రాష్ట్రాలవారిని నియమించాలని, తనను ఆలయానికి దూరంగా పెట్టారని రమణదీక్షితులు పేర్కొన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక టిటిడిలో ప్రక్షాళన మొదలైందన్నారు. దీంతో ఏమి పాపం చేశామా అని తనలో కుంగిపోయానన్నారు.

# శ్రీవారి ఫొటోలను తొలగించేందుకు జగన్ అండ్ కో యత్నం: కేంద్ర మంత్రి తీవ్ర ఆరోపణలు



మంత్రి శోభాకరంద్లాజే

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రబాతవార్త ప్రతినిధి:** తిరుమల శ్రీవారి మహాప్రసాదం లడ్డూలో కల్తీ వ్యవహారం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టిస్తోంది. ఈ వివాదం వేళ కార్మిక శాఖ సహాయ మంత్రి శోభాకరంద్లాజే ఈ అంశంపై స్పందించారు. తిరుమలకు చెందిన కళాశాలల్లో పద్మావతి శ్రీనివాసుల ఫోటోలను తొలగించాలని, హిందూయేతర గుర్తులను సప్తగిరులపై ఏర్పాటు చేయాలని జగన్ అండ్ కో చూసింది. హిందువులు కానివారిని బోర్డ్ ఛైర్మన్‌గా నియమించింది. జంతువుల కొవ్వులను పవిత్ర ప్రసాదంలో కలిపంది వెంకటేశ్వరస్వామీ మా చుట్టూ జరుగుతున్న ఈ హిందూ వ్యతిరేక రాజకీయాలకు మమ్మల్ని క్షమించు అని ఘాటుగా ఎక్స్ లో పోస్టు చేశారు.

# తిరుమల లడ్డూ వ్యవహారంపై హైకోర్టులో వైఎస్సార్సీ పిటిషన్

**విజయవాడ సెప్టెంబరు 20 ప్రభాతవార్త ప్రతినిధి:** తిరుమల లడ్డూ వ్యవహారంపై హైకోర్టులో వైకాంగ్రెస్ పార్టీ పిటిషన్ దాఖలు చేసింది. దీనిపై అత్యవసరంగా విచారణ జరపాలంటూ ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి పొన్నవోలు సుధాకర్‌రెడ్డి పిటిషన్ వేశారు. ఈ అంశంపై కమిటీ వేసి వాస్తవాలు నిగ్గు తేల్చాలని కోరారు. పిటిషన్‌పై బుధవారం విచారణ చేపడతామని హైకోర్టు తెలిపింది. వైకాపా ప్రభుత్వ హయాంలో తిరుమల శ్రీవారి లడ్డూల తయారీకి సరఫరా చేసిన నెయ్యిలో ఫిష్ ఆయిల్‌తో పాటు గొడ్డు పందికొవ్వు నుంచి తీసిన నూనెలు కలిపినట్లు తేలిందని తెదేపా పేర్కొంది. ఈ నెయ్యిలో పెద్ద ఎత్తున కల్తీ జరిగిందని, అందులో పాలకు సంబంధించినవి కాకుండా ఇతరత్రా కొవ్వులు కలగలసి ఉన్నట్లు పరీక్షల్లో వెల్లడైందని వివరించింది. దీంతో ఈ వ్యవహారంపై పెద్ద ఎత్తున దుమారం చెలరేగుతోంది.

ఏ రాయిని విసిరాం అని కాదు చూడాల్సింది, యుద్ధానికి అది తనవంతు సాయం చేసిందా లేదా అనేది చూడాలి.

-విండ్సర్

# మద్యాన్ని మట్టుపెట్టలేమా?

లక్ష్మీకటాక్షం లేకపోతే జీవనం సాగించడంఎంత దుర్భరంగా ఉంటుందో వేరేచెప్పాల్సిన పని లేదు. వ్యక్తికానీ, కుటుంబం కానీ, ప్రభుత్వం కానీ ఆదాయం లేకుండా నడపడం, నడవడం సాధ్యం కాదనేది జగమెరిగిన సత్యం. అందులోనూ ప్రజాసంక్షేమమే ధ్యేయమని చెప్పుకుంటూ నిరుపేద, బలహీన, బడుగు వర్గాల అభ్యున్నతికి వేలాది కోట్ల రూపాయలు వివిధ పథకాల ద్వారా వెచ్చిస్తున్న ఈ రోజుల్లో నిధులు ఎంత అవసరమో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరంలేదు. అందు కోసం ప్రజల మీద భారం వేయక తప్పదు. ఇందులో మరో అభిప్రాయానికి తావు లేదు. నిధుల సమీకరణకు అప్పులో, లేక పన్నులో తప్ప మరో మార్గం లేదనేది అందరికి తెలిసిందే. అధికారంలో ఎవరున్నా, ఏదోఒక రూపంలో ప్రజలవద్ద నుంచి డబ్బు వసూలు చేయక తప్పదు. అవి సరిపోనప్పుడు అప్పుల బాట ఉండనే ఉన్నది. కానీ అందుకొక పద్ధతి ఉండాలి. ఒక విధానం ఉండాలి. ఒక మార్గం ఉండాలి. ఎన్ని పన్నులు వేసినా, మరే రూపంలో నిధులు సేకరించే ప్రయత్నం చేసినా ప్రజలకు అందువల్ల కష్టనష్టాలు ఉండకూడదు. ఎన్ని వంకలు తిరిగినా కావడి చివరకు ఇంటికి చేరాల్సిందేనన్నట్లు ఇటు పన్నులు కానీ, అప్పులు కానీ, ఆ అప్పులపై వడ్డీలు కానీ అన్నీ చివరకు ప్రజలే ఆభారాన్ని మోయాల్సి ఉంటుంది. పన్నులు వేసే కొద్దీ ధరలు పెరుగుతాయి. జిఎస్టీ అన్నా మరే రూపంలో పన్నులు ఏ వస్తువుపై వసూలు చేసినా చివరకు భరించాల్సింది ప్రజలు అనేది వాస్తవం. అంతేకాదు ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకొని వ్యయం చేయడం విజ్ఞత అనిపించుకుంటుంది. కానీ పరిస్థితులు మారిపోతున్నాయి. ఆదాయం గురించి పట్టించుకోవడం లేదు. ఇష్టానుసారంగా పథకాలు ప్రవేశపెడుతున్నారు. ఓట్ల కోసం, సీట్లకోసం అధికారం కోసం జనాకర్షక పథకాలు కోకొల్లలుగా ప్రకటిస్తున్నారు. వాటిని అమలు చేసేందుకు పాలకవర్గ పెద్దలు పడుతున్న ఇబ్బందులు, ఇక్కట్లు అన్నీఇన్నీకావు. ఆదాయం పెంచుకునేందుకు నిత్యాన్వేషణ జరుగుతుంది. అన్నింటికంటే ముఖ్యంగా మద్యపానం ద్వారా ఆదాయాన్ని ఎలా పెంచుకోవాలనే దానిపైనే తెలుగు రాష్ట్రాల పాలక పెద్దలు దృష్టిసారిస్తున్నారు. యేడాదికేడాదికి ఎక్సైజ్ ఆదాయం పెరుగుతూనే ఉంది. పెంచేందుకు అన్ని మార్గాలను పాలకులు అవలంభిస్తున్నారు. ఒక్కమాటలో చెప్పాలంటే ఎక్సైజ్ ఆదాయమే రాష్ట్ర ప్రభుత్వాల ఖజానాకు ప్రధాన ఆదాయ వనరుగా మారిపోయిందనే చెప్పొచ్చు. కానీ ఒక్క విషయాన్ని విస్మరిస్తున్నారు. ప్రభుత్వం రూపొందించే మద్యం విధానాలు, అందువల్ల పెరుగుతున్న ఆదాయం అంతిమంగా సమాజంపై అనేక రూపాల్లో దుష్ప్రభావాన్ని చూపుతున్నాయి. అనేక నేరాలకు మద్యమే మూలంగా మారుతున్నది. రహదారి ప్రమాదాలు మహిళలపై అఘాయిత్యాలు, గృహహింస, లైంగిక వేధింపులు ఇటీవల కాలంలో అంతులేకుండా పెరిగిపోతున్నాయి. తెలుగు రాష్ట్రాల్లోనే ప్రమాదాల విషయం తీసుకుంటే యేడాదికి పదిహేనువేల మందికిపైగా అసువులు బాస్తున్నారు. మరో యాభైవేల మందికిపైగా క్షతగాత్రులవుతున్నారు. ఇందులో కొందరు శాశ్వత వికలాంగులుగా మారి కుటుంబానికి భారంగా తయారవుతున్నారు. ఇవేకాదు హత్యలు, కిడ్నాప్‌లు లాంటివి నేరాలు కూడా పెరుగుతున్నాయి. ఇటు ప్రమాదాల్లో కానీ, అటు నేరాల్లోకానీ నిందితులైన వారిలో అధికశాతం మద్యంమత్తులో ఉండి చేసినవారే ఉన్నారని అధికార రికార్డులే వెల్లడిస్తున్నాయి. మద్యం మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియడం లేదు. మొన్న మద్యానికి డబ్బు ఇవ్వలేదని అప్పటికే పూర్తి మత్తులో ఉన్న ఒక ప్రబుద్ధుడు సొంతతల్లినే నరికిచంపాడు. మద్యం మత్తు దిగిన తర్వాత తాను చేసిన ఘాతుకాన్ని గుర్తించి కుమిలిపోతున్నాడు. ఇలా ఎందరి కుటుంబాల్లో ఈ మద్యం చిచ్చుపెడుతున్నది. మరోపక్క ఎన్నో లక్షలకుటుంబాలు ఈమద్యానికి బానిసై అటు ఆరోగ్యపరంగా, ఇటుఆర్థికంగా చితికిపోతున్నాయి. ఎందరో రోగపీడితులై మంచానికే పరిమితై తాగితాగి కృంగికృశించి అసువులు బాస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన మద్యాన్ని పాలకులు పెంచి పోషించడం, ఆదాయం కోసం ప్రజలతో తాగించడం, ప్రోత్సహించడం ఎంతవరకు సమంజసమో విజ్ఞతతో ఆలోచించాలి. బీహార్‌లో తమకు అధికారం వస్తే ఉన్న మద్యనిషేధాన్ని ఎత్తివేస్తానని ఒక కొత్త పార్టీనేత ఎన్నికల విశ్లేషకుడు బహిరంగంగానే ప్రకటించారు. ఇక ఆంధ్రప్రదేశ్‌లో నాణ్యమైన మద్యాన్ని తొంభైతొమ్మిది రూపాయలకే అందిస్తామని ఆ ప్రభుత్వం ప్రకటించింది. వాస్తవంగా చూస్తే మద్యానికి బానిసై అనారోగ్యం పాలై కుటుంబాలకు కుటుంబాలే రోడ్డున పడుతుండడంతో ఆనాడే ఆవేదన చెందిన మహాత్ముడు మద్యాన్ని స్వతంత్ర భారతావని నుంచి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. గాంధీ కలలకు అనుగుణంగానే స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత 1947 అక్టోబరు ఒకటో తేదీ నుంచి ఆనాటి మద్రాసు ప్రభుత్వం మద్యాన్ని నిషేధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో దీన్ని విజయవంతంగా అమలు చేశారు. చట్టాల కంటే ముఖ్యంగా తాగుడువల్ల వచ్చే అనర్థాలను ప్రజలకు వివరించడంలో ఆనాటి పాలకులు క్రియాశీలకపాత్ర పనిచేసి విజయాన్నిసాధించారనే చెప్పొచ్చు. తాగడం, తాగించడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. ఏదిఏమైనా పాలకులే పూనుకొనిజనానికి మద్యం మత్తుఎక్కించే ప్రయత్నం చేయడం అత్యంత దురదృష్టకరం. ఒకపక్క ప్రజాసంక్షేమం అంటూ అందు కోసం మరొకపక్క ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా సంక్షోభంలోకినెట్టడం ఏమాత్రం సమంజసంకాదు.



తొందరపడి నిర్ణయాలకు రావడం అనే వ్యాయామాన్ని మాత్రమే మూర్ఖులు చేస్తుంటారు.

విలియం కాంటన్



కల్లోలంగా ఉన్న కొలనులో నిశ్చలమైన ప్రతిబింబం కనబడదు. అలాగే నిలకడలేని మనసులో శాంతి నిలబడదు.న

కె.స్టాన్‌స్లావిస్కి

## ప్రజావాక్కు



### కేసుల దర్యాప్తులో జాప్యం

రాష్ట్రంలో సిబిఐ దర్యాప్తు చేపట్టిన అనేక కేసులు ఏళ్లు గడుస్తున్నా ముందుకు సాగనిపరిస్థితి నెలకొంది. వీటిలో పలు హత్యాకేసులే కాకుండా వేలకోట్ల రూపాయల ప్రజాధనం లూటీ చేయబడింది. ఇంతటి జాప్యానికి బాధ్యులెవరు? ఇటీవల ఆమ్‌ఆద్మీ పార్టీనేత అరవింద్ కేజ్రీవాల్‌కు బెయిల్ మంజూరు చేసిన తీర్పులో సిబిఐ పంజరంలో నుండి బయటకు రావాలని సుప్రీంకోర్టు న్యాయమూర్తి వ్యాఖ్యానించారు. అంటే సిబిఐ కేంద్రపాలకుల కనుసన్నలలోనే నడుస్తున్న వైనం చెప్పకనే చెప్పారు. కేసుల జాప్యానికి కేంద్ర పాలకులే బాధ్యత వహించాలి. మన పార్లమెంట్ సభ్యులు కూడా ఇలా అంతులేని జాప్యంపై పార్లమెంట్‌లో నిలదీయాలి. కానీ ఏ కారణంతో మౌనంగా ఉంటున్నారో మిలియన్ డాలర్ల ప్రశ్న.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరుజిల్లా

### ఒక దేశం ఒకే ఎన్నిక విజయవంతం కావాలి

గత కొన్ని యేళ్లుగా ప్రధాని నరేంద్రమోడీ నోట జమిలి పదే పదే వినిపిస్తోంది. ఒక దేశం ఒక ఎన్నికలు అనే నినాదంతో మోడీ ఈ వినూత్న ఆలోచనకు శ్రీకారం చుట్టారు. దీనివల్ల ఎన్నికల వ్యయం తగ్గుతుంది. విలువైన సమయం కూడా ఆదా అవుతుంది. దేశంలో ప్రతియేడూ ఏదో ఒక రాష్ట్రంలో ఎన్నికలు వస్తుంటాయి. దీనివల్ల ప్రజలకు ఎంతో ఇబ్బందులు ఎదురవుతాయి. ముఖ్యంగా అక్కడ విధించే కోడ్ వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. విద్యార్థులకు పోలీసులకు ఎన్నికల సిబ్బందిపై ఎన్నికలనిర్వహణ ఎంతో ఒత్తిడిపడుతుంది. ఇది ఎంతో గొప్పనిర్ణయం. ప్రజలు దీన్నివిజయవంతం చేయాలి.

-శ్రీష్టి శేషగిరి, సికింద్రాబాద్

### పెరిగిన ధరలతో పేదల కష్టాలు

దేశంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన తర్వాత మూడోసారి అధికార పీఠంపై కొలువు తీరిన ఎన్డీయే ప్రభుత్వం ఇటీవలకాలంలో తీసుకుంటున్నవిధాన నిర్ణయాలు సామాన్య ప్రజల జీవనానికి అవరోధాలుగా నిలుస్తున్నాయి. తాజాగా కేంద్రప్రభుత్వం విదేశీవస్తు దిగుమతులపై దిగుమతి సుంకాన్ని పెంచిన నేపథ్యంలో నిత్యావసర వస్తువులపైపెరిగినధరలు అమల్లోకివచ్చాయి. కనీస అవసరాలైన ఆహార దినుసులు సామాన్యప్రజానీకానికి అందుబాటు ధరలలో ఉండేలా ప్రభుత్వాలు కార్యాచరణ చేపట్టాలి.

-అప్పన్న గొనప, విశాఖపట్నం

### భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు!

కోట్లాది మంది హిందువుల ఆరాధ్య దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వరుడికే మచ్చ తెచ్చేలా లడ్డూ ప్రసాదంలో నెయ్యికి బదులు జంతువుల నూనెలు వాడారని సాక్ష్యాత్తు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేసిన వ్యాఖ్యలు తిరుమల పవిత్రతకు, ప్రతిష్టకు భంగం కలిగించేలా ఉన్నాయి. లడ్డూ ప్రసాదంలో నెయ్యికిబదులు జంతవుల నూనెలు నిజంగా వాడి ఉంటే తక్షణం ప్రభుత్వం ఉన్నతస్థాయి కమిటీతో విచారణ జరిపించి ఇటువంటి మహాపాపానికి, ఘోరఅపచారానికి పాల్పడిన నీచులపై కఠిన చర్యలు తీసుకొని ఇటువంటి సంఘటనలు మునుముందుజరగకుండా తగినచర్యలు ఈ ప్రభుత్వం తీసుకోవాలి. అలాగే శ్రీవారి భక్తుల మనోభావాలను దెబ్బతీయొద్దు.

-దాసం వెంకటరెడ్డి, బెంగళూరు

### జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం!

పార్లమెంటు నుంచి పంచాయతీ వరకు అన్ని ఎన్నికలను ఒకేసారి నిర్వహించాలని సూచిస్తూ మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ కమిటీఇచ్చిన నివేదికను కేంద్ర మంత్రివర్గం ఆమోదించింది. దీని ప్రకారం తొలిదశలో పార్లమెంట్, అవి పూర్తయిన వంద రోజుల్లోపు రెండో దశలో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాల్సి ఉంటుంది. దీనిపై ఏకాభిప్రాయ సాధన కోసం దేశవ్యాప్త చర్చలప్రక్రియను కేంద్రం ప్రారంభించనుంది. ఆ తర్వాత పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టనుంది. జమిలి ఎన్నికలపై ఏకాభిప్రాయం అంత సులువు కాకపోవచ్చు.

-ఎం.ముత్యంరెడ్డి, అందెగ్రామం, సిద్ధిపేటజిల్లా

### మద్యంపై నిషేధం అవసరం

రాష్ట్రంలో విచ్చలవిడిగా అందుబాటులో ఉన్న మద్యం, ఇతర మత్తుపదార్థాల వలన ముఖ్యంగా దేశ అభివృద్ధికి వెన్నెముక లాంటి యువత మత్తుకి బానిసలై హత్యలు, అత్యాచారాలు, రోడ్డు ప్రమాదాలు, బహిరంగ ఘర్షణలు తదితర నేరాలకు కారకులు అవుతున్నారు. మద్యం వలన అనేక కుటుంబాలు మానవ సంబంధాలు నాశనం అవుతున్నాయి. మద్యం లేకపోతే ప్రజలు బతకలేరా? కరోనా సమయంలో ప్రజలు మద్యాన్ని మరిచిపోయారు. ఒకపక్క మద్యం ఆరోగ్యానికి హానికరం అని ప్రభుత్వమే ప్రచారం చేస్తుంది. మరోపక్క మద్యం వ్యసనపరులు కోలుకునేందుకు డిఅడిక్షన్ కేంద్రాలను ప్రభుత్వమే నిర్వహిస్తుంది. వాటిఖర్చులు లెక్కలోకి రావా? రాష్ట్రంలో ఉచిత బస్సు ప్రయాణం రద్దు చేసి మద్యంపై నిషేధం విధించాలి.

-ఎల్లేటి నూకరాజు, అశోక్‌నగర్, విశాఖపట్నం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# విషసంస్కృతి విస్తరిస్తే విలయమే

**పండుగలన్నీ శుభప్రదంగా, మంగళప్రదంగా జరిగేలా చూడాలి. ఈ విష సంస్కృతికి బీజాలు వేసేందుకు, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని విస్తరించుకొనేందుకు ఈ పండుగలు ఉపయోగించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు స్వచ్ఛందసంస్థలు పట్టించుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విష వలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్కమాట. వృద్ధాప్యంలో తల్లిదండ్రులపట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించేది, పిల్లలకు వారిచ్చిన ఆస్తిపాస్తులు కాదు. వారు నేర్పిన సభ్యతా సంస్కారాలు. ప్రజల భాగస్వామ్యంతోనే సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ ఏకైక మార్గం.**

దామెర్ల సాయిబాబ

చదువు సంధ్యలు పెరిగే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పులు రావాలి. ఏది మంచో ఏది చెడో గ్రహించే విచక్షణా జ్ఞానం ఈ చదువులతోపాటు పెంపొందాలి. అందుకు విద్యాబోధనే కాదు, పరిసరాలు కూడా ఎంతో దోహదపడతాయి. గతంలో రాజులు తమ కుమారులను విద్యాబోధన కోసం ఆశ్రమాలకు పంపించేవారు. ఇతర విద్యార్థులతోపాటు కలిసిమెలిసి చదువుకుని సాధ్యమైనంత వరకూ తాము రాచబిడ్డలమనే రాజరిక ప్రభావం వారిమీద పడకుండా జాగ్రత్తపడేవారు. ప్రస్తుతం సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందాం. విద్యావిధానంలో విప్లవాత్మకమైన మార్పులు చోటుచేసుకుంటున్నాయి. అత్యంత ప్రతిభావంతులైన యువతీ యువకులు అహర్నిశలు శక్తివంచన లేకుండా కృషిచేసి దేశ విదేశాల్లో గుర్తింపు తెస్తున్నారు. అందులో సందేహంలేదు. కానీ అదే సమయంలో పాశ్చాత్య మోజులోపడి మన సంస్కృతి సంప్రదాయాలకు మంగళం పాడుతుండటం తీవ్ర ఆందోళన కలిగించే విషయం. జరిగిన, జరుగుతున్న పరిస్థితులను గమనిస్తే రానురాను భారతీయ సంస్కృతి అదృశ్యమైపోతున్నదేమోననిపిస్తున్నది. మొన్న వినాయక చవితి నిమజ్జనం సందర్భంగా కొందరు యువతీ యువకులు చేసిన అల్లరి అంతాఇంతా కాదు. వాహనాల పైనే దేవుడి ముందు వెర్రిగంతులు, వేసిన చిందులు, కేరింతలు వెకిలిచేష్టలతో వెర్రితలలు వేస్తున్న విష సంస్కృతి పరాకాష్ఠకు చేరిందనే చెప్పవచ్చు. అసలు వారేంచేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి. ఈ ఆనందకేళిలో అదుపు తప్పి స్పృహ తప్పినవారు కూడా ఉన్నారు. అన్నింటికంటే ముఖ్యంగా డిజె(డిస్కోజాకీ)లతో చెవులు బద్దలయ్యే శబ్దాలతో, కళ్లుచెదరే రంగురంగుల వెలుగులతో వారు చేసిన హడావిడి, హంగామా అంతా ఇంతాకాదు. కొన్నిప్రాంతాల్లో ఆస్పత్రుల్లోని రోగులు పడిన ఇబ్బందులు అన్నీఇన్నీకావు. భరించలేని శబ్దాలు గుండె రోగులకు, చెవుల సమస్యలున్న వారికి ప్రమాదమని డాక్టర్లే చెబుతున్నారు. ఎవరు ఎంత పెద్దగా శబ్దాలు చేస్తే కళ్లు మిరుమిట్లు గొలిపే లైట్ల కాంతులలో నాట్యం పేరుతో ఎంతగా కుప్పిగంతులు వేస్తే అంత గొప్ప అన్నట్లు తెగించిపోయారు. అందరూ ఇలానే చేశారని చెప్పడంలేదు. సాంప్రదాయబద్ధంగా భక్తిశ్రద్దలతో పూజలు నిర్వహించిన వారెందరో ఉన్నారు. జంట నగరాలతోపాటు శివారు ప్రాంతాల్లో దాదాపు ఈ ఏడాది లక్షానలభైవేల వినాయక విగ్రహాలు కొలువుతీరాయి. అందులో ఈ డిజెలతో హంగామా చేస్తూ, లూజ్ పేపర్ షాట్స్ ఇష్టానుసారంగా వెదజల్లుతూ, కేరింతలు కొడుతూ అదే మన నాగరికత అని భావించి, అందులో మునిగి తేలుతున్నవారు పది, ఇరవై శాతం మంది కంటే ఎక్కవ ఉండరు. కానీ ఆ శోభాయాత్ర అంతా తమదైన్నట్లుగా ఈ విషసంస్కృతిని చొప్పిస్తున్నారు. తెలంగాణ రాష్ట్ర హైదరాబాద్‌లోనే కాదు. తెలుగు రాష్ట్రాల్లో ఆమాట కొస్తే దేశవ్యాప్తంగా కూడా దాదాపు ఇదే తంతు. పాశ్చాత్య సంస్కృతి ప్రభావం ఇప్పుడు నగరాలను దాటి కుగ్రామాలకు సైతం పాకిపోతున్నది. జనజీవన స్రవంతిలో విలీనమై భాసిల్లుతున్న మన సంస్కృతీ సాంప్రదాయాలకు అద్దంపట్టే కూచిపూడి భరత నాట్యం, జానపద కళలు పాశ్చాత్య నాగరికత వెల్లువలో ఆధునిక ముసుగులో కనుమరుగైపోతున్నాయి. కళాసంస్కృతిని కాపాడుకోలేమోనని పిస్తున్నది. మనకు గతంలో వినాయక చవితేకాదు దసరా, దీపావళి, సంక్రాంతి, ఉగాది లాంటి పండుగలన్నింటికీ కూడా ఆయా ప్రాంతాల ఆచార వ్యవహారాలకు అద్దంపట్టే జానపద కళలు పురాణాలతో హరికథలు, బుర్రకథలు, ఒగ్గు కథలు, నాటకాలు పగటివేషాలతో ఎంతో ఆహ్లాదకరంగా నిర్వహించుకునేవారు. ప్రతి కళారూపం మన సంస్కృతికి అద్దం పట్టడమే కాక ప్రజలకు ధర్మాధర్మ వివేచనం, ఆలోచ

## ఒక్క మాట

నలో ఉజ్జీవనం పెంపొందించేందుకు ఉపయుక్తంగాఉండేవి. తామువేసే ప్రతి అడుగులోను సంస్కృతి నాగరికతల విశిష్టతా పరిణామాలు గుబాళిస్తుండేవి. ప్రతిమాటలో సభ్యతా సంస్కారాలు తొణికిసలాడుతుండేవి. దసరా పండుగరోజున విద్యార్థులు, ఉపాధ్యాయులు ఇంటింటికీ వెళ్లి 'బాలురల దీవెనలు బ్రహ్మదీవెనలు ఏడాదికొకసారి చూడగా వచ్చితిని, చూసిపొమ్మనక రేపురా, మాపురా మళ్లీరమ్మనక... అల్లుండవలే కాదు అలిగి ఇమ్మడగా బంట్రోతువలే కాదు నిలచి మిమ్మడుగ, అయ్యవారికి చాలు ఐదువరహాలు, పిల్లవాండ్రకు చాలు పప్పుబెల్లాలు అంటూ రకరకాల విన్యాసాలతో అలరించేవారు. ఇక దసరా గురించి చెప్పక్కర్లేదు. ముఖ్యంగా తెలంగాణాలో అత్యంత ప్రధాన పండుగగా దాదాపు పదిరోజుల పాటు ఎంతో ఘనంగా నిర్వహించుకుంటారు. బతుకమ్మ పాటలు జనజీవనాన్ని ముఖ్యంగా గ్రామీణాన్ని అద్దం పట్టేవిధంగా ఉంటాయి. ఒక్కొక్కరోజు ఒక్కోరకం పాటలు పాడుతూ ముఖ్యంగా మహిళలు ఆట పాటలతో అలరించేవారు. చిన్నాపెద్దా తేడా లేకుండా అందరూ ఎంతో ఆహ్లాదంగా గడిపేవారు. సంక్రాంతిని అతిపెద్ద పండుగగా ఆంధ్రప్రజలు నిర్వహిస్తారు. అక్కడ గొబ్బెమ్మ పాటలు, భోగిమంటలు, హరిదాసు కీర్తనలు గంగిరెద్దుల ఆటలు, పారువేటలతోపాటు ఎన్నోకళలు ప్రదర్శించేవారు. అలాంటి వాటిలో కొన్ని నేటికీ కొనసాగుతున్నా రానురాను కనుమరుగైపోతున్నాయి. ఇప్పుడు వాటి స్థానంలో డిస్కోరికార్డింగ్ డ్యాన్సులు ప్రత్యక్షం అవుతున్నాయి. ప్రజల ముందు అంగాంగ ప్రదర్శన చేస్తున్నారు. రికార్డుడాన్సుల్లో గౌరవమైన పదవుల్లో ఉన్న కొందరు ప్రజాప్రతినిధులు కూడా తమ వయసు హోదా మరిచి స్టేజిలెక్కి తైతక్కలాడుతూ జుగుప్సాకరంగా వ్యవహరిస్తున్నారు. పండుగలైనా, శుభ సందర్భాల్లోనే కాదు విషాద సంఘటనలు చోటుచేసుకుంటున్నప్పుడు కూడాఇలాంటి కుప్పిగంతులు వేస్తున్నారు. పండుగల్లో మద్యం వినియోగం ఊహించనిరీతిలో పెరిగిపోతున్నది. పాలకులు పండుగలను తమకు ఆదాయ వనరులుగా మార్చుకుంటున్నారనే ఆరోపణలు కొట్టివేయలేం. ఆ మత్తులో ఏంచేస్తున్నారో తెలియని పరిస్థితులు నెలకొన్నాయి. రెండేళ్ల క్రితం చిత్తూరు జిల్లాలో జరిగిన సంఘటన ఆందోళనే కాదు ఆవేదన కలిగిస్తోంది. ఆగ్రామంలో జాతర సందర్భంగా అమ్మవారికి ఒక పొట్టేలును బలిచ్చేందుకు గ్రామస్తులు నిర్ణయించారు. ఆమేరకు పొట్టేలును తీసుకొచ్చి అమ్మవారి ముందు నిలబెట్టారు. పొట్టేలు నరికే మనిషి పూర్తిమైకంలో తాను ఎవరిని నరుకుతున్నాడో తెలియని పరిస్థితిలో పొట్టేలుకు బదులు ఆ పొట్టేలును పట్టుకున్న యువకుడి తల నరికేసాడు. ప్రభుత్వపరంగా కూడా మన సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడేందుకు ఇందుకు అవసరమైన మేరకు కృషి జరగడం లేదని చెప్పవచ్చు. గతఏడాది ఆంధ్రప్రదేశ్‌లో మరో అడుగు ముందుకేసి క్యాసినో సంస్కృతికి శ్రీకారంచుట్టారు. కోట్లాది రూపాయల వ్యాపారం జరిగింది. ఈ సంస్కృతి గతంలో మగవారికే పరిమితం అయింది. క్రమేణా యువతులు కూడా అందులో భాగస్వాములు కావడం ఆందోళన కలిగించేవిషయం. మధ్య తరగతికి చెందిన యువతీ యువకులు ఏదో ఒక విధంగా క్లబ్బుల్లో, పబ్బుల్లో ప్రవేశానికి ఆరాటపడుతున్నారు. ఇందులో మాదక ద్రవ్యాలు చొప్పించడంతో యువత బలైపోతున్నది. ఇదొక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అసలు మన సంస్కృతి సాంప్రదాయాలను వివరించే కార్యక్రమాలు జరగడంలేదనే చెప్పవచ్చు. మమ్మీ డాడీ చదువులుంటే ఉండనీయండి. వాటితోపాటుమన సంస్కృతి సాంప్రదాయం తెలిపే పాఠ్యాంశాలను ప్రాథమిక స్థాయినుంచే పిల్లలు తెలుసుకునేలా విధానాల్లో మార్పు తేవాలి. దశాబ్దాల తరబడి శ్రమించి వడబోసి రచించి, జాతికి అందించిన వేమన, సుమతి, దాశరథిలాంటి నీతి శతకాలకు బోధనలో కాస్త చోటు కల్పించాలి. అలాగే సైబర్ కేఫ్, పబ్బులు, నీలిచిత్రాలు, అంగాంగ ప్రదర్శనలపై ప్రభుత్వం ఉక్కుపాదం మోపాలి. ముందుగా చెవులు భరించలేని విధంగా శబ్దకాలుష్యాన్ని పరాకాష్ఠకు చేరుస్తూ ప్రజారోగ్యానికి చేటు తెస్తున్న డిజెలను నిషేధించాలి. పండుగలన్నీ శుభప్రదంగా, మంగళప్రదంగా జరిగేలా చూడాలి. ఈ విష సంస్కృతికి బీజాలు వేసేందుకు, మాదకద్రవ్యాల వ్యాపారాన్ని విస్తరించుకొనేందుకు ఈ పండుగలను ఉపయోగించకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలి. ఈ విషయంలో ప్రభుత్వంతోపాటు ప్రజలు స్వచ్ఛందసంస్థలు పట్టించుకోవాలి. ముఖ్యంగా తల్లిదండ్రులు తమ పిల్లలు ఈ విష వలయంలో చిక్కుకోకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చివరిగా ఒక్క మాట. వృద్ధాప్యంలో తల్లిదండ్రులపట్ల గౌరవమర్యాదలతో వ్యవహరించేది పిల్లలకు వారిచ్చిన ఆస్తిపాస్తులుకాదు. వారు నేర్పిన సభ్యతా సంస్కారాలు. ప్రజల భాగస్వామ్యంతోనే సంస్కృతి, సాంప్రదాయాల పరిరక్షణ ఏకైక మార్గం.

# నూతన విద్యావిధానం ఒక ఆశాకిరణం

భాస్కర్ యలకంటి

ఇటీవల ప్రకటించిన నూతన జాతీయ విద్యావిధానం మూడున్నర దశాబ్దాలుగా నిస్తేజంగా ఉన్న విద్యావ్యవస్థకు సరికొత్త జవసత్వాలు నింపడమే కాకుండా ఆ విద్యావ్యవస్థను ఒక చోదకశక్తిగా మార్చింది. అన్నిరాష్ట్రాల అభిప్రాయాలతోపాటు లక్షలమంది అభిప్రాయాలను క్రోడీకరించి సమగ్రకూర్పుతో సమూలమార్పుకు శ్రీకారం చుట్టింది. స్వాతంత్ర్యానంతరం 1968లో అప్పటి ప్రధాని ఇందిరాగాంధీ మొట్టమొదటి జాతీయ విద్యావిధానానికి శ్రీకారం చుట్టింది. ఆ తర్వాత రాజీవ్ గాంధీ హయాంలో 1986లో రెండవ విద్యావిధానం ప్రవేశపెట్టబడింది. తర్వాత వచ్చిన ప్రధాని పి.వి నరసింహారావు కొద్దిమార్పులతో అదే విద్యావిధానాన్ని కొనసాగించారు. 2014లో కేంద్రంలో ఏర్పడ్డ జాతీయ ప్రజాస్వామ్య కూటమి ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీమేరకు 2017మే 27న టిఎస్ఆర్ సుబ్రహ్మణ్యం అధ్యక్షతన నూతన విద్యావిధానం రూపకల్పనకు ఓ కమిటీ ఏర్పరిచారు. కొనసాగింపుగా 2019 మే 31న ఇస్రో చైర్మన్‌గా పనిచేసిన కస్తూరిరంగన్ కమిటీ అధ్యక్షులుగా కొనసాగారు. అందరి అభిప్రాయాలతో నూతన విద్యావిధానం 2020గా ఆవిష్కృతమైంది. నూతన జాతీయ విద్యావిధానం మారుతున్న కాలానుగుణంగా ప్రపంచీకరణ నేపథ్యంలో ఉదయిస్తున్న ఎన్నోప్రశ్నలకు విసురుతున్న ఎన్నో సవాళ్లకు సమాధానంగా మారింది. సంపూర్ణ మూర్తిమత్వవికాసానికి, చైతన్య పూరితవిజ్ఞాన సమాజ నిర్మాణానికి దోహదపడుతుంది. పాఠ్యప్రణాళిక భారాన్నితగ్గిస్తూ నైతిక విలువల్ని పెంపొందిస్తూ శాస్త్రీయ విలువల పునాదులమీద మానవీయ కోణాన్నిస్పృశిస్తూ రాజ్యాంగబద్ధంగా సాగుతూ పర్యావరణం వైపు అడుగులువేస్తూ సమతూకంగా ఎన్‌పిఈ రూపొందించబడింది. కాలానుగుణంగా వస్తున్నమార్పుల్ని ఆకళింపు చేసుకొనిఅవసరాలకు అనుగుణంగా పలు విప్లవాత్మక మార్పులకు శ్రీకారంచుట్టింది. గతంలోఉన్న విధానానికి స్వస్తిపలికి నూతన విధానానికినాంది పలికింది. త్రిభాషా సూత్రాన్ని అమలు పరుస్తూనే ప్రాథమిక విద్యను మాతృభాషలోనే కొనసాగించాలని సూచించింది. దీన్ని విద్యావేత్తలు, మనోవిజ్ఞానవేత్తలు సైతం స్వాగతిస్తున్నారు. ఈ స్థాయిలో కొత్తవిషయాలను అట్టేపట్టేసే శక్తిసామర్థ్యాలు పిల్లల్లో ఉంటాయని అభిప్రాయపడుతున్నారు. అంతేకాకుండామాతృభాషలో బోధన సాగించడంవల్ల పిల్లల్లో దాగిన సృజనాత్మకత, భావవ్యక్తీకరణ, భావోద్వేగాల ప్రకటన, వ్యూహాత్మక ఆలోచనలు, సమస్యా పూరణత మొదలైనవి మెరుగ్గా చురుగ్గా ఉంటాయి. తద్వారా మానసిక పురోగతి సాధ్యమై ఆత్మవిశ్వాసం, ఆత్మగౌరవం పెంపొందించబడును. అంతేకాకప్రాంతీయసాహిత్యం, ప్రాంతీయ ఆచారాలు, సంప్రదాయాలపట్ల అభిమానం పెరుగుతుంది. ఆరవ తరగతి నుండే వృత్తివిద్యా కోర్సు ప్రవేశపెట్టడం శుభపరిణామం. కోడింగ్, ప్రాసెసింగ్, ఫాషన్ డిజైనింగ్ మొదలగునవి అమలుపరుస్తున్నందున సృజనాత్మక శక్తులు బయటపడి ఆత్మస్థైర్యం పెంపొందించబడి సమగ్ర వికాసానికి దారి తీస్తుంది. జాతీయస్థాయిలో ఏకీకృతసిలబస్‌తో కూడిన విద్యావిధానం రూపొందించడంవల్ల ఆర్థిక అసమానతలతోకూడిన సమాజంలో ఏర్పడ్డఅంతరాలను కొంతవరకు పూడ్చేప్రయత్నం జరిగింది. నూతన జాతీయ విద్యావిధానం ఆలోపాన్ని సవరించింది. ప్రపంచస్థాయి పోటీనితట్టుకొనే విధంగా ఉన్నత విద్యలో విద్యాప్రమాణాలను అంతర్జాతీయ స్థాయిని అందుకునే ప్రయత్నం జరిగింది. నూతన జాతీయ విద్యావిధానం ఆశయాలు, ఉద్దేశ్యాలు, చాలా చకచకగా ఉన్ననూ వాటిని అమలు చేసే కార్యాచరణ రూపొందించవలసి ఉంది.

# యుద్ధాలు శాంతి స్థాపనకు అవరోధాలు

సుంకవల్లి సత్తిరాజు

ఎక్కడైతే శాంతి సుస్థిరతలకు భంగం వాటిల్లుతుందో అక్కడ అభివృద్ధి కుంటుపడుతుంది. ఇప్పటివరకు జరిగిన యుద్ధాలు, వర్తమానంలో పలుదేశాల మధ్య జరుగుతున్న సంఘర్షణలు ఈ విషయాన్ని తేటతెల్లం చేస్తున్నాయి. విజ్ఞానం పెరిగినా అజ్ఞానం వెర్రితలలు వేస్తూ యుద్ధాలకు పురిగొల్పుతున్నది. ఇతర దేశాలకు చెందిన భూభాగాలను ఆక్రమించాలనే ఆశతో ఆధిపత్య జాఢ్యంతో జరుగుతున్న సంఘటనలు ప్రపంచ ప్రజలను అశాంతికి గురిచేసి, వారి జీవితాలను చిన్నాభిన్నం చేస్తున్నాయి. అశాంతి, అలజడులతో, యుద్ధాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులు తిరగబడుతున్నాయి. ప్రపంచంలోని పలు దేశాల్లో ఇప్పటికీ ప్రజలు జీవించడానికి కనీస మౌలిక సదుపాయాలు లేవు. ఆకలి, దరిద్రం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, అవినీతి వంటి అంశాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. మూలిగే నక్కపై తాటి పండు పడిన చందంగా సామ్రాజ్య విస్తరణ కోసం వివిధ దేశాల మధ్య జరిగే యుద్ధాల వలన ప్రజలు నరకయాతన అనుభవిస్తున్నారు. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించుకున్నామన్న అహంకారం తప్ప యుద్ధాల వలన సాధించేదేమీ ఉండదన్న సత్యం బోధపడేదెప్పుడు? స్వాతంత్ర్యానంతరం కూడా చైనా, పాకిస్థాన్ దేశాలతో భారతదేశం అనేక ఇబ్బందులకు గురికావడం చూస్తున్నాం. భారతదేశం ప్రపంచంలో అత్యధిక జనాభా గల ప్రజాస్వామ్య దేశం. అణ్వస్త్ర సామర్థ్యం కలిగిన అత్యంత బాధ్యతాయుతమైన దేశం. ప్రపంచ దేశాలతో విస్తృతమైన వాణిజ్య సంబంధాలు కలిగి, ఐదవ బలమైన ఆర్థికవ్యవస్థగా అవతరించిన భారత దేశానికి ఇతర దేశాల సమస్యలను పరిష్కరించగల నేర్పు, ఓర్పు ఉన్నాయి. అందుకే రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధాన్ని నిలువరించడానికి భారత్ మధ్యవర్తిత్వం వహించాలని కొన్ని ప్రపంచ దేశాలు భావిస్తున్నాయి. ఇప్పటికే ఉక్రెయిన్, రష్యా దేశాలతో ఈ విషయమై భారత్ సంప్రదింపులు జరిపింది. త్వరలోనే రష్యా, ఉక్రెయిన్ల మధ్య జరుగుతున్న యుద్ధానికి చరమ గీతం పలికే సూచనలు అగుపిస్తున్నాయి. ఇదే గనుక జరిగితే అంతర్జాతీయంగా భారత్‌కు ఘన విజయం దక్కినట్లుగానే భావించవచ్చు. భవిష్యత్తులో భారత్ ప్రపంచంలో శాంతి స్థాపన విషయంలో కీలక భూమిక పోషించే అవకాశముంది. భారత్ ప్రాధాన్యత పెరుగుతున్నా, ప్రపంచంలోని శక్తి వంతమైన దేశాల్లో ఒకటిగా అవతరించినా, భారత్‌కు భద్రతా మండలిలో చోటు దక్కకపోవడం హాస్యాస్పదం. ఇది ఐక్యరాజ్యసమితి అస్థిత్వానికే ప్రశ్నార్థకం. ఐక్యరాజ్య సమితి ఆవిర్భావ సమయంలో కేవలం 51దేశాలకే సభ్య త్వముండేది. ప్రస్తుతం ఐక్యరాజ్య సమితి సభ్య దేశాల సంఖ్య 193కు చేరింది. ఐక్యరాజ్య సమితికి చెందిన భద్రతా మండలిలో 15సభ్యదేశాలుండగా వీటిలో అమెరికా, రష్యా, చైనా, ఫ్రాన్స్, యు.కెలు శాశ్వత సభ్యదేశాలుగా వీటో అధికారం చెలాయిస్తున్నాయి. భద్రతా మండలి నిర్ణయాలను తిరస్కరించే అధికారం వీటో దేశాల ప్రత్యేకత. బలమున్న వాడిదే రాజ్యమన్న సూత్రం ప్రపంచానికి చాటి చెబుతున్న వీటోదేశాల వైఖరి ఏనాటికీ సాధ్యపడదు. అగ్రరాజ్యాలు ప్రజాభిప్రాయానికి విరుద్ధమైన నిర్ణయాలతో ప్రపంచాన్ని శాసించడం వలన ఉత్పన్నమవుతున్న



సమస్యలను చూ స్తున్నాం. భారత్‌కు ఒక నీతి, ఇతర దేశాలకు మరొక నీతిగా ఐక్యరాజ్య సమితి నిర్ణయాలుంటున్నాయి. ఇతర దేశాల భూభాగాలను ఆక్రమించినా పట్టించుకోని ఐక్యరాజ్యసమితి అగ్రరాజ్యాలు అహంకార మదంతో చేసే యుద్ధాలను ఆపగలదా? ఆ దేశాలపై ఆంక్షలు విధించే ధైర్యముందా? భారత్ లాంటి దేశాలపై పొరుగు దేశాలు పాల్పడుతున్న అరాచకాన్ని నిలువరించడం ఐక్యరాజ్యసమితికి సాధ్యంకానప్పుడు ఇక ఆసంస్థ మనుగడ అవసరమా? ప్రపంచం ప్రస్తుతం అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నది. ఆర్థిక మాంద్యంతో అల్లకల్లోలంగా మారింది. గత రెండున్నర సంవత్సరాలుగా రష్యా, ఉక్రెయిన్ల మధ్య యుద్ధం భీకరంగా కొనసాగుతున్నది. ఈయుద్ధం వలన ఇరు దేశాలు ఆర్థికం గా తీవ్రంగా నష్టపోవడమే కాకుండా ప్రపంచాన్ని తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలోకి నెట్టివేశాయి. ఇదే ధోరణితో ప్రపంచంలో ని మరికొన్ని దేశాలు తమ అహంకార ధోరణిని ప్రదర్శిస్తున్నాయి. చైనా కూడా తన సామ్రాజ్యవాద వైఖరిని కొనసాగిస్తున్నది. భారత భూభాగాలపై డ్రాగన్ కన్ను పడింది. ఇందుకు పాక్‌వత్తాసు పలుకుతూ భారత ఉపఖండంలో అశాంతికి పురిగొల్పుతున్నది. అన్నీతెలిసి ఐక్యరాజ్య సమితి చేష్టలుడిగి చోద్యం చూస్తున్నది. అహంకారంతో, యుద్ధకాంక్షతో, ఆయుధ బలంతో, సైనిక బలగంతో కళ్లు నెత్తికెక్కి అమాయక ప్రజలను మృత్యుతీరాలకు చేరుస్తూ, మానవ మనుగడను ప్రశ్నార్థకం చేస్తున్న ఈ దేశాలపై ఐరాస ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదు. ప్రపంచంలో శాంతి స్థాపనకు కృషి చేయడమే ధ్యేయంగా ఉన్నతమైన ఆశయాలతో ఏర్పడిన అతిపెద్ద అంతర్జాతీయ సంస్థ ఇలా నిస్తేజంగా మారడం, అగ్రరాజ్యాల కనుసన్నల్లో పనిచేయడం, అన్ని దేశాలకు సమాన న్యాయం వర్తింపచేయడంలో ఘోరవైఫల్యం చెందడం చూస్తున్నాం. బంగ్లాదేశ్‌లో ప్రజాస్వామ్యబద్ధంగాఎన్నికైన హసీనా ప్రభుత్వాన్ని కూల్చినప్పుడు ప్రపంచ దేశాలనుశాసిస్తున్న పెద్దరికం ఎక్కడికిపోయింది? ఇరాన్-ఇజ్రాయిల్ మధ్య జరుగుతున్నదాడుల్లో అమాయకుల రక్తంఏరులై ప్రవహిస్తున్నప్పుడు మానవత్వంనిదుర పోతున్నదా? గాజాలో జరుగుతున్న ఘోరకలిని ఆపడానికి అంతర్జాతీయ సంస్థలు ప్రయత్నిస్తున్నాయా? అగ్రరాజ్యాలు చలిస్తున్నాయా? దురదృష్టవశాత్తూ నేటి ప్రపంచంలో హితవచనాలు వినే ఓపికలేదు. విధ్వంసమే హీరోయిజంగా చెలామణి కావడం విడ్డూరం. 'వినాశకాలే విపరీత బుద్ధి' అంటే ఇదేనేమో. ప్రస్తుత ప్రపంచపోకడలు అత్యంత ప్రమాదకరంగా తయారైనాయి. ఇరాన్- ఇజ్రాయిల్ మధ్య సంఘర్షణలు, ఇజ్రాయిల్‌పై హమాస్ దాడులు, గాజాపై ఇజ్రాయిల్ సాగిస్తున్న ఎదురుదాడులు ప్రపంచాన్ని యుద్ధంవైపు సన్నద్ధం చేస్తున్నట్టు భావించవలసి వస్తున్నది. ప్రస్తుత ప్రపంచంలో యుద్ధోన్మాద ఘంటికలు మోగుతున్నాయి. అయినప్పటికీ అగ్రరాజ్యాలు, ఐక్యరాజ్య సమితి తమకు పట్టనట్టు వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో భారత్ ప్రపంచానికి మార్గదర్శకత్వం వహించడం అవసరం. శాంతియుత ప్రయోజనాల కోసమే అణుసాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలనేలక్ష్యాన్ని మరువని ఏకైక దేశం భారత్. అన్ని దేశాలు భారత దేశం మాదిరిగా శాంతిసహనంతో మెలగాలి. ప్రపంచ శాంతికోసం ఐక్యరాజ్యసమితి ప్రతియేటా సెప్టెంబరు 21వ తేదీని అంతర్జాతీయ శాంతి దినోత్సవంగా ప్రకటించిపాటిస్తున్న నేపథ్యంలో అన్ని దేశాలు యుద్ధాలకు స్వస్తి చెప్పి ప్రపంచంలో శాంతి సాధనకోసం ప్రయత్నించాలి.

# అవినీతి, టుక్డే టుక్డే పార్టీ కాంగ్రెస్

## మహారాష్ట్ర వార్ధాలో జరిగిన ర్యాలీలో ప్రధాని మోడీ



**వార్ధా, సెప్టెంబరు 20:** దేశంలో అత్యంత అవినీతికరమైనపార్టీ కాంగ్రెస్ పార్టీ అని టుకేడే టుకేడే గ్యాంగ్, అర్బన్ నక్సల్‌లా పార్టీ నేతలు ఉన్నారని, వారితోనే ఆపార్టీ కొనసాగుతోందని ప్రధాని నరేంద్రమోడీ ధ్వజమెత్తారు. మహాత్మాగాంధీ వంటి మహనీయుల భాగస్వామ్యం ఉన్న ఆనాటి కాంగ్రెస్‌పార్టీ నేడు మచ్చుకైనా కనిపించదని ఆయన గుర్తు చేసారు. మహారాష్ట్రలోని వార్ధాలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై నిప్పులు చెరిగారు. పిఎం విశ్వకర్మస్కీం ప్రారంభించి ఏడాది అయిన సందర్భంగాజరిగన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్వేష భూతం ఇపుడు కాంగ్రెస్ పార్టీని ఆవహించిందని నేటి కాంగ్రెస్ పార్టీకి దేశభక్తి అనేది అంతరించి పోయిందని మోడీ అన్నారు. భారత్ వ్యతిరేక అజెండాతో కాంగ్రెస్ నాయకులున్నారని, వారు విదేశాల్లో చేస్తున్న ప్రసంగాలే ఇందుకు కారణమని చెప్పారు. రాహుల్‌గాంధీ పేరును ప్రస్తావించకుండా పరోక్షంగా ఆయనపై విమర్శలు చేసారు. రిజర్వేషన్ల రద్దు చేస్తున్నారంటూ రాహుల్ చేసిన వ్యాఖ్యలను మోడీ తిప్పికొట్టారు. దేశంలో ఏదైనా అవినీతిపార్టీ ఉందంటే అది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆకుటుంబ పార్టీ మాత్రమేనని చురకలు వేసారు. కాంగ్రెస్ పార్టీ గణపతి పూజను కూడా వ్యతిరేకిస్తున్నదని అన్నారు. గణేశ పూజకు తాను వెళితే కాంగ్రెస్ పార్టీ బుజ్జగింపు రాజకీయాలంటూ విమర్శించిందని, గణపతి బప్పా ను కర్ణాటకలో పోలీస్ వ్యాన్‌లో ఉంచారని, ఆయన గుర్తుచేసారు. కాంగ్రెస్ అనుబంధ పార్టీలు కూడా మహారాష్ట్రలో మౌనంగా ఉన్నాయని, గణపతికి జరిగిన అవమానంపై నోరు మెదపడంలేదని ఆరోపించారు. మహారాష్ట్రలో వారి ద్వంద్వవైఖరిని గమనిస్తున్నామని అవాస్తవాలు, నమ్మకద్రోహాలు వంటివి కాంగ్రెస్ పార్టీకి హాల్‌మార్క్ లాంటివని అన్నారు. అందువల్లప్రజలు కాంగ్రెస్ పార్టీపట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. కాంగ్రెస్ పార్టీరైతులను కేవలం రాజకీయాలు, అవినీతికోసం వాడుకుంటున్నాయని మరోసారి ధ్వజమెత్తారు. అలాంటి పార్టీలకు మరోసారి అవకాశం ఇవ్వకూడదని రైతులను దెబ్బతీసిందని, ఎన్నికల హామీలను కూడా నెరవేర్చలేక పోయిందని అన్నారు. ఎస్సీఎస్టీ ఒబిసి కేటగిరీలు ప్రధాని విశ్వకర్మ పథకంనుంచి భారీగా లబ్దిని పొందాయన్నారు. గతప్రభుత్వాలు విశ్వకర్మ సామాజిక వర్గాన్ని పూర్తిగా నిర్లక్ష్యం చేసాయన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీఎస్టీ, ఒబిసిల అభివృద్ధిని ఎప్పుడూ ఆకాంక్షించిన దాఖలాలు లేవన్నారు. వీరు కేవలం చేతివృత్తులకు మాత్రమే పరిమితం కాకుండా పారిశ్రామిక వేత్తలుగా ఎదగాలన్నదే తమ ప్రభుత్వ అభిమతమన్నారు. ఆనాడు బ్రిటిష్ సామ్రాజ్యవాదులు కూడా భారత్‌లోని సాంప్రదాయ నైపుణ్యాలను తొక్కిపెట్టారని, మహాత్మాగాంధీ గ్రామీణ సాంప్రదాయ నైపుణ్యాలకు ఎక్కువ ప్రోత్సాహం ఇచ్చారని విశ్వకర్మ సామాజిక వర్గానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత ఎప్పుడూ న్యాయం జరగలేదని, తమ ప్రభుత్వం ఇతోధిక ప్రోత్సాహం ఇచ్చిందన్నారు. గత ఏడాదికాలంగా సుమారు 20 లక్షలమంది 18 వృత్తులకు చెం దిన వారిని విశ్వకర్మ పథకానికి అనుసంధానం చేసామని, ఎనిమిది లక్షల చేతివృత్తుల కళాకారులు వృత్తినైపుణ్యంలో తర్ఫీదు పొందారన్నారు. అంతేకాకుండా ఇక్కడే ప్రధానిమోడీ ఆచార్య చాణక్య స్కిల్ డెవలప్‌మెంట్ కేంద్రాన్ని ప్రారంభించారు. మహారాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంతోపాటు మహిళలకోసం స్టార్టప్ పథకంగా పుణ్యశ్లోక్ అహల్యాదేవి హోల్కార్ పథకాన్ని కూడా ప్రారంభించారు. పిఎం మిత్రా పార్కు అంటే పిఎం మెగా ఇం టిగ్రేటెడ్ టెక్స్‌టైల్ రీజియన్స్, అండ్ అపరెల్ పార్క్‌ను మహారాష్ట్రలోని అమ్రావతిలో ప్రారంభించారు. విశ్వకర్మ పథకం ఏడాది పూర్తయిన సందర్భంగా స్మారక తపాలా బిళ్లను విడుదల చేసారు.

# కొలీజియం అంటే సెర్చికమిటీ కాదు

## కేంద్రానికి సుప్రీం చురకలు



**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** సుప్రీంకోర్టులో కొనసాగుతున్న కొల్లిజియం అంటే సెర్చికమిటీ లాంటిది కాదని తాము చేసిన సిఫారసులను మరోసారి పునఃసమీక్షించుకోవడం అనేది ఉండదని సుప్రీం కోర్టు స్పష్టంచేసింది. కొల్లీజియంకు ఒక ప్రత్యేక హోదా ఉందని, రాజ్యాంగపరంగానే రక్షణ ఉందని ఒకసారి సిఫారసుచేసిన తర్వాత వాటిని ఆమోదించడం లేదా వద్దనడం అనేది కొల్లిజియంకు మాత్రమే ఉంటుందని చీఫ్‌జస్టిస్ డివై చంద్రచూడ్ అటార్నిజనరల్ వెంకటరమణికి తెలిపారు. అటార్నిజనరల్ అంటే కేంద్రం తరపున వాదించే అత్యున్నత న్యాయాధికారి కావడంతో ఆయనకే చీఫ్‌జస్టిస్ చురకలు వేసారు. చీఫ్‌జస్టిస్‌తోపాటు బెంచ్‌పై జెబి పార్దీవాలా, మనోజ్ మిశ్రాలు వెంకటరమనిని తాము చేసిన సిఫారసులను నోటిఫై చేయడంలో వస్తున్న ఇబ్బందులు, తమ సిఫారసుల స్థాయి ప్రగతిని కూడా ఒక నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. కేంద్రం వద్ద ఇప్పటికే సిఫారసుచేసిన న్యాయమూర్తుల జాబితా ఎంతో పెద్దది ఉందని వాటిని కేంద్రం సత్వరమే నోటిఫై చేయాలని న్యాయవాది ప్రశాంత్‌భూషణ్ అన్నారు. కేవలం ఈ కొల్లిజియం సిఫారసులపైనే ఏళ్లతరబడి సుప్రీంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. మేం పదేపదే సిఫారసుచేసిన పేర్లు ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయన్నది తెలియజేయాలని, ఒక చార్టురూపంలో ఇవ్వాలని టాప్‌కోర్టు అటార్నిజనరల్‌ను ఆదేశించింది. వచ్చేవారానికి విచారణను వాయిదా వేస్తూ సుప్రీంకోర్టు మరికొంత సమయం వేచి చూద్దామని, ఈ నియామకాల్లో కొన్ని పరిశీలనలో ఉన్నాయని, దేశంలోని హైకోర్టుల చీఫ్‌జస్టిస్‌ల నియామకాలు సత్వరమే వస్తున్నట్లు చెపుతున్నారని అందువల్ల వేచి చూద్దామని సుప్రీం వెల్లడించింది. ఉన్నతస్థాయి న్యాయవ్యవస్థలో నియామకాలు, బదలీలకు సంబంధించి వస్తున్న విచారణలను ఒక వారం రోజులపాటు వాయిదా వేయాలని కేంద్రం సుప్రీం కోర్టుకు విజ్ఞప్తిచేసింది. దీనివల్ల ఒక సమగ్ర నివేదికతో తాను మళ్లీ హాజరుకాగలనని ఎజి వెంకటరమణి చెప్పారు. 2015లోనే ఐదుగురుసభ్యుల రాజ్యాంగ ధర్మాసనం కేంద్రం ప్రతిపాదించిన జాతీయ న్యాయనియామకాల కమిషన్ ఏర్పాటును నిలిపివేస్తూ తీర్పు చెప్పింది. సుప్రీంకోర్టులోని ప్రతి న్యాయమూర్తి కూడా రాష్ట్రపతి నియమిస్తానతరని రాష్ట్రపతి ముద్ర, సంతకంతోనే వస్తాయని కేవలం రాష్ట్రపతికి మాత్రమే ఆ వెసులుబాటు ఉందని చెపుతూ ఎన్‌జెఎసిని కొట్టివేసింది.

# శ్రీలంక అధ్యక్ష ఎన్నికల్లో త్రిముఖ పోరు: నేడే పోలింగ్





**కొలంబో, సెప్టెంబరు 20:** రెండేళ్ల క్రితం తీవ్ర ఆర్థిక, ఆహార సంక్షోభంతో అతలాకుతలమైన శ్రీలంక ఇప్పుడిప్పుడే సవాళ్ల నుంచి బయట పడుతోంది. ఈ క్రమంలో కొత్త సారథిని ఎన్నుకునేందుకు సిద్ధమైంది. శనివారం జరిగే అధ్యక్ష ఎన్నికల్లో 1.7 కోట్ల మంది ఓటర్లు పాల్గొననున్నారు. దివాలా అంచున ఉన్న శ్రీలంకను గట్టెక్కించేందుకు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్న రణిల్ విక్రమసింఘే మరోసారి తన అదృష్టాన్ని పరీక్షించుకోనుండగా.. పలువురు విపక్ష నేతలు కూడా తీవ్ర పోటీ ఇస్తున్నారు.

**తొలిసారి త్రిముఖ పోటీ:** శ్రీలంక అధ్యక్ష ఎన్నికల బరిలో 38 మంది అభ్యర్థులు ఉన్నారు. వారిలో ముగ్గురి మధ్య తీవ్ర పోటీ నెలకొంది. ప్రస్తుత అధ్యక్షుడు రణిల్ విక్రమ సింఘేకు నేషనల్ పీపుల్స్ పవర్ (ఎన్‌పిపి) నేత అనుర కుమార దిస్సనాయకే (56), ప్రతిపక్ష నేత, సామగి జన బలవేగాయ పార్టీ నేత సాజిత్ ప్రేమదాస (57) గట్టి పోటీ ఇస్తున్నారు. 1982 నుంచి శ్రీలంక అధ్యక్ష ఎన్నికల చరిత్రలో త్రిముఖ పోటీ నెలకొనడం ఇదే తొలిసారి అని విశ్లేషకులు చెబుతున్నారు. దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభంలో మునిగిపోవడానికి కారణంగా భావించే రాజపక్స కుటుంబ నుంచి నమల్ రాజపక్స బరిలో ఉన్నారు. మహింద కుమార్ నమల్.. మాజీ ఆర్థిక మంత్రి బాసిల్ రాజపక్స స్థాపించిన ఎస్‌ఎల్‌పిపి పార్టీ అభ్యర్థిగా పోటీలో ఉన్నప్పటికీ ఆయనకు అంతగా ఆదరణ లేదనే చెప్పవచ్చు.

**రణిల్ ధీమా**

ఆర్థిక సంక్షోభంతో కొట్టుమిట్లాడిన సమయంలో దేశ అధ్యక్ష పగ్గాలు చేపట్టిన రణిల్ విక్రమసింఘే (75) అనేక సంస్కరణలు చేప ట్టారు. అంతర్జాతీయ ద్రవ్యనిధి (ఐఎంఎఫ్) నిబంధనలకు లోబడి ఉండటంతో అవి ప్రజాదరణ పొందలేదని చెబుతారు. అయినప్పటికీ దేశ ఆర్థిక వ్యవస్థ మరింత పతనం కాకుండా చూడటంలో ఆయన చర్యలు దోహపడినట్లు విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇటీవల ఎన్నికల ప్రచార సభలో రణిల్ విక్ర మసింఘే మాట్లాడుతూ తాము ప్రవేశపెట్టిన సంస్కరణలతో దేశాన్ని దివాలా అంచున నుంచి కాపాడామని, ముున్ముందు మరింత సమర్థంగా పనిచేస్తామని భరోసా ఇచ్చే ప్రయత్నం చేశారు.

**ఆయనవైపే మొగ్గు..?:** అనధికార ఒపీనియన్ పోల్స్ ప్రకారం ఈ పోటీలో అనురకుమార దిస్సనాయకే ముందంజలో ఉన్నట్లు అంచనాలు వెలువడుతున్నాయి. అవినీతి వ్యతిరేక నినాదాన్ని ప్రధానంగా ప్రస్తావించడం, దీంతో యువత నుంచి భారీ మద్దతు లభిస్తున్నట్లు తెలుస్తోంది. 2020 పార్లమెంటరీ ఎన్నికల్లో ఆయనకు కేవలం మూడు శాతం ఓట్లు వచ్చాయి. విక్రమ సింఘేకు రెండుశాతం, అత్యధికంగా ప్రేమదాసకు 25 శాతం ఓట్లు లభించాయి. మరోవైపు ఈ ఎన్నికల్లో తాను 20 లక్షల మెజారిటీతో విజయం సాధిస్తానని ప్రేమదాస ధీమా వ్యక్తం చేస్తున్నారు. 2020 పార్లమెంటరీ ఎన్నికల్లో ఈ ముగ్గురు ముఖ్యనేతలు ఎదురుదెబ్బలు తిన్నవారేనని.. అందుకే మునుపటి అధ్యక్ష ఎన్నికల అన్నింటికంటే ఇవి భిన్నమైనవని విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఈసారి మైనారిటీ తమిళుల సమస్య ఏ ఒక్కరి ఎన్నికల అజెండాలో లేదన్నారు. ఐఎంఎఫ్ ఉద్దీపన సంస్కరణలకు లోబడి పనిచేస్తామని ఈ ముగ్గురు అభ్యర్థులు చెప్పిన విషయాలను గుర్తు చేస్తున్నారు. ఇదిలా ఉంటే, శ్రీలంకలో దాదాపు 1.7 కోట్ల మంది ఓటర్లు నమోదు చేసుకోగా.. 13,421 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారు. విక్రమ సింఘే సహా మొత్తం 38 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. ప్రత్యక్ష ఓటింగ్ ద్వారా అధ్యక్ష ఎన్నిక జరగుతుంది. ప్రాధాన్యత క్రమంలో ముగ్గురు అభ్యర్థులకు ఓటు వేయవచ్చు.

# మహిళా న్యాయవాదిపై జడ్జి వివాదాస్పద వ్యాఖ్యలు: సుప్రీంకోర్టు సీరియస్

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 20:** ఓ కేసు విచారణ సందర్భంగా వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన కర్ణాటక హైకోర్టు జడ్జిపై సుప్రీంకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ వ్యవహారంపై కర్ణాటక హైకోర్టు నుంచి సర్వోన్నత న్యాయస్థానం నివేదిక కోరింది. ఇటీవల ఓ భూ వ్యవహారానికి సంబంధించిన కేసులో హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద విచారణ చేపట్టారు. ఆ ప్రాంతాన్ని పాకిస్థాన్‌తో పోలుస్తూ వివాదాస్పద వ్యాఖ్యలు చేయడమేకాక, ఈ కేసును వాదించిన మహిళా న్యాయవాది పైనా తీవ్ర అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు. సామాజిక మాధ్యమాల్లో వైరల్‌గా మారడంతో ఈ వ్యవహారం సుప్రీంకోర్టు దృష్టికి వెళ్లింది. కోర్టుల్లో న్యాయమూర్తులు చేసే వ్యాఖ్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాల్సిన అవసరాన్ని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ నేతృత్వంలోని అయిదుగురు న్యాయమూర్తుల ధర్మాసనం వ్యక్తం చేసింది. కోర్టు కార్యకలాపాలను పర్యవేక్షించడంలో సోషల్ మీడియా చురుకైన పాత్ర పోషిస్తున్నప్పుడు న్యాయస్థానాల వ్యాఖ్యానాలు చట్టాలకనుగుణంగా మర్యాదపూర్వకంగా ఉండేలా చూడాల్సిన అవసరం ఉందని ధర్మాసనం పేర్కొంది.

కేసు విచారణ సందర్భంగా కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి చేసిన వ్యాఖ్యలపై మీడియాలో వచ్చిన వార్తలపై దృష్టిసారించాం. దీనిపై కర్ణాటక హైకోర్టు నుంచి నివేదిక అడిగాం అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ పేర్కొన్నారు. ఈ విషయంలో తాము కొన్ని ప్రాథమిక మార్గదర్శకాలను నిర్దేశించవచ్చని చెప్పారు. ఓ భూవ్యవహారంలో యజమాని, అద్దెదారు మధ్య వివాదానికి సంబంధించిన కేసులో కర్ణాటక హైకోర్టు జడ్జి జస్టిస్ వేదవ్యాసాచార్ శ్రీశానంద చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో ఇటీవల సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.

ఇక ఈ కేసులో మహిళా న్యాయవాదికి ప్రత్యర్థి వర్గం గురించి చాలా తెలుసని అనిపిస్తోందంటూ ఆమెపై జడ్జి అభ్యంతరకర వ్యాఖ్యలు చేశారు.

# కేజ్రీవాల్‌కు ప్రభుత్వ నివాసం కేటాయించాలి

## ఆప్ ఎంపి రాఘవ్ ఛద్దా

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 20:** ఆమ్ ఆద్మీపార్టీ జాతీయ కన్వీనర్, మాజీ సీఎం అయిన అరవింద్ కేజ్రీవాల్‌కు ప్రభుత్వ వసతిగృహాన్ని కల్పించాలని ఆప్ డిమాండ్ చేసింది. ఆప్ రాజ్యసభ ఎంపి రాఘవ్‌ఛద్దా మాట్లాడుతూ కేంద్ర పట్టణాభివృద్ధి, గృహనిర్మాణశాఖకు తమ పార్టీ తరపున లేఖ రాస్తున్నామని తెలిపారు. ఒకటిరెండురోజుల్లోనే కేజ్రీవాల్‌కు అధికారిక నివాసాన్ని కల్పిస్తారని ఆశిస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ వారంలోనే కేజ్రీవాల్ ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేసారు. తన అధికారనివాసం నుంచి 15రోజుల్లోపు ఖాళీచేసి వెళతామని కూడా ప్రకటించారు. అయితే రాఘవ్‌ఛద్దా మాట్లాడుతూ ప్రతి జాతీయ పార్టీకి రెండు వనరులు పొందే హక్కు ఉందని, ఒకటి పార్టీ కార్యాలయానికి రెండోది ఆ పార్టీ అధిపతికి కూడా నివాసం పొందే హక్కు ఉందని అన్నారు. ఆపార్టీ ఢిల్లీకేంద్రంగా పని చేస్తున్నందున తమ అధినేతకు అధికారనివాసం పొందే వెసులుబాటు ఉందన్నారు. ఆప్ గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల తర్వాత 2022లో జాతీయ పార్టీ హోదాను పొందింది. ఓట్లశాతం పెరగడంతో పార్టీకి జాతీయ హోదా వచ్చింది. కేంద్రం ఆప్‌కు రెండేళ్ల తర్వాత కోర్టు జోక్యంతో పార్టీ ఆఫీసును కేటాయించింది. రవిశంకర్ శుక్లాలేన్‌లోని కొత్త ఆఫీసులోనఇ పార్టీ మారింది. అంతకుముందువరకూ డిడియు మార్గ్ కార్యాలయంలో ఉండేది. ఎలాంటి జాప్యం లేకుండా నిబంధనలు పాటించాలని రాజకీయ వివక్షకు తావులేకుండా వ్యవహరించాలని రాఘవ్‌చద్దా కేంద్రాన్ని కోరారు. దేశంలో మొత్తం ఆరు జాతీయ పార్టీలున్నాయి. బిజెపినుంచి జెపినడ్డా, కాంగ్రెస్‌నుంచి మల్లిఖార్జున్, బిఎస్‌పి నుంచి మాయావతిలకు ఢిల్లీలో ప్రభుత్వం వారికి వసతిని కల్పించింది. అయితే ఈ విషయంలో ప్రభుత్వం సత్వరమే స్పందించి నివాసం కల్పిస్తే ఆప్ న్యాయపరమైన పోరాటానికి వెళ్లబోదని రాఘవ్‌ఛద్దా తెలిపారు. కేజ్రీవాల్ రాజీనామా ఆమోదం పొందిన వెంటనే అధికారికంగా లభించిన అన్ని సౌకర్యాలను వదులుకుంటారని కొత్త ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే ఆయన అన్నింటిని త్యజించి వేరే నివాసానికి వెళతారని రాఘవ్‌ఛద్దా తెలిపారు. ఆయనకు ఎలాంటి స్థిరాస్థి, సొంత ఇల్లు కూడా లేదని, జాతీయ పార్టీ కన్వీనర్‌గా ఉన్న కేజ్రీ వాల్‌కు ప్రభుత్వ వసతి పొందే హక్కు ఉందని, కేంద్రం వెంటనే స్పందించాల్సి ఉందని ఛద్దా అన్నారు.

# హెజ్బుల్లా స్థావరాలపై యుద్ధ విమానాలతో దాడి

## 1000 రాకెట్లు ధ్వంసం చేశాం: ఇజ్రాయెల్



**బీరూట్, సెప్టెంబరు 20:** లెబనాన్‌లో పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల నేపథ్యంలో పశ్చిమాసియాలో మళ్లీ యుద్ధమేఘాలు కమ్ముకున్నాయి. హెజ్‌బొల్లాను లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్ దళాలు భీకర దాడులకు పాల్పడుతున్నాయి. దక్షిణ లెబనాన్‌లోని హెజ్‌బొల్లా స్థావరాలపై ఐడిఎఫ్ వైమానిక దాడులకు దిగింది. గురువారం మధ్యాహ్నం నుంచి ఇప్పటివరకు దాదాపు వంద రాకెట్ లాంఛర్లలో ఉన్న వెయ్యి రాకెట్లను ఇజ్రాయెల్ భూభాగంపై దాడి చేసేందుకు సిద్ధం చేయగా.. వాటిని నిర్వీర్యం చేసినట్లు తెలిపింది. హెజ్‌బొల్లా సభ్యులకు చెందిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల ఘటన నేపథ్యంలో ఈ సంస్థ అధిపతి హసన్ నస్రల్లా గురువారం ప్రసంగించారు. ఆ సమయంలోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం గమనార్హం.

**యుద్ధ విమానాలతో అమెరికా సిద్ధం:** ఇజ్రాయెల్–హమాస్ ఘర్షణలతో దాదాపు యేడాదికాలంగా పశ్చిమాసియా రగులుతూనే ఉంది. ఇప్పుడు ఈ యుద్ధం లెబనాన్‌కూ విస్తరించనుందన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. దీంతో అమెరికా అప్రమత్తమైంది. ఇప్పటికే ఈ ప్రాంతంలో యేడాది నుంచి తమ సైన్యాన్ని మోహరించిన అగ్రరాజ్యం తాజా పరిణమాలతో అలర్ట్ అయ్యింది. ఇజ్రాయెల్‌పై ప్రతీకారం తీర్చుకుంటామని హెజ్‌బొల్లా శపథంచేయడంతో యుద్ధ విమానాలు, నౌకలు, బలగాలతో సిద్ధమవుతోంది. **పేజర్లపై ఖతార్ ఎయిర్‌లైన్స్ నిషేధం:** పేజర్లు, వాకీటాకీల పేలుళ్లతో అప్రమత్తమైన లెబనాన్ కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై తమ దేశం నుంచి వెళ్లే విమానాల్లో పేజర్లు, వాకీటాకీలు తీసుకుపోవడాన్ని నిషేధించిన సంగతి తెలిసిందే. అటు ఖతార్ ఎయిర్‌లైన్స్ కూడా దీనిపై ప్రకటన చేసింది. లెబనాన్ ఆదేశాలకు అనుగుణంగా బీరుట్ నుంచి రాకపోకలు సాగించే తమ విమా నాల్లో పేజర్లు, వాకీటాకీలను నిషేధిస్తున్నట్లు వెల్లడించింది. తదుపరి నోటీసులు ఇచ్చేంతవరకు ఈ నిబంధనలు అమలులో ఉంటాయని తెలిపింది.

# ఆప్ మద్దతులేకుండా ఏపార్టీ ప్రభుత్వంలోకి రానేరాదు

## హర్యానా ఎన్నికల ప్రచారంలో కేజ్రీవాల్




**చండీఘర్, సెప్టెంబరు 20:** ఆమ్ ఆద్మీపార్టీ మద్దతు లేకుండా హర్యానాలో ఏపార్టీకూడా ప్రభుత్వం ఏర్పాటుచేయలేదని ఆప్ జాతీయ కన్వీనర్ అరవింద్‌కేజ్రీవాల్ స్పష్టం చేసారు. వచ్చేనెల ఐదో తేదీ జరిగే అసెంబ్లీ ఎన్నికలకోసం ఆయన హర్యానాలో ఎన్నికల ప్రచారం షురూ చేసారు. హర్యానా ప్రజలు మార్పుకోరతున్నారని ఆప్ మద్దతులేకుండా హర్యానాలో ఏ ప్రభుత్వం వచ్చే అవకాశం లేదని జోస్యం చెప్పారు. ఆప్‌కు ఎన్నికల్లో ఎన్ని స్థానాలు వస్తాయో కూడా తాను లెక్కించానని, ఆప్ మద్దతు లేకుండా ప్రభుత్వంరావడం కష్టం అని చెప్పారు. అప్ అభ్యర్థి ఆదర్శపాల్ గుజ్జర్‌కు మద్దతుగా హర్యానాలోని జగధారిలో జరిగిన ర్యాలీలో ఆయన మాట్లాడారు.ప్రజలు కేజ్రీవాల్ నిజాయితీపరుడు కాదని భావిస్తే మాకు ఓటు వేయరని, తాను నిజాయితీపరుడని నమ్మితే తనకే ఓటు వేయాలని ఆయన కోరారు. ఢిల్లీప్రజలు మళ్లీ తనను ఎన్నుకుంటేనే తాను మళ్లీ సీఎం కుర్చీలోకి వస్తానని అన్నారు. సీఎం కుర్చీలో కావాలనుకుంటే కొనసాగగలనని కానీ అది సుతరాము ఇష్టంలేదని, ప్రజలు నిర్ణయించాలని అందుకే రాజీనామా చేసానని అన్నారు. ఏ నాయకుడికి అయినా ఈస్థాయి ధైర్యం ఉందా అని ఆయన ప్రశ్నించారు. ఇదిలా ఉంటే అంబాలా కంటోన్మెంట్‌ప్రాంతం నుంచి పోటీలో ఉన్న మాజీ హోంమంత్రి అనిల్‌విజ్ కేజ్రీవాల్‌పై విమ ర్శల దాడిచేసారు. ఆపార్టీయే పంజాబ్‌లో అధి కారంలో ఉందని, హర్యానా వాటా జలాలను విడుదల చేయించాలని డిమాండ్‌చేసారు. ఇక్కడి ప్రజలకు మంచినీరు కూడా ఇవ్వలేని కేజ్రీ వాల్ ఇంకేమి తెస్తారని ఆయన మండిపడ్డారు.

# వెస్ట్‌బ్యాంక్‌లో ఇజ్రాయెల్ వాయుసేన దళాల డ్రోన్ బాంబింగ్

## కీలక ఉగ్రకమాండర్ హతం



**రమల్లా, సెప్టెంబరు 20:** ఇజ్రాయెల్‌కు చెందిన వాయుసేన జరిపిన దాడిలో వెస్ట్‌బ్యాంక్‌లోని క్వాబాటియా నగరంలోని కీలక ఉగ్ర కమాండర్ హతమయ్యాడు. ఈ విషయాన్ని ఐడిఎఫ్ ప్రకటించింది. జెనిన్ సమీపం లోని క్వాబాటియా వద్ద జరిగిన కాల్పుల్లో నలుగురు గన్‌మెన్‌లను మట్టు బెట్టారు. ఈ ఘటన జరిగిన కొద్దిసేపటికి మరికొంత మంది ఉగ్రవాదులు భద్రతా దళాలపై కాల్పులు మొదలుపెట్టారు. దీంతో ఐడిఎఫ్ దళాలు డ్రోన్ల సాయంతో ఇక్కడ బాంబింగ్ చేశాయి. ఈ ఘటనలో ఓ కారును కూడా పేల్చివేశారు. దానిలో భారీగా ఆయుధాలు, మందు గుండు ఉండటంతో అవి కూడా ధ్వంసమ య్యాయి. ఈ ఘటనలో మరణించిన వారిలో క్వాబాటియాలో ఉగ్ర నెట్‌వర్క్ కమాండర్ షాదీ జక్రానేహ్ ఉన్నట్లు తేలింది. అతడు ఉత్తర వెస్ట్ బ్యాంక్‌లో చాలా దాడులకు కారణమని తేలింది. మరో ఏడుగురు మోస్ట్ వాంటెడ్ వ్యక్తులను అదుపులోకి తీసుకొన్నట్లు తెలిపింది. మరోవైపు లెబ నాన్‌పై ఇజ్రాయెల్ విమానాలు ఎడతెరిపి లేకుండా దాడులు నిర్వహిస్తున్నాయి. గురువారం రాత్రి జరిపిన వైమానిక దాడుల్లో ఏకంగా 100 రాకెట్ లాంఛర్లను ధ్వంసం చేశాయి. శుక్రవారం మధ్యాహ్నం మరో సారి ఈ దాడులు మొదలైనట్లు వార్తలొస్తున్నాయి. దక్షిణ లెబనాన్‌లో అల్ జబాల్, ఇట్రోన్, ఖఫ్ర కిలాలో ఇవి చోటు చేసుకొన్నట్లు సమాచారం. హెజ్‌బొల్లా సభ్యులకు చెందిన పేజర్లు, వాకీటాకీల పేలుళ్ల ఘటన నేపథ్యంలో ఈ సంస్థ అధిపతి హసన్ నస్రల్లా గురువారం ప్రసంగించారు. ఆ సమయంలోనూ ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేయడం గమనార్హం. తాజాగా పేజర్లు, వాకీటా కీలను బీరూట్ విమాశ్రయంలో నిషేధించారు.

వార్త జర్నలిజం కళాశాల

తెలుగు మీడియా రంగాన్ని కొత్తపుంతలు తొక్కించి జన బాహుళ్యంలో చెరగని ముద్ర వేసిన 'వార్త' దినపత్రిక ఎందరో సుశిక్షితులైన జర్నలిస్టులను తీర్చిదిద్దింది.

వృత్తిపట్ల ఆసక్తి
నిబద్ధత
సత్యనిష్ఠ

ఉన్నవారికి ఇదే మా ఆహ్వానం

ఎంపిక విధానం

రాత పరీక్ష తప్పనిసరి: వర్తమాన, సమకాలీన సామాజిక, రాజకీయ, అభివృద్ధి అంశాలపై పరీక్ష రాయాల్సి ఉంటుంది.
తెలుగు-ఆంగ్లం ప్రతిని తెలుగులోకి అనువాదం చేయగలిగి ఉండాలి.
సమకాలీన వ్యవహారాలపై వ్యాసాన్ని మీ ఆన్‌లైన్ దరఖాస్తుకు జత పరచాలి. స్కాన్డ్ కాపీని పంపితే చాలు.

- తెలుగు ఆంగ్ల భాషా పరిజ్ఞానం
- వర్తమాన వ్యవహారాలపై కనీస అవగాహన,
- మీడియా రంగంపై అభిరుచి
- ప్రజాకాంక్షలకు నిలువుటద్దంగా ఉండాలన్న తపన

అభ్యర్థుల ఎంపిక సంస్థ నియమనిబంధనలకు లోబడి ఉంటుంది.

కోర్సు కాల పరిమితి: 9 నెలలు

క్షేత్రస్థాయి శిక్షణ: 3 నెలలు

ఆపై 3 నెలలు డెస్క్‌లో పని చేయాల్సి ఉంటుంది.

స్టైపెండ్: రూ 10,000

విజయవంతంగా శిక్షణ పూర్తి చేసిన వారికి 'వార్త' దినపత్రికలో ఉద్యోగావకాశాన్ని కల్పిస్తుంది. ఈ తరుణంలో విశేష ప్రతిభ చూపిన వారికి ముందుగానే ఉద్యోగావకాశం దొరుకుతుంది. ఇందులో సాఫల్యత సాధించిన వారికి సంస్థ నియమనిబంధనల మేరకు జీత భత్యాలు ఉంటాయి.

పరీక్ష కేంద్రాలు: తెలుగు రాష్ట్రాల్లోని అన్ని 'వార్త' పత్రిక కేంద్రాలలో..

అంగీకార పత్రం: ఈ ఏడాది కాలపు శిక్షణ, ప్రొబేషన్ పీరియడ్ కాలంలో శిక్షణ పొందిన వారు మా వద్ద విధిగా కనీసం రెండు సంవత్సరాల పాటు పని చేయుటకు సిద్ధపడుతూ ఒక అంగీకార పత్రాన్ని ఇవ్వాల్సి వుంటుంది.

అర్హత: ఏదేని డిగ్రీ చదివిన వారు
వయసు: 30 సంవత్సరాలలోపు
దరఖాస్తు చేయుటకు చివరి తేదీ: 30-9-2024
ప్రవేశ పరీక్ష: 05-10-2024
కోర్స్ ప్రారంభం: 21-10-2024
శిక్షణ కేంద్రాలు: హైదరాబాద్, విజయవాడ
దరఖాస్తులను hrd@vaartha.com కి పంపాలి.

వార్త జర్నలిజం కళాశాల
వార్త కాంపౌండ్, డోర్.నం.396,
డిబిఆర్ మిల్స్ రోడ్
లోయర్ ట్యాంక్‌బండ్,
హైదరాబాద్-500086- తెలంగాణ

## 2029వరకు ఎటువంటి అభివృద్ధి చేయబోతోందో నివేదికనివ్వాలి : మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్ర



**విజయవాడ కార్పొరేషన్,సెప్టెంబరు 20,ప్రభాత వార్త** 2024 నుండి 2029 వరకు ఎటువంటి అభివృద్ధిని విజయవాడ నగరపాలక సంస్థ చేయబోతోంది అన్న అంశాల గురించి ప్రణాళికను సిద్ధం చేసి వాటి కార్యాచరణను చూపిస్తూ అన్ని శాఖాధిపతులు వారి వారి శాఖల నుండి ఒక నివేదికను సమర్పించాలని మున్సిపల్ కమీషనర్ ధ్యానచంద్ర ఆదేశించారు. శుక్రవారం ప్రధాన కార్యాలయం లోని కమాండ్ కంట్రోల్ రూంలో విజన్-2047పై అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం చంద్రబాబు నాయుడి ఆశయాల మేరకు ఆంధ్రప్రదేశ్ స్వర్ణాంధ్రప్రదేశ్‌గా మారాలంటే నగరపాలక సంస్థ అహర్నిశలు శ్రమిస్తూ అభివృద్ధి దిశగా అడుగులు వేయాలన్నారు. ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన వికసిత్ భారత్‌లో భాగంగా సిఎం చంద్రబాబు ప్రవేశపెట్టిన సంపూర్ణ ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా 2047సంవత్సరం నాటికి విజయవాడ నగరపాలక సంస్థ ఎలా ఉండబోతోంది ఎలా ఉండాలనే దానికి ప్రణాళిక కార్యాచరణ గురించి అధికారులతో చర్చించారు.

# ఇచ్చిన ప్రతి హామీ అమలు

**- బంగారుపాళ్యం నుండి దండయాత్రగా మారిన యువగళం పాదయాత్ర - పూతలపట్టు నియోజకవర్గాన్ని గుండెల్లో పెట్టి చూసుకుంటా - తిరుమల-తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడుతాం - ఎన్.కోటూరు ప్రజా వేదిక సమావేశంలో మంత్రి నారా లోకేష్**



బంగారుపాళ్యం ఎన్.కోటూరులో ప్రజావేదిక కార్యక్రమంలో ప్రజలకు ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి నారా లోకేష్

**చిత్తూరు, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త:** ప్రజలు గత ఎన్నికల్లో తమపై నమ్మకం పెట్టి 164 అసెంబ్లీ స్థానాలు గెలిపించారని, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి ఒక్క హామీ అమలు చేస్తామని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్స్ శాఖ మంత్రి నారా లోకేష్ అన్నారు. చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాళ్యం మండలం ఎన్.కోటూరు గ్రామంలో శుక్రవారం మంత్రి నారా లోకేష్ ప్రజా వేదిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మంత్రి రామ్‌ప్రసాద్‌రెడ్డి, ఎంపీ దగ్గుమళ్ల ప్రసాదరావు, పూతలపట్టు ఎమ్మెల్యే డాక్టర్ కలికిరి మురళీమోహన్, కలెక్టర్ సుమిత్‌కుమార్, జాయింట్ కలెక్టర్ విద్యాధరి, ఎస్పీ మణికంఠ చందోలు, పలమనేరు ఎమ్మెల్యే ఎన్.అమరనాథరెడ్డి, నగిరి ఎమ్మెల్యే గాలి భానుప్రకాష్, చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తినాని, పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధులు ప్రజలను దూరంగా పెట్టారని, ప్రస్తుతం ముఖ్యమంత్రి నుండి సర్పంచ్ వరకు ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలను తెలుసుకుని పరిష్కరించి ఈ ప్రభుత్వం మంచి ప్రభుత్వం అనే భావన ప్రజల్లో వచ్చేలా పని చేస్తుందన్నారు. ఎన్నికల ముందు కుప్పం నుండి తాను ప్రారంభించిన యువగళం పాదయాత్ర బంగారుపాళ్యం నుండి దండయాత్రగా మారి తనను విశాఖపట్నం వరకు నడిపించిందన్నారు. తాను పాదయాత్ర చేస్తుంటే అప్పటి సిఎం వైఎస్ జగన్ జిఓనెం.1 తీసుకువచ్చి అడుగడుగునా అడ్డుకున్నారని, రోడ్లపై సమావేశాలు పెట్టవద్దంటూ జిఓలు జారీ చేశారని, మాట్లాడటానికి సిద్ధమైతే స్టూల్, మైక్ లాక్కొని కోర్టులో పెట్టార న్నారు. యువగళం పాద యాత్రలో ప్రజా సమస్య లను తెలుసుకుని పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో చర్చించి సూపర్ సిక్స్ మేనిఫెస్టోను సిద్ధం చేయడం జరిగిందన్నారు. పూతల పట్టు నియోజకకవర్గం బంగారు పాళ్యంను తన గుండెల్లో పెట్టుకుని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే బాధ్యత తాను తీసుకుంటున్నట్లు మంత్రి నారా లోకేష్ ప్రకటించారు. యువగళం పాదయాత్రలో ప్రతి వంద కిమీలకు ప్రజల సమస్యల పరిష్కారానికి హామీలు ఇవ్వడం జరిగిందని, ప్రజల కోరిక మేరకు బంగారుపాళ్యంలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందని, ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో 3 కోట్ల రూపాయల ఖర్చుతో 5 పడకలతో డయాలసిస్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రాష్ట్రంను ఐదేళ్ళ పాటు పాలించిన ఫేక్ జగన్ వ్యవస్థలను నాశనం చేశారని ఆరోపించారు. ప్రకాశం బ్యారేజీలో పడవలు వదలి లంక గ్రామాలను ముంచాలని ప్రయత్నించారని, సొంత బాబాయిని హత్య చేసి నిందను చంద్రబాబునాయుడుపై వేశారని, పింక్ డైమండ్ పేరుతో తమపై దుష్ప్రచారం చేశారన్నారు. ప్రస్తుతం తిరుమల-తిరుపతి దేవస్థానంలో పవిత్రమైన ప్రసాదం లడ్డూలో నాణ్యత లేకుండా చేశారని ఆరోపించారు. అలాగే నిత్యన్నదానం నాసిరకం చేశారన్నారు.

# తిరుమల సమాచారం

## తెలుగుప్రజలు సంతోషంగా ఉండాలి





**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** తెలుగుప్రజలు దేవదేవుడి ఆశీస్సులతో సంతోషంగా ఉండాలని ప్రజాప్రతినిధులు కోరారు. ఆలూరు ఎమ్మెల్యే విరూపాక్ష, తెలంగాణా ఎమ్మెల్యే యాదయ్య శుక్రవారం ఉదయం తిరుమల ఆలయంలోనికి చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు. తిరుమల ఆలయంలో లడ్డూల తయారీలో ఇలా కల్తీ వాడటం మహాపాపమన్నారు.

## 27న దేవర చిత్రం విడుదల విజయవంతం కావాలని వేడుకున్నా

**- సినీదర్శకుడు కొరటాల శివ**



**తిరుమల,సెప్టెంబర్ 20ప్రభాతవార్తప్రతినిధి:** అద్భుతంగా తెలుగుప్రేక్షకులు మెచ్చేలా, ఆకట్టుకునేలా నిర్మితమైన దేవర చిత్రం ఈనెల 27న విడుదల కానుందని చిత్రదర్శకుడు కొరటాల శివ తెలిపారు. 27న చిత్రం విడుదల కానున్న సందర్భంగా ముందుగానే ఏడుకొండల వేంకటేశ్వరస్వామిని దర్శించుకుని ఆశీస్సులందుకున్నానన్నారు. ఈ చిత్రం అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకుని నిర్మించడం జరిగిందన్నారు. శుక్రవారం ఉదయం కుటుంబంతో కలిసి ఆయన ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు రంగనాయకుల మండపంలో వేదాశీర్వచనం చేసి స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.



## పచ్చదనం, పరిశుభ్రత పాటించాలి

**- డిఆర్ఎం విజయకుమార్..**

**గుంతకల్లు రైల్వే, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త** ఆయురారోగ్యాలతో ఆరోగ్యంగా ప్రతి ఒక్కరు ఉండాలంటే నివసించే పరిసరాల్లో పచ్చదనం పరిశుభ్రతలను సమతుల్యంగా ఉంచుకోవలసిన బాధ్యతా ప్రతిఒక్కరిపై ఉందని డిఆర్ఎం ఎం.విజయకుమార్ అన్నారు. స్వచ్ఛత పక్షోత్సవంలో భాగంగా శుక్రవారం స్థానిక డీజిల్ షెడ్ రోడ్డులోని అంబేద్కర్ పార్కు వద్ద జరిగిన కార్యక్రమంలో అదనపు డిఆర్ఎం సుధాకర్, చీఫ్ మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, పర్యావరణం, గృహ సంరక్ష అధికారి మణికుమార్, రామకృష్ణ, మంగాచార్యులు తదితరులతో కలిసి శ్రమదానం, మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిషత్ తరాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ పరిశుభ్రతను పాటించడంతోపాటు, మొక్కలను సురక్షించేందుకునేందుకు తమ వంతు కర్తవ్యాన్ని నిర్వర్తించినప్పుడే ప్రశాంత జీవనం సుస్థిరాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో ఆయా విభాగాలకు చెందిన సంబంధిత ఉన్నతాధికారులు మురళీకృష్ణ, శ్రీనివాస్, మనోజ్, శ్రావణ్‌కుమార్, వీరయ్య, సుదర్శన్‌రెడ్డి, యల్లయ్య, జయశంకర్‌చౌహాన్, రామిరెడ్డి, డాక్టర్ మధుసూధన్‌కుమార్, కాప్రీల్ అరోరా, నందగోపాల్, సీనియర్ సబార్డినేట్లు నీలకంఠారెడ్డి, ప్రవీణ్, హరిక్రిష్ణ, ప్రకాష్, గీతాంజలి అధిక సంఖ్యలో రైల్వే సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో రైతు ఖాతాకు సొమ్ము

**- రాష్ట్ర ఆహార, పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్**

**- అక్టోబరు 1 నుండి ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లు - ధాన్యం అమ్మకం,మిల్లుల ఎంపికలో రైతుకు స్వేచ్ఛ**



నాదెండ్ల మనోహర్

**విజయవాడ,సెప్టెంబరు 20,ప్రభాతవార్తప్రతినిధి:** రైతు నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోపు వారి ఖాతాలకు సొమ్ము జమ చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేస్తోందని రాష్ట్ర ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. అందు కోసం పూర్తి స్థాయిలో సాంకేతిక సహకారం తీసుకుంటున్నామని తెలిపారు. రైతు పండించిన ప్రతి గింజా కొనుగోలు చేసే విధంగా కూటమి ప్రభుత్వం ప్రణాళికాలను సిద్ధం చేసిందని, ధాన్యం అమ్మకం నుండి మిల్లు ఎంపిక చేసుకునే వరకు రైతుకి పూర్తి స్వేచ్ఛ ఇచ్చే విధంగా ఈ ప్రణాళికలు ఉండబోతున్నాయని తెలిపారు. సిఎం చంద్రబాబునాయుడు నాయకత్వంలో,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సూచనలతో రైతుకి భరోసి ఇచ్చే విధంగా కూటమి ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందని తెలిపారు. ఐదేళ్ళ పాలన గురించి ఒక్క రోజు కూడ గర్వంగా చెప్పుకోలేని జగన్మోహనరెడ్డి ఇప్పుడు అద్భుతం చేశామని మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. నిజాయితీ ఉంటే రైతులకు రబీ ధాన్యం బకాయిలు ఎందుకు చెల్లించకుంటా వెళ్ళిపోయారో చెప్పాలన్నారు. కూటమి ప్రభుత్వం అభినుసరించాల్సిన విధివిధానాలపై వర్క్‌షాపును నిర్వహించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రతి రైతును ఆదుకునే విధంగా రైతు కష్టపడి పండించిన ప్రతి గింజకు భరోసా ఇచ్చే విధంగా అక్టోబర్ 1వ తేదీ నుండి ధాన్యం కొనుగోలు ప్రక్రియ ప్రారంభించబోతున్నాం. అందుకు సన్నద్ధంగా పది జిల్లాలకు చెందిన జాయింట్ కలెక్టర్లు,పౌరసరఫరాల శాఖ,మార్కెటింగ్,కో ఆపరేటివ్,వ్యవసాయ శాఖల అధికారులతో వర్క్‌షాపు ఏర్పాటు చేశాం.రాష్ట్రవ్యాప్తంగా మూడు ప్రాంతాల్లో ఈ వర్క్‌షాపులు నిర్వహిస్తాం.సుమారు 37 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నాం. క్షేత్ర స్థాయిలో ప్రతి రైతుకీ గౌరవం ఇచ్చే విధంగా ఽనుగోళ్ళ ప్రక్రియలో ఎలాంటి ఇబ్బందులు లేకండా సాంకేతికను ఉపయోగించి ముందుకు వెళ్ళే విధంగా ప్రణాళికలు రూపొందిస్తున్నాం. కొనుగోళ్ళు పారదర్శకంగా,ఎలాంటి పొరపాట్లు లేకండా చర్యలు తీసుకోవాలని అధికారులకు స్పష్టం చేశాం. రైతు సహాయక కేంద్రాల సిబ్బంది,ధాన్యం కొనుగోలు కేంద్రాల సిబ్బందితో పాటు క్షేత్రస్థాయిలో రవాణాకి ఇబ్బందులు లేకుండా పెద్ద సంఖ్యలో లారీలు సిద్ధం చేస్తున్నాం. జిపిఎస్‌కి అనుసంధానం చేసి ప్రతి బస్తా ట్రాన్స్‌పోర్టు డేటా తెకలుసుకొనే విధంగా ఏర్పాటు చేశాం.పూర్తి స్థాయిలో సంచులు సిద్ధం చేస్తున్నాం. ముఖ్యమంత్రి చంద్రబాబు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌లు ఇచ్చిన మాట మేరకు రైతు ధాన్యం మిల్లరుకు అప్పగించిన 48 గంటల్లోపు వారి బ్యాంకు ఖాతాలకు డబ్బు చెల్లించేందుకు సిద్ధమవుతున్నాం.

## బకాసురుని సాగనంపి రాష్ట్రాన్ని కాపాడారు

**- ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు**

**నాగులుప్పలపాడు, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భూ బకాసురుని భారీ నుండి కాపాడిన ఘనత మీకే దక్కిందని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు రాష్ట్ర ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో సంతనూతలపాడు నియోజకవర్గంలోని నాగులుప్పలపాడు మండలంలో గల మద్దిరాలపాడు గ్రామంలో ఏర్పాటు చేసిన మన ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపట్టారు. తొలుత చదలవాడ గ్రామంలోని సాయి విష్ణు విలాస్‌లో హెలిప్యాడ్ వచ్చి అక్కడి నుండి రోడ్డు మార్గంలో మద్దిరాలపాడు గ్రామంలోని ఒక బీసీ కుటుంబాలతో పాటు ఓసీ కుటుంబాలను పరామర్శించారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన ప్రసన్నాంజనేయస్వామి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ అధ్యక్షత వహించారు. తెలుగుదేశం ప్రభుత్వంలో ఏ కార్యక్రమం ప్రారంభించిన సంతనూతలపాడు నియోజకవర్గంలో దిగ్విజయంగా పూర్తవుతుందని తెలుగుదేశం పార్టీకి అఖండ మెజార్టీ సాధించిపెడుతుందని ఎమ్మెల్యే విజయ్‌కుమార్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడికి తెలిపారు. అనంతరం గ్రామంలోని యువకులతో తెలుగుదేశం పార్టీ వంద రోజులు పరిపాలన తీరుపై అడిగి తెలుసుకున్నారు. ఒక పెన్షనర్ తోటి ప్రస్తుత విధానం ఎలా ఉందని తెలుసుకున్నారు. అలానే మద్దిరాలపాడు గ్రామంలో వసతులు గురించి గ్రామస్తులను అడిగి వివరాలు రాబట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టైటిలింగ్ యాక్ట్ ద్వారా భూదానికి పాల్పడ్డారని ఆ విధానం అమల్లో ఉంటే తాతలు తండ్రులు ఆస్తులు కూడా వైసీపీ నేతలు స్వాహ అయ్యాయని అందుకే టైటిల్ మ్యాటర్ ఒక సంతకంతో తొలగించామని అందరికి పట్టాదారు పాస్ బుక్కులు త్వరలో రాజముద్రలతో అందిస్తామని తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ఇసుక ఉచితంగా అందిస్తున్నామని ప్రధానంగా గుండ్లకమ్మ తదితర ప్రధాన కాలువల నుండి చెరువుల నుండి తీర ప్రాంతాల నుండి ఇసుకను తరలించుకోవచ్చని ఇసుకను పోలీసులు కానీ, ఇతర అధికారులు ఎవరు ఆపడానికి లేదని కలెక్టర్ తమీమ్ అన్సారియాకు ఆదేశాలు ఇస్తున్నట్లు తెలిపారు. ఉచిత ఇసుకతోనే ఉపాధి కలుగుతుందని మిస్ కాల్ అడ్డుకోవడం ఏ అధికారి అయిన చేస్తే తమకు ఫిర్యాదు అందించాలన్నారు. వివిధ దేశాల్లో సంతతి తగ్గిపోతుంది అని మన రాష్ట్రంలో మన దేశంలో సంతాన ఉత్పత్తి పెంచేందుకు అక్కమ్మ చెల్లెలు సోదరులు తోడ్పాటు అందించి రాష్ట్ర అభివృద్ధిలో తోడ్పడాలని పిలుపునిచ్చారు. పురుషులు, మహిళలతో పనులు చేయించకుండా వారి బాధ్యత చేపట్టినప్పుడు అధిక సంతాన ఉత్పత్తికి మహిళలు తోడ్పాటు అందిస్తారని సభలో నవ్వులు కురిపించారు.

## విజయవాడలో బిఐఎస్ సర్టిఫైడ్ ఉత్పత్తుల ఎక్స్‌పో

**విజయవాడ, సెప్టెంబర్ 20, ప్రభాత'వార్త' :** విజయవాడ బ్రాంచ్ కార్యాలయంలో ప్రపంచ ప్రమాణాల దినోత్సవం సందర్భంగాశుక్రవారం బిఐఎస్ స్టాండర్డ్ క్లబ్ పాఠశాల విద్యార్థుల కోసం సర్టిఫైడ్‌ఉత్పత్తుల ఎక్స్‌పోను బిఐఎస్ సీనియర్ డైరెక్టర్ మరియు హెడ్ ఎంఎజె వినోద్ ప్రారంభించారు. ఎక్స్‌పో స్టాల్లో 50 పైగా ఐఎస్ఐ మార్క్, బిఐఎస్ సిఆర్ఎస్ మార్క్ వున్న ఉత్పత్తులను విద్యార్థులకు ప్రదర్శించారు. స్టాండర్డ్ క్లబ్ పాఠశాలలనుండి సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొన్నారు. బిఐఎస్ సీనియర్ డిప్యూటి డైరెక్టర్ వివేక్ వర్ధన్‌రెడ్డి పూర్తి వివరాలను అధ్యాపకులు విద్యార్థులకు వివరించారు. ఈ సందర్భంగా క్విజ్, డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు, స్వచ్ఛతా ప్రతిజ్ఞ నిర్వహించారు. కార్యక్రమంలో బిఐఎస్‌కు చెందిన భావన్నారాయణ, కృష్ణవీర్ తదితర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



ఎక్స్‌పోను ప్రారంభిస్తున్న సీనియర్ డైరెక్టర్ ఎంఎజె వినోద్

# డైవర్షన్ రాజకీయాల్లో చంద్రబాబు దిట్ట

**- సూపర్ సిక్స్ హామీల ఊసే ఎత్తని చంద్రబాబు - తల్లికి వందనం లేదు.. కానీ నాన్నకు ఇంధనం రెడీ - అవినీతిపై సాక్షాత్తు అధికార పార్టీ ప్రజా ప్రతినిధులే రోడ్డెక్కుతున్నారు**

**- వైఎస్సార్సీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజం**




**అనంతపురం, సెప్టెంబర్ 20 ప్రభాతవార్త బ్యూరో** టిడిపి అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు డైవర్షన్ రాజకీయాల్లో దిట్ట అని, టిటిడి లడ్డు, వరదలు ఏదో ఒకటి చెప్పి గ్లోబల్ ప్రచారం చేస్తున్నారని, ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయలేని దుస్థితిలో ఉన్నారని, ఇది మోసకారి కూటమి ప్రభుత్వం అంటూ వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి ధ్వజమెత్తారు. తల్లికి వందనం లేదు గానీ నాన్నకు ఇందనం రెడీ అనే రీతిలో చంద్రబాబు ప్రభుత్వం ముందుకెళ్తోందని, 99 రూపాయలకే క్వార్టర్ మద్యాన్ని ఇస్తా ఉంటున్నారని ఈ విషయాన్ని రాష్ట్ర కూటమి ప్రజా ప్రతినిధులు మహిళల వద్దకు వెళ్లి ధైర్యంగా చెబుతారా అని ఆయన సవాల్ విసిరారు. వంద రోజుల కూటమి ప్రభుత్వ పాలనలో అభివృద్ధి ఆరు అడుగులు వెనక్కు వెళితే.. అవినీతి మూడు అడుగులు ముందుకొచ్చిందని విమర్శించారు. వైసీపీ జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో అనంత మాట్లా డుతూ.. కూటమి ప్రభుత్వ 100 రోజులపాలనా వైఫల్యాలను ఎండగట్టారు. ఆయన ఏమన్నారంటే కొత్త ప్రభుత్వానికి ఐదారు నెలలు సమయం ఇవ్వాలని అనుకున్నాం.. కానీ 100 రోజులుగా ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను వివరించాలనే బయటకు వచ్చి మాట్లాడుతున్నా మన్నారు. జర్మనీ నియంత హిట్లర్ వద్ద గ్లోబెల్స్ అని మంత్రి ఉండేవాడు. అపద్దాలను నిజాలుగా, నిజాలను అపద్దాలుగా ప్రచారం చేసేవాడు. ఈ రోజు గ్లోబెల్స్‌కు మించి పోయేలా కూటమి ప్రభుత్వం తీరు ఉందన్నారు. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చే నాటికి రాష్ట్ర ఖజానాలో కేవలం రూ.100 కోట్లు మాత్రమే ఉంది. అయినా ఆ రోజు మేం రూ.2.27 లక్షల కోట్లతో బడ్జెట్ ప్రవేశ పెట్టి సంక్షేమ పథకాలకు కేటాయింపులు చేశామన్నారు. ఈ రోజు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చే నాటికి ఖజానాలో రూ.7వేల కోట్లుఉంది. అయినా ఈ ప్రభుత్వం పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టలేకపోయింది. బహుశా దేశచరిత్రలో పూర్తి స్థాయి బడ్జెట్ పెట్టకుండా ఉన్న ప్రభుత్వం ఇది మాత్రమే అని ఆయన విమర్శించారు.చంద్రబాబు ఇచ్చిన హామీకు బడ్జెట్‌లో కేటాయింపులు చేయాల్సి వస్తుందన్న కారణంతోనే పూర్తి బడ్జెట్ పెట్టలేదు. ఈ రోజు ఇది మంచి ప్రభుత్వం పేరుతో కార్యక్రమాలు చేస్తున్నారు. అసలు ఏం చేశారని ఈ ప్రభుత్వం మంచిది..? ఖరీఫ్ సీజన్ 10 రోజుల్లో ముగుస్తుంది. ఈ ఏడాది రైతులు అప్పు చేసి పంట సాగు చేసుకునే పరిస్థితి వచ్చింది. గతంలో వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన ఏడు నెలల్లోనే రైతులకు పెట్టుబడి సాయం అందించాం.. కానీ ఈ రోజు రూ.20వేలు ఇస్తా మని చెప్పిన చంద్రబాబు అసలు పట్టించుకోలేదు. ఏరుదాటే వరకు ఓడ మల్లప్ప.. ఏడు దాటాక బోడి మల్లప్ప

## ఆత్మాభిమానాన్ని కాపాడుకోడానికే రాజీనామా చేస్తున్నా

**మాజీ ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను**

**ఉదయభానుతోపాటు 13 మంది మున్సిపల్ కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు పార్టీకి రాజీనామా**



వైఎస్సార్సీ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తున్న సామినేని ఉదయభాను.

**జగ్గయ్యపేట, సెప్టెంబర్ 20, ప్రభాతవార్త :** విలువలు, విశ్వసనీయతలేని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో కొనసాగలేను, ఆత్మాభిమానాన్ని కాపాడుకోడానికే పార్టీకి రాజీనామ చేస్తున్నానని మాజీప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను ప్రకటించారు. ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని శుభమస్తు సమావేశ మందిరంలో శుక్రవారం ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో ఆయన కుండ బద్దలు కొట్టినట్లు తన వైఖరిని, ఇంతకాలంగా తన మనసులో గూడుకట్టుకున్న విచారాలు, భరించిన సహనం, అవమానాల నుండి విముక్తి చెందారు. తాను ఎందుకు రాజీనామా చేస్తున్నానో తెలియజేస్తూ వైఎస్ జగన్మోహనరెడ్డికి రాజీనామ పత్రంలో లేఖ రాశారు. సభలో ఉదయభానుతోపాటు ఇరువురు మున్సిపల్ వైస్‌చైర్మన్లతోపాటు 13 మంది కౌన్సిలర్లు, ముగ్గురు కో-ఆప్షన్ సభ్యులు కూడా వైఎస్ఆర్‌సిపికి రాజీనామా చేస్తూ ఉదయభాన ుతోనే తమ ప్రయాణం కొనసాగుతుందని స్పష్టం చేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్‌లో విలువలు, విశ్వసనీయత అడుగంటి పోయిందని, ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఇంకా ఆపార్టీలో కొనసాగటం ఇష్టంలేక పార్టీకి రాజీనామా చేస్తున్నానని కార్యకర్తల హర్షధ్వానాల నడుమ ఉదయభాను ప్రకటించారు. రాజీనామ లేఖ సారాంశాన్ని సభలో ఆయనే స్వయంగా చదివి వినిపించారు. తనకు రాజకీయ భిక్ష పెట్టిన గురుతుల్యులు డాక్టర్ వైఎస్ఆర్ అని ఆయన అడుగుజాడల్లో నడుస్తూ ప్రజలకు ఎన్నో రకాల సేవలు అందించానని అన్నారు. వైఎస్ఆర్ మరణం తనను తీవ్రంగా కలచివేసిందని, తర్వాత ఆయన కుమారుడు జగన్మోహనరెడ్డి స్థాపించిన వైఎస్ఆర్‌సిపిలో చేరానన్నారు. పార్టీలో అత్యంత సీనియర్ అయిన తనకు తగిన ప్రాధాన్యత ఇవ్వలేదని విచారం వ్యక్తంచేశారు. సిఎంను కలవాలంటే గతంలో నేరుగా వెళ్ళేవాడినని జగన్ సిఎం అయిన తర్వాత రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితులు వచ్చాయన్నారు. జగన్మోహనరెడ్డి చుట్టూ కోటరి ఏర్పడిందని, పార్టీ పెట్టినప్పుడు, ఓదార్పు యాత్రలప్పుడు, ప్రభుత్వం ఏర్పడిన తర్వాత లేని కోటరీ ఇప్పుడు ఏర్పడిందన్నారు. 22వ తేదీన జనసేన అధినేత, పవన్ కళ్యాణ్ సమక్షంలో జనసేన పార్టీలో చేరనున్నట్లు చెప్పారు.

## తిరుపతి లడ్డు తయారీలో వినియోగించే నెయ్యి కల్తీపై సుప్రీం కోర్టు సుమోటుగా కేసు నమోదు చేయాలి

**- సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ**



**విజయవాడ,సెప్టెంబరు20, ప్రభాత వార్తప్రతినిధి:** జగన్ ప్రభుత్వ హయంలో టీటీడీలో పలు అక్రమాలు చోటు చేసుకోవాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) జాతీయ కార్యదర్శి డాక్టర్ కంకణాల నారాయణ ఆరోపించారు.ఆయన శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ టీటీడీలో శ్రీవారి ప్రసాదం నెయ్యి కల్తీ విషయంపై సుప్రీం కోర్టు సుమోటోగా కేసు నమోదు చేయాలన్నారు.టీటీడీ ప్రసాదం కల్తీ అంశం అంతర్జాతీయంగా భక్తుల మనోభావాలను దెబ్బతీసిందన్నారు.నెయ్యిలో కల్తీ వ్యవహారం దుర్మార్గమైందన్నారు.టీటీడీ ఈవోగా పనిచేసిన ధర్మారెడ్డి పరమ దుర్మార్గుడన్నారు.ఎన్నో అక్రమాలు చేసాడన్నారు.అతను ఐఏఎస్ అధికారిగా కాకుండా గత ప్రభుత్వంలో బంటు లాగా వ్యవహరించాడన్నారు.పార్టీ నేతగా మారి పనిచేసాడన్నారు.తిరుమల వ్యవహారంలో రాజకీయాలు మంచిది కాదన్నారు.

నెయ్యి కల్తీతో టీటీడీలో అక్రమాలపై చర్య అవసరమన్నారు .నెయ్యి ఎక్కడ పడితే అక్కడ కొంటే పలు సమస్యలు తలెత్తుతాయన్నారు.

# తెలంగాణ పర్యాటకాభివృద్ధికి సహకరించండి

## స్పెయిన్ రాయబారిని కోరిన మంత్రి జూపల్లి కృష్ణారావు



**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** తెలంగాణ పర్యాటక రంగాన్ని ప్రోత్సహించడానికి సహకరించాలని స్పెయిన్ రాయబారి హువన్ ఆంతోనియో మార్పో పుజోల్‌ను రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు కోరారు. శుక్రవారం డా.బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో మంత్రి జూపల్లిని హువన్ ఆంతోనియో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇరు ప్రాంతాల పర్యాటక రంగ అభివృద్ధిపై చర్చించారు. సీఎం రేవంత్ రెడ్డి ఆలోచనల మేరకు ఘనమైన తెలంగాణ సంస్కృతి, చరిత్ర, వారసత్వం కేంద్రంగా పర్యాటకాన్ని మరింత అభివృద్ధి చేసేందుకు ప్రపంచ స్థాయి మౌలిక వసతుల కల్పన లక్ష్యంగా ముందుకు వెళుతున్నట్లు మంత్రి జూపల్లి ఈ సందర్భంగా పుజోల్‌కు వివరించారు. ప్రపంచ దేశాల సంస్కృతి, సంప్రదాయాల మార్పిడికి పర్యాటక రంగం వారధిగా నిలుస్తుందన్నారు. రాష్ట్ర పర్యాటకాన్ని ప్రోత్సహించడంతో పాటు వారసత్వాన్ని కాపాడుకునేందుకు వివిధ దేశాలతో కలిపి థీమ్ ఆధారిత సర్క్యూట్‌లపై దృష్టి పెట్టనున్నట్లు వెల్లడించారు. తెలంగాణ పర్యాటకరంగాన్ని ప్రోత్సహించడానికి స్పెయిన్ సహకారం అందించాలనీ, పుజోల్‌ను కోరారు. ఇరు ప్రాంతాల పర్యాటకులను ఆకట్టుకునేలా పరస్పర సహకారంతో ముందుకు వెళ్దామన్నారు. రాష్ట్రంలో కొత్తగా నిర్మించబోయే ఫోర్త్ సిటీతో విదేశీ పర్యాటకులను మరింత ఆకర్శించే అవకాశం ఉందని ఆశాభావం వ్యక్తం చేశారు. జీవ వైవిధ్యం ప్రకృతితో అనుసంధానమైన జీవన విధానం వంటివి భారతదేశంలో పర్యాటకాభివృద్ధికి సానుకూలమైన అంశాలని స్పెయిన్ రాయబారి హువన్ ఆంతోనియో అన్నా రు. పర్యాటకరంగ అభివృద్ధికి తమవంతు సహకారాన్ని అందిస్తామని ఆయన తెలిపారు. పర్యాటకులకు స్వర్గధామమైన స్పెయిన్‌ను సందర్శించాని మంత్రి జూపల్లిని కోరారు. ఈ సమావేశంలో పర్యాటక అభివృద్ధి సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ప్రకాశ్‌రెడ్డి పాల్గొన్నారు.

## నేడు సీతారాం ఏచూరి సంస్మరణ సభ

### హాజరుకానున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### రవీంద్రభారతిలో సభ నిర్వహించనున్న సిపిఎం

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు (సీపీఐఎం) జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి సంస్మ రణ సభను నేడు(శనివారం) హైదరాబాద్‌లో నిర్వహించనున్నట్టు సీపీఎం తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సంస్మరణ సభకి రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డి హాజరు కానున్నారు. సంస్మరణ సభను మొదటి సుందరయ్య విజ్ఞానకేంద్రంలో నిర్వహించాలని సీపీఎం నిర్ణయించినప్పటికీ.. సభకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హాజరవుతున్న నేపథ్యంలో భద్రతా కారణాలరీత్యా రవీంద్ర భారతికి మార్చారు. నేడు(శనివారం) ఉదయం 11 గంటల నుంచి సభను నిర్వహించనున్నట్టు తమ్మినేని తెలిపారు. సీపీఐఎం జాతీయ ప్రధాన కార్యదర్శిగా ఉన్న సీతారాం ఏచూరి ఊపిరితిత్తుల ఇన్ఫెక్షన్‌కి చికిత్స పొందుతూ ఈ నెల 12న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో నేడు ఏచూరి సంస్మరణ సభను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీతారాం ఏచూరి మరణం జాతీయ, అంతర్జాతీయ కమ్యూనిస్టు ఉద్యమాలకి, ప్రత్యేకంగా రెండు తెలుగు రాష్ట్రాలకు తీరని లోటన్నారు. ఈ నేపథ్యంలో ఏచూరి సంస్మరణ సభను నిర్వహించనున్నట్టు తెలిపారు. సంస్మరణ సభలో సీపీఎం పొలిట్‌బ్యూరో సభ్యులు బీవీ రాఘవులుతోపాటు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీ రామారావు, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, టీపీసీసీ అధ్యక్షుడు బి మహేష్‌కుమార్‌గౌడ్, తెలంగాణ జనసమితి రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ ఎం కోదండరామ్‌తోపాటు ఇతర వామపక్ష పార్టీల నేతలు పాల్గొంటారని తెలిపారు.

## మంత్రి దామోదర రాజనర్సింహ చొరవతో సమ్మె విరమించిన ఆరోగ్యమిత్రలు

### వేతనం రూ.19,500కు పెంచాలని నిర్ణయం

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ్మ చొరవతో గత పదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న ఆరోగ్య మిత్రల ప్రధాన డిమాండ్ అయిన క్యాడర్ మార్పును అంగీకరిస్తూ వేతనాన్ని రూ.15,600 నుంచి రూ.19,500 కు పెంచుతూ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈమేరకు ఆరోగ్య మిత్రలు శుక్రవారం లేఖ విడుదల చేశారు. ప్రభుత్వం సానుకూలంగా తీసుకున్న నిర్ణయాన్ని ఆరోగ్య మిత్రలు స్వాగతించారు. యధావిధిగా ఆరోగ్యశ్రీ సేవల విధులలో పాల్గొంటున్నట్లుగా ఆరోగ్య మిత్రలు ప్రకటించారు. సుదీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న తమ సమ స్యను పరిష్కరించినందుకు ఈ సందర్భంగా మంత్రి దామోదర రాజనర్సింహకు కృతజ్ఞతలు తెలిపారు. మిగిలిన డిమాండ్లయిన ముఖ్యంగా ట్రస్టు ఉద్యోగులుగా గుర్తించాలనీ, 8 గంటల పనిదినం అమలు, చనిపోయిన ఉద్యోగ కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా, ఎఫ్ఆర్ఎస్ సమస్య, హెల్త్ కార్డులు తదితర డిమాండ్లపై కూడా సానుకూలంగా స్పందించి తరువాత చర్చించి పరిష్కరించుకుందామని చెప్పారు.

## హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ పట్టివేత

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్‌ను పట్టుకున్నారు. మియాపూర్, కోఠిలో స్టెరాయిడ్స్‌ను పక్కా సమాచారంతో డ్రగ్ కంట్రోల్ అధికారులు పట్టుకున్నారు. ఈ స్టెరాయిడ్స్‌ను సిక్స్ ప్యాక్ కోసం యువత భారీ స్థాయిలో జిమ్‌లలో వినియోగిస్తున్నట్లు గుర్తించారు.

## విద్యుత్ ఉత్పత్తికి రూ.33 లక్షల కోట్లు

### 3.78 మిలియన్ల విద్యుత్ అవసరం

### జాతీయ విద్యుత్ ప్రణాళికకు రూపకల్పన

### సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ప్రతిపాదన

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** పెరుగుతున్న విద్యుత్ డిమాండ్‌ను ఎదుర్కొనేందుకు, ఏకీకరణ సవాళ్లను అధిగమించడానికి 2032 నాటికి దేశంలోని విద్యుత్ ఉత్పత్తి రంగానికి 33 లక్షల కోట్ల రూపాయలు అవసరం ఉంటుందని కేంద్రం అంచనా వేసింది. ఇదే సమయంలో 3.78 మిలియన్ల విద్యుత్ ఉత్తి చేయాల్సి ఉంటుంది. ఈ మేరకు దీనికి సంబంధించి సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ (సిఈఏ) తాజాగా 2022-32 కాలానికి గాను ప్రతిష్టాత్మక జాతీయ విద్యుత్ ప్రణాళిక (ఎన్ఇపి)ను రూపొందించింది. ఈ కాలంలో 378,370 మెగావాట్ల సామర్థ్యానికి విద్యుత్ ఉత్పత్తిని పెంచాలని ఈ ప్రణాళికలో స్పష్టం చేసింది. 2022-27 సంవత్సరాల కాలంలో మొత్తం సామర్థ్యం అదనంగా 211,819 మెగావాట్లు ఉంటుందని అంచనా. ఇందులో పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించి 179,939 మెగావాట్లు, అణు విద్యుత్ 6,300 మెగావాట్లు, థర్మల్ (బొగ్గు, గ్యాస్) ప్రాజెక్ట్ ద్వారా 25,580 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి పెంచాలని నిర్ణయించింది. ఇదే సమయంలో 115.48 వేల మంది సాంకేతిక సిబ్బంది, 35.49 వేల మంది నాన్ టెక్నికల్ సిబ్బందతో కలిపి మొత్తం దాదాపు 151 వేల మంది మానవ శక్తి అవసరం అని అంచనా వేయబడింది. జాతీయ విద్యుత్ ప్రణాళిక ప్రకారం 2027-32 సంవత్సరాల కాలాన్ని దృష్టిలో ఉంచుకుని పునరుత్పాదక (259,722 మెగావాట్లు), థర్మల్ 25,480 మెగావాట్లు, అణు (6,600 మెగావాట్లు), జల (9,732 మెగావాట్లు)తో సహా 291,802 మెగావాట్ల సామర్థ్యం కలిగిన విద్యుత్ ఉత్పత్తి అవసరం ఉంటుందని అంచనా వేయబడింది. అలాగే చిన్న జల, గాలి (అన్‌షోర్), ఆఫ్‌షోర్, బయోగ్యాస్, పంపు నిల్వ ప్లాంటు ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేపట్టాలని సూచించింది. వీటన్నింటికీ గాను 33,60,594 కోట్ల రూపాయల చొప్పున నిధులు అవసరం అవుతాయని వెల్లడించింది. విద్యుత్ ఉత్పత్తికి సంబంధించి సమర్థవంతంగా నిర్వహించేందుకు సాంకేతిక, నాన్ టెక్నికల్ సిబ్బంది నియామకంతో పాటు, వారికి శిక్షణ కీలకమని జాతీయ విద్యుత్ ప్రణాళికల సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ స్పష్టం చేసింది. కాగా దేశంలో విద్యుత్ ఉత్పత్తి క్రమేపీ పెరుగుతూ వస్తోంది. విద్యుత్ ఉత్పత్తి స్థాపిత సామర్థ్యం ప్రస్తుతం గరిష్ట డిమాండ్ కంటే రెట్టింపు స్థాయికి చేరుకుంది. దేశ వ్యాప్తంగా మొత్తం స్థాపిత విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యం ప్రస్తుతం 416 గిగావాట్లు కాగా, పీక్ టైమ్‌లో సైతం ఇప్పటి వరకూ గరిష్ట డిమాండ్ 221 గిగావాట్లు మాత్రమే కావడం విశేషం. ఈ నేపథ్యంలో భరత్ పొరుగు దేశాలకు విద్యుత్‌ను ఎగుమతి చేసే స్థాయికి చేరింది. కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ అధికారవర్గాలు వెల్లడించిన సమాచారం ప్రకారం దేశంలో ఇప్పుడు వాస్తవంగా ఇంధన కొరతకు ఆస్కారం లేకుండా ఉత్పత్తి సమర్థ్యం పెరుగుదల చోటు చేసుకుంది. డిమాండ్ కంటే ఉత్పత్తి పెరగడం వల్ల విద్యుత్ మిగులు ఏర్పడింది. దీంతో 2022-23 ఆర్థిక సంవత్సరంలో దేశం నుండి 2.4 బిలియన్ యూనిట్లను ఎగుమతి చేసింది.

## అక్టోబర్ 10 వరకు బిసి గురుకుల వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో అడ్మిషన్లు

### ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ

### బిసి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** రాష్ట్రంలో మహాత్మా జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ వ్యవసాయ మహిళా డిగ్రీ కాలేజీలో మొదటి సంవత్సరంలో అడ్మిషన్ల కోసం దరఖాస్తు గడువును మరోసారి పెంచారు. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను అక్టోబర్ 10 వరకు స్వీకరించనున్నట్టు బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులను ఆగస్టు 12 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించిన విషయం తెలిసిందే. మొదట దరఖాస్తులను ఆగస్టు 31 వరకు స్వీకరించనున్నట్టు ప్రకటించినప్పటికీ.. విద్యార్థినులు, వారి తల్లిదండ్రుల నుంచి విజ్ఞప్తులు రావడంతో బీఎస్సీ (హానర్స్)లో ప్రవేశాలను చేపట్టడానికి ఈ నెల 15 వరకు గడువును పొడిగించారు. బీఎస్సీ (హానర్స్)లో ప్రవేశాల కోసం 2024-25లో ప్రభుత్వం నిర్వహించిన ఈఏపీ సెట్-2024లో అర్హత సాధించిన విద్యార్థినీలు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈఏపీ సెట్-2024లో వచ్చిన ర్యాంక్ ఆధారంగా రిజర్వేషన్ల ప్రకారం అడ్మిషన్లను ఫైనల్ చేయనున్నారు. కరీంనగర్, వనపర్తిలో ఉన్న మహిళా డిగ్రీ కాలేజీల్లో అడ్మిషన్లను చేపడుతున్నట్టు తెలిపారు. దరఖాస్తు చేసుకోవడంలో ఏమైనా సందేహాలు ఉంటే కార్యాలయ పనివేళల్లో 040-233 28266 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని బీసీ గురుకుల సొసైటీ కార్యదర్శి బి సైదులు ఒక ప్రకటనలో స్పష్టం చేశారు.

## మున్నూరుకాపు కార్పొరేషన్ చైర్మన్ నియామకానికి సహకరిస్తా

### మంత్రి కొండా సురేఖ హామీ



**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త** :మున్నూరు కాపు కార్పొరేషన్‌కు చైర్మన్‌ను వెంటనే నియమించాలని తెలంగాణ వెనుకబడిన తరగతుల సాధికారత సంఘం రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖకు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం ఆమె నివాసంలో సంఘం ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మున్నూరు కాపులకు ఇచ్చిన వాగ్దానాలను నెరవేర్చే దిశగా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోవాలని విజ్ఞప్తి చేశారు.

మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య నేతృత్వంలో పలు జిల్లాల ప్రతినిధులు మంత్రి కొండాను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా మాట్లాడుతూ కాపుల సంక్షేమం పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి ఈ విషయాన్ని తీసుకునివెళ్లి త్వరిత కాలంలోనే మున్నూరు కాపు కార్పొరేషన్‌కు చైర్మన్‌ను నియమించేలా చర్యలు చేపట్టడంతో పాటు మున్నూరు కాపుల సంక్షేమంపై చర్చిస్తానని స్పష్టం చేశారు.

మున్నూరు కాపు కార్పొరేషన్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 5 నెలల్లోనే ఏర్పాటు చేసిన విషయాన్ని మంత్రి సురేఖ ఈ సందర్భంగా గుర్తు చేశారు.

**కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన తెలంగాణవాది : మంత్రి కొండా**

స్వర్గీయ కొండా లక్ష్మణ్ బాపూజీ నిజమైన తెలంగాణవాది అని మంత్రి కొండా సురేఖ అన్నారు. శుక్రవారం బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షుడు దాసు సురేష్, కన్వీనర్ లక్ష్మణ్ నేతృత్వంలో మంత్రి కొండా సురేఖను మర్యాద పూర్వకంగా కలిసి ఈనెల శనివారం లక్ష్మణ్ బాపూజీ వర్ధంతి సందర్భంగా ట్యాంక్‌బండ్‌లోని జలదృశ్యంలో నిర్వహించే కార్యక్రమానికి హాజరు కావాలని ఆహ్వానించారు.

## బదలీ చేసిన తహసీల్దార్లను పూర్వస్థానాలకు పంపించండి

### రెవెన్యూ మంత్రి పొంగులేటికి ట్రెసా విజ్ఞప్తి

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త** :ఎన్నికల నిబంధనల ప్రకారం అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహసిల్దార్లు, నాయబ్ తహసీల్దార్లను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేయాలని రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డికి ట్రెసా విజ్ఞప్తి చేసింది. ఈమేరకు శుక్రవారం వివిధ జిల్లాల నుంచి తరలివచ్చిన 150 తహసీల్దార్లు, నాయబ్ తహసీల్దార్లు నాంపల్లిలోని ట్రెసా కార్యాలయానికి చేరుకుని ట్రెసా రాష్ట్ర నాయకత్వం బదిలీలపై ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టేలా ఒత్తిడి తీసుకొచ్చారు. తిరుగు బదిలీలు లేక కుటుంబాలకు దూరంగా ఉండి విధులు నిర్వర్తిస్తున్నామనీ, చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ట్రెసా రాష్ట్ర అధ్యక్షుడు వంగా రవీందర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి కె.గౌతమ్‌కుమార్, ఉపాధ్యక్షుడు నిరంజన్ తదితరులు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి తమ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. ట్రెసా విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి ఎన్నికల సందర్భంగా బదిలీ చేసిన తహసిల్దార్లు, నాయబ్ తహసీల్దార్లను తిరిగి పూర్వ జిల్లాలకు బదిలీ చేయడానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.

## కాంగ్రెస్ సంస్థాగత బలోపేతం దిశగా అడుగులు

### జిల్లాల వారీగా నేటి నుంచి సమీక్ష

### స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పిసిసి చీఫ్ మహేష్‌కుమార్ ప్రకటించిన కార్యాచరణ

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** స్థానిక సమరంలో కూడా కాంగ్రెస్ విజయదుందుభి మోగించే దిశగా పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేం దుకు అడుగు వేసింది. కాంగ్రెస్ పార్టీ లౌకికభావాలను ప్రజల్లోకి తీసుకొని వెళ్లి విశాల ప్రజారాశుల మద్దతు కూడగట్టుకొంటూ నిరంతరం ప్రజా భిప్రా యానికి అనుగుణంగా పాలసీలను నవీకరణ చేయడానికి టిపిసిసి నూతన అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ కసరత్తును ప్రారంభించారు. దీనికిగాను జిల్లాల వారీగా గాంధీభవన్‌లో సమీక్ష చేయనున్నారు. సమీక్షలో ఎఐసిసి ఇంచార్జ్ దీపాదాస్ మున్షీ, ఎఐసిసి కార్యదర్శి ఇంచార్జ్ విశ్వనాథం, సంయుక్త విష్ణునాథ్‌లు కూడా వారివారి ఇంచార్జ్‌ల ఉండే జిల్లాలో సమీక్షలో పాల్గొం టారు. మొదట శనివారం రోజున వరంగల్ జిల్లాతో సమీక్ష జరుగుతుంది. ఉదయం 11గంటల నుంచి ఒంటి గంట వరకు జరుగుతుంది. మధ్యాహ్నం రెండు గంటలకు కరీంనగర్ జిల్లా సమావేశంజరుగుతుంది సాయంత్రం నాలుగు గంటలకు జరుగుతుంది. వరంగల్ సమావేశం నాలుగు గంటల తరువాత జరుగుతుంది. ఈ సమావేశంలో డిసిసి అధ్యక్షులు, సిసిసి అధ్యక్షులు, మంత్రులు, జిల్లా ఇంచార్జీ మంత్రులు, ఎంపి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టిపిసిసి ఆఫీస్ బేరర్లు, కార్పొరేషన్ చైర్మన్‌లు, మాజీ మంత్రులు మాజీ ఎంపిలు మాజీ ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్సీలు ఫ్రంటల్ చైర్మన్ ఇంకా ముఖ్యనాయకులు పాల్గొంటారు.

## జలవిహార్‌పై వస్తున్న ఆరోపణలు అవాస్తవం

### డైరెక్టర్ విజయ్ ఆదిత్యరాజు

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త** :హుస్సేన్‌సాగర్ కబ్జాచేసి శాశ్వత నిర్మాణాలు చేశారని , జలవిహార్ వ్యర్థాలు అన్ని హుస్సేన్‌సాగర్‌లో కలుపుతున్నారంటూ వస్తున్న ఆరోపణలపై జలవిహార్‌డైరెక్టర్ విజయ్ ఆదిత్యరాజు స్పందించారు. ఈమేరకు శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ జలవిహార్‌పై వస్తున్న ఆరోపణల్లో నిజం లేదన్నారు. నాటి ప్రభుత్వం ప్రత్యేక జీవో ద్వారా 12.5 ఎకరాల స్థలాన్ని కేటాయించిందని ..అందులోనే వాటర్ పార్కును ఏర్పాటు చేశామని వెల్లడించారు. తమకు భూమిని కేటాయించిన తర్వాత కోర్టు కేసుతో ఆలస్యంగా 2007నుంచి యాక్టివిటీ ప్రారంభిచామని తెలిపారు. హెచ్ఎండీఏ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగానే ఇక్కడ కార్యకలాపాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. తమపై ఫిర్యాదు చేసినవాళ్లుకు పూర్తివివరాలు తెలిసి ఉండకపోవచ్చునని హైడ్రా ప్రభుత్వ విభాగం కాబట్టి వారు వచ్చి ఎలాంటి పరిశీలనైనా చేసుకోవచ్చున్నారు. వారికి తాము తప్పకుండా సహకరిస్తామన్నారు. ఇక్కడ ఉత్పత్తి అయ్యేవ్యర్థాలను హుస్సేన్‌సాగర్‌లో కలపడం లేదని సీవేజ్ ట్రీట్మెంట్ చేసి వాటర్‌బోర్డు లైన్‌లో కలుపుతున్నామన్నారు. చెత్తను కూడా సరైన పద్ధతిలో డిస్పోస్ చేస్తూ వాటన్నింటికి ఫీజులు చెల్లిస్తున్నామన్నారు. ఇక్కడ చేపట్టిన నిర్మాణాలు సైతం హెచ్ఎండీఏ అనుమతుల మేరకే చేపట్టామని ..ప్రభుత్వానికి ఎలాంటి బకాయిలు లేకుండా సక్రమంగా చెల్లిస్తున్నామని పేర్కొన్నారు.



## ఒడిశా నుంచి రాజస్థాన్‌కు గంజాయి రవాణా

### భద్రాచలం చెక్‌పోస్టు వద్ద పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం

### ఇద్దరు నిందితుల అరెస్టు, కారు స్వాధీనం

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** ఒడిశా రాష్ట్రం కలిమెళ ప్రాంతం నుంచి రాజస్థాన్ నాగూర్ జిల్లాకు కారులో అక్రమంగా తరలిస్తున్న 45.170 కేజీల గంజాయిని శుక్రవారం ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ టీం అధికారులు పట్టుకున్నారు. కారులో గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ సిహెచ్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో కూనవరం చెక్‌పోస్టు వద్ద మాటువేసి పట్టుకున్నారు. కారులో గంజాయిని తరలిస్తున్న వాహనంలో రాజస్థాన్ నాగూర్ జిల్లా నూనేదార గ్రామానికి చెందిన ముఖేష్ మీరేదా, సిద్దిపేట రేణునగర్‌కు చెందిన బజ్జర జయరాం, బాంబరేలపై కేసు నమోదు చేశారు. ఒడిశాలో రూ.1000 కిలో చొప్పున కొనుగోలు చేసి రాజస్థాన్‌లో కిలో గంజాయిని రూ.25 వేలకు అమ్ముతామని నిందితులు విచారణలో వెల్లడించారు. గంజాయిని తరలిస్తున్న కారుతో పాటు నిందితుల సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకుని కేసును భద్రాచలం సిఐ రహీమ్ ఉన్నీసా బేగంకు అప్పగించారు. గంజాయి కారును పట్టుకున్న టీంలో ఎన్‌ఫోర్స్‌మెంట్ సిఐ శ్రీనివాస్‌తో పాటు హెడ్‌కానిస్టేబుల్ బాలు, కానిస్టేబుళ్లు హన్మంత్, హరీష్, వెంకటేశ్, విజయ్‌లు ఉన్నారు. గంజాయిని పట్టుకున్న ఎన్‌ఫోర్స్‌మెంట్ టీంను తెలంగాణ ఎక్సైజ్, ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ కమలాసనర్ రెడ్డి , అసిస్టెంట్ కమిషనర్ గణేశ్, ఈఎస్ జానయ్యలు అభినందించారు.

## సిబిఐ విచారణ జరిపి నిజాలు వెల్లడించాలి

### సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వి.హనుమంతరావు

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** తిరుపతి లడ్డులో చేప, ఎద్దు కొవ్వు అవశేషాలు అంటూ వస్తున్న ఆరోపణలపై సిబిఐతో విచారణ జరిపి నిజాలు వెల్లడించి ప్రజల మనోభావాలతో రాజకీయ చెలగాటం అడుతున్న ఎంతటివారినైనా శిక్షించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకుడు, మాజీ రాజ్యసభ సభ్యుడు హనుమంతరావు డిమాండ్ చేశారు. శుక్రవారం గాంధీభవన్‌లో విలేఖరుతో ఆయన మాట్లడుతూ ప్రపంచ ప్రఖ్యాత వెంకటేశ్వర స్వామి క్షేత్రంలో చేపకొవ్వు, ఎద్దుకొవ్వుతో ప్రసాదం చేయడం ఏంటని ఆయనప్రశ్నించారు. దేవుడి దగ్గర కూడా అక్రమాలు అవినీతి చేస్తారా అని ఆయన అగ్రహం వ్యక్తంచేశారు.

తప్పు చేసిన వారు ఎవరైనా దేవుడు వదలరని ఆయన అన్నారు,. టిడిపి వాళ్ళు కావాలని ఆరోపణలు చేస్తున్నారని ప్రతిపక్షం నిందించే అవకాశం ఉంది అందుకే సిబిఐతో విచారణ జరుపాలని ఆయన కోరారు.

## డిసెంబర్ 15న సిటెట్-2024

### అక్టోబర్ 16 వరకు దరఖాస్తుల స్వీకరణ

### ఉదయం పేపర్-2, మధ్యాహ్నం పేపర్-1

### తెలంగాణలో హైదరాబాద్, వరంగల్‌లో పరీక్షా కేంద్రాలు

### ఏపిలో నాలుగుచోట్ల పరీక్షా సెంటర్లు

**హైదరాబాద్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** సెంట్రల్ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(సీ-టెట్)కి సంబంధించిన డిసెంబర్ సెషన్ తేదీల్లో సెంట్రల్ బోర్డు ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్(సీబీఎస్ఈ) మార్పు చేసింది. డిసెంబర్ 1న సీటెట్-డిసెంబర్-2024ను నిర్వహించాలని ముందుగా నిర్ణయించినప్పటికీ.. దానిని కాస్త డిసెంబర్ 15న నిర్వహించాలని సీబీఎస్ఈ నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన దరఖాస్తులను ఆన్‌లైన్‌లో ఈ నెల 17 నుంచే స్వీకరిస్తున్నట్టు తెలిపింది. అక్టోబర్ 16 వరకు దరఖాస్తులను స్వీకరించినున్నట్టు బోర్డు ప్రకటించింది. పరీక్షలను డిసెంబర్ 15న ఉదయం, మధ్యాహ్నం సెషన్‌లలో నిర్వహించనున్నారు. పేపర్-2 పరీక్షను ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు.. పేపర్-1 పరీక్షను మధ్యాహ్నం 2.30 గంటల నుంచి 5 గంటల వరకు నిర్వహించనున్నారు. దేశ వ్యాప్తంగా పరీక్షను 236 నగరాల్లో నిర్వహించనున్నారు. తెలంగాణలో హైదరాబాద్‌తోపాటు వరంగల్‌లోనూ సీ-టెట్ పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విజయవాడ, విశాఖపట్నం, గుంటూరు, కర్నూల్ నగరాల్లో పరీక్షను నిర్వహించనున్నట్టు సీబీఎస్ఈ ప్రకటించింది. దరఖాస్తులను ఈ నెల 17 నుంచి ఆన్‌లైన్‌లో స్వీకరిస్తున్నారు. ఫీజును చెల్లించి ఆన్‌లైన్‌లో అక్టోబర్ 16 అర్ధరాత్రి వరకు సమర్పించడానికి అవకాశం కల్పించారు.

## తెలంగాణ సాయుధ పోరాట వారసులు కమ్యూనిస్టులే

### వందేళ్ల చరిత్ర కలిగిన ఏకైక పార్టీ సిపిఐ

### రాజకీయ కక్షతో బజారునపడి తన్నుకుంటున్న ఎమ్మెల్యేలు

### సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని



సమావేశంలో మాట్లాడుతున్న కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**గజ్వేల్, సెప్టెంబరు 20, ప్రభాతవార్త:** రాజకీయ కక్షతో వీధి రౌడీల మాదిరిగా ఎమ్మెల్యేలు బజారునపడి పోట్లాడుకుంటున్నారని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. శుక్రవారం గజ్వేల్ పట్టణంలోని కోల అభిరాం గార్డెన్‌లో నిర్వహించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం 76వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన సమా వేశంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన పోరాటం తెలంగాణ సా యుధ రైతాంగ పోరా టమని, అయితే ఆ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య జరిగిన గొడవగా బిజెపి పార్టీ వక్రీకరిస్తుందని ఆరోపిం చారు. 4,500 మంది కమ్యూనిస్టు అమరుల రక్తతర్పణంతో నిజాం నిరంకుశ పాలన నుండి మన రాష్ట్రానికి విముక్తి కలిగిందని, హైద్రాబాద్ సంస్థానాన్ని విలీనం చేసినప్పటికీ సిపిఐ బలోపేతం కాకుండా నెహ్రూ, పటేల్ కమ్యూనిస్టులపై యుద్ధం ప్రకటించినట్లు తెలిపారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో పాల్గొన్న అమరులను స్మరించుకుంటూ వారి యొక్క పోరాట స్ఫూర్తితో యువ కమ్యూనిస్టులు పాలక ప్రభుత్వాల విధానాలపై పోరాటాలు నిర్వహించాలన్నారు. దేశంలో వంద సంవత్సరాల ఘన చరిత్ర కలిగిన పార్టీ సిపిఐ పార్టీ అని, మరికొద్ది నెలల్లో సిపిఐ పార్టీ ఏర్పాటుచేసి వంద సంవత్సరాలలోకి అడుగు పెడుతుందన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా సంక్షేమం మరిచి బిఆర్ఎస్ ఎమ్మెల్యే, కాంగ్రెస్ ఎమ్మెల్యేలు కొట్టుకుందామని ఛాలెంజ్ చేసుకొని రోడ్లపై ఇష్టంవచ్చినట్లు బూతులు తిట్టుకుంటూ వీధి గూండాల్లా వ్యవహరిస్తున్నారన్నారు. ఇదిలా వుండగా మల్లన్నసాగర్ భూనిర్వాసితులు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళాలని ఎమ్మెల్యే సాంబశివరావుకు వినతిపత్రం అందించారు. అంతకు ముందు ప్రజ్ఞాపూర్‌లోని హరిత రెస్టారెంట్ నుండి కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావుతో కలిసి సిపిఐ పార్టీ నాయకులు భారీ ర్యాలీ నిర్వహించారు.



## ప్రజావాణి కార్యక్రమానికి 401 దరఖాస్తులు

**హైదరాబాద్ (బేగంపేట) సెప్టెంబరు 20, ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిబాపూలే ప్రజాభవన్‌లో శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో మొత్తం 401 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలియజేసారు. శుక్రవారం నిర్వహించిన ప్రజావాణీ కార్యక్రమంలో రెవెన్యూ పరమైన సమస్యలకు సంబంధించి 116 దరఖాస్తులు, విద్యుత్‌శాఖ, సింగరేణికి సంబంధించి 51దరఖాస్తులు, ఎస్సీ సంక్షేమానికి సంబంధించి 46 దరఖాస్తులు, పంచాయతీరాజ్, గ్రామీణశాఖకు సంబంధించి 45 దరఖాస్తులు, హోంశాఖకు సంబంధించి 28 దరఖాస్తులు ఇతర శాఖలకు సంబంధించి 115 దరఖాస్తులు అందినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి, ప్రజాపాలన ప్రత్యేక అధికారి దివ్యలు పాల్గొని దరఖాస్తులు స్వీకరించారు.

# 'హరి హర వీరమల్లు' పార్ట్ -1 స్వార్డ్ వర్సెస్ స్పిరిట్



సెప్టెంబర్ 23 నుంచి 'హరి హర వీరమల్లు' చిత్రీకరణలో పాల్గొన నున్న పవర్ స్టార్ పవన్ కళ్యాణ్, ప్రజాసేవేలక్ష్యంగా రాజకీయ రంగ ప్రవేశంచేసి, అక్కడా గొప్ప నాయకుడిగా పేరు పొందారు. ప్రజా సేవకు అధిక ప్రాధాన్యత ఇస్తున్న పవన్‌కళ్యాణ్, 'హరి హర వీర మల్లు' చిత్రం యొక్క మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేయడానికి తగిన సమయం కేటాయించలేక పోయారు. సమాజ సేవ పట్ల పవన్‌కళ్యాణ్ నిబద్ధతను అర్థం చేసుకున్న చిత్రనిర్మాతలు, ఆయన భాగంకాని ఇతర సన్నివేశాల చిత్రీకరణ, చిత్రానికి సంబంధించిన ఇతర కార్యక్రమాలపై దృష్టి పెట్టాలని నిర్ణయించుకున్నారు. ఆంధ్ర ప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్న పవన్ కళ్యాణ్, గతంలో తాను అంగీకరించిన చిత్రాలను పూర్తి చేయాల్సిన బాధ్యతపై కూడా తనపై ఉందని, వీలుచూసుకొని షూటింగ్ కోసం తగు సమయం కేటాయిస్తానని మాటఇచ్చారు. తన మాటకు కట్టుబడి పవన్‌కళ్యాణ్, హరిహర వీరమల్లు మొదటి భాగం యొక్క మిగిలిన షూటింగ్‌ను పూర్తి చేయడానికి సమయం కేటాయించాలని నిర్ణయించుకున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఆయనతో కలిసి చేయడానికి నటీనటులు, సాంకేతిక సిబ్బంది ఎంతో ఉత్సాహంగా ఉన్నారు. వెండితెరపై ప్రేక్షకులకు మరపురాని అనుభూతిని అందించాలనే ఉద్దేశంతో, నిర్మాతలు ఎక్కడా రాజీ పడకుండా భారీస్థాయిలో ఈచిత్రాన్ని నిర్మి స్తున్నారు. సెప్టెంబర్ 23వ తేదీ నుంచి విజయ వాడ 'హరి హర వీరమల్లు' కొత్త షెడ్యూల్ ప్రారంభం కానుంది. హాలీవుడ్ దిగ్గజ యాక్షన్ దర్శకుడు నిక్ పావెల్ ఆధ్వర్యంలో భారీయుద్ధ సన్నివేశం చిత్రీకరించబోతున్నామని నిర్మాతలు తెలిపారు. 'బ్రేవ్ హార్ట్', 'గ్లాడియేటర్', 'బోర్న్ ఐటెంటిటీ' 'ది లాస్ట్ సయురాయ్', 'రెసిడెంట్ ఈవిల్: రిట్రిబ్యూషన్' వంటి పలు క్లాసిక్ చిత్రాలకు నిక్ పావెల్ పనిచేశారు. 1986లో సినీ ప్రస్థానాన్ని మొదలు పెట్టిన ఆయన, సెకండ్ యూనిట్ డైరెక్టర్‌గా, స్టంట్ కో- ఆర్డినేటర్‌గా, ఫైట్ కొరియోగ్రాఫర్‌గా పనిచేస్తూ తన దైన ముద్ర వేశారు. ప్రతిష్టాత్మక టారస్ స్టంట్ అవార్డులకు ఏకంగా 12సార్లునామినేట్ అయిన నిక్ పావెల్, ఐదు అవార్డులను గెలుచుకున్నారు. నిక్ పావెల్ తన అసాధారణ నైపుణ్యంతో 'హరిహర వీరమల్లు'యుద్ధ సన్నివేశాలను చేస్తున్నారు.

## 'మ్యాడ్ స్కేర్' నుంచి 'లడ్డు గాని పెళ్లి' గీతం

కళాశాల నేపథ్యంలో ముగ్గురు యువకులు చేసే అల్లరి ప్రధానంగా రూపొందిన వినోదాత్మక చిత్రం 'మ్యాడ్' ఎంతటి సంచలన విజయాన్ని సాధించిందో తెలిసిందే. ప్రముఖ నిర్మాణ సంస్థ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ చిత్రానికి సీక్వెల్‌గా మ్యాడ్ మ్యాక్స్ ఎంటర్‌టైనర్ 'మ్యాడ్ స్క్వేర్'ను తీసుకురాబోతోంది. కేవలం ప్రకటనతోనే 'మ్యాడ్ స్క్వేర్'పై భారీ అంచనాలు ఏర్పడ్డాయి. ముఖ్యంగా యువత ఈ సినిమా కోసం ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ క్రమంలో 'లడ్డుగాని పెళ్లి'ని సెప్టెంబర్ 20న విడుదల చేశారు. 'మ్యాడ్' చిత్రంలో భీమ్స్ సిసిరోలియో స్వరపరిచిన 'కళ్లజోడు కాలేజీ పాప' అనే పాట యువతను విశేషంగా ఆకట్టుకొని చార్ట్ బస్టర్‌గా నిలిచింది. ఇప్పుడు 'మ్యాడ్ స్కేర్' కోసం ఆయన స్వరపరిచిన 'లడ్డుగానీ పెళ్లి' గీతం అంతకు మించిన ఆదరణ పొందుతుంది అనడంలో సందేహం లేదు. తీన్మార్‌బీట్‌లతో థియేటర్లలో ప్రతి ఒక్కరూ కాలు కదిపేలా ఈ గీతం ఉంది. జానపద సంచలనం, గాయని మంగ్లీతో కలిసి భీమ్స్ సిసిరోలియో స్వయంగా ఈ గీతాన్ని ఆలపించారు. వారి గాత్రం ఈ పాటకు మరింత ఉత్సాహం తీసుకొచ్చింది. సినిమా ఇతివృత్తం, పాత్రలకు అనుగుణంగా .. కాసర్ల శ్యామ్ అందించిన సాహిత్యం అందరూ పాడుకునేలా ఎంతో అందంగా వుంది. జానపద బీట్‌లు, యువకులు ఆటపట్టించే రీతిలో జోకులు పేల్చుతూ సాగే సాహిత్యంతో, ఈ పాట ప్రత్యేకంగా నిలుస్తుంది. వీక్షకుల అభిమాన గీతాల్లో ఒకటిగా ఇది తక్షణమే స్థానాన్ని సంపాదించుకుంటుంది అనడంలో అనుమానమే లేదు.



మ్యాడ్‌బాయ్స్ గ్యాంగ్ సంగీత్ శోభన్, నార్నే నితిన్, రామ్ నితిన్ 'లడ్డు గానీ పెళ్లి' గీతంలో మళ్లీ తిరిగి వచ్చారు. ఈ నూతన గీతంలో 'కాలేజీ పాప' పాట బిట్ ఇన్‌స్టుమెంటల్‌కి వారు చేసిన నృత్యం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. 'మ్యాడ్ స్క్వేర్'తో రెట్టింపు వినోదాన్ని పంచడానికి, రెట్టింపు ఉత్సాహంతో మ్యాడ్ గ్యాంగ్ వస్తోందని ఈ ఒక్కపాటతోనే అర్థమవుతోంది. అందరూ మెచ్చుకునేలా 'మ్యాడ్' చిత్రాన్ని రూపొందించిన రచయిత, దర్శకుడు కళ్యాణ్ శంకర్.. సీక్వెల్‌ను మరింత వినోదాత్మకంగా మలిచే పనిలో ఉన్నారు. 'మ్యాడ్' కోసం పని చేసిన ప్రతిభ గల సాంకేతిక నిపుణులు 'మ్యాడ్‌స్కేర్' కోసం కూడా పని చేస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం సమకూరుస్తున్న ఈ చిత్రానికి.. ప్రముఖ ఛాయాగ్రాహకుడు షామ్‌దత్ కెమెరా బాధ్యతలు నిర్వహిస్తుండగా, జాతీయ అవార్డు గ్రహీత నవీన్ నూలి ఎడిటర్‌గా వ్యవహరిస్తున్నారు. శ్రీకర స్టూడియోస్‌తో కలిసి సితార ఎంటర్‌టైన్ మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై హారిక సూర్యదేవర, సాయిసౌజన్య సంయుక్తంగా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ప్రముఖ నిర్మాత సూర్యదేవర నాగవంశీ సమర్పకులుగా వ్యవహరిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడవుతాయి.

తారాగణం: నార్నేనితిన్, సంగీత్ శోభన్, రామ్‌నితిన్, రచన, దర్శకత్వం: కళ్యాణ్ శంకర్, సమర్పణ: సూర్యదేవరనాగవంశీ, నిర్మాతలు: హారిక సూర్యదేవర, సాయి సౌజన్య, సంగీతం: భీమ్స్ సిసిరోలియో, కూర్పు: నవీన్‌నూలి, ఛాయాగ్రహణం: షామ్‌దత్, కళా దర్శకత్వం: శ్రీనాగేంద్ర తంగాల, పీఆర్‌ఓ: లక్ష్మీ వేణుగోపాల్, బ్యానర్: సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్, శ్రీకర స్టూడియోస్ తదితరులు.

## నవంబర్ 14న 'కంగువ'

స్టార్ హీరో సూర్య నటిస్తున్న ప్రెస్టీజియస్ మూవీ 'కంగువ' నవంబర్ 14న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు వస్తోంది. అక్టోబర్ 10వ తేదీన రావాల్సిన 'కంగువ' మరిన్ని హంగులతో ముస్తాబై నవంబర్ 14న ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ రిలీజ్ డేట్ అనౌన్స్‌మెంట్ సందర్భంగా విడుదల చేసిన వీడియో ఆకట్టుకుంటోంది. 'కంగువ' చిత్రాన్ని భారీ పీరియాడిక్ యాక్షన్ ఫిల్మ్‌గా దర్శకుడు శివ రూపొందిస్తున్నారు. దిశాపటానీ, బాబీ డియోల్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. 'కంగువ' సినిమాను హ్యూజ్ బడ్జెట్‌తో ప్రముఖ నిర్మాణ సంస్థలు స్టూడియో గ్రీన్, యూవీ క్రియేషన్స్ బ్యానర్స్‌పై కే ఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా నైజాం ఏరియాలో ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ మైత్రీ మూవీ డిస్ట్రిబ్యూటర్స్ రిలీజ్ చేయబోతున్నారు. 'కంగువ' నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన సిజిల్ టీజర్,పోస్టర్స్, ఫైర్ సాంగ్‌కు హ్యూజ్ రెస్పాన్స్ వచ్చింది. ఈ భారీ చిత్రాన్ని బిగ్‌స్క్రీన్ మీద చూడాలనే ఆసక్తితో ప్రేక్షకులంతా వెయిట్ చేస్తున్నారు. పీరియాడిక్ యాక్షన్ జానర్ ఇప్పటిదాకా తెరపైకిరాని ఒక కొత్త కాన్సెప్ట్‌తో 'కంగువ' ప్రేక్షకుల్ని ఆకట్టుకోబోతోంది. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీ నుంచి వస్తున్న మరో బిగ్గెస్ట్ మూవీ 'కంగువ' సినిమాపై భారీ అంచనాలు ఏర్పడుతున్నాయి. నటీనటులు: సూర్య, దిశాపటాని, యోగి బాబు, బాబీడియోల్ తదితరులు. టెక్నికల్ టీమ్: ఎడిటర్: నిశాద్



యూసుఫ్, సినిమాటోగ్రఫీ: వెట్రి పళనిస్వామి, యాక్షన్: సుప్రీమ్ సుందర్, డైలాగ్స్: మదన్‌కార్కే, కాస్ట్యూమ్ డిజైనర్: అనువర్ధన్, దష్టపిల్లై, కాస్టూమ్స్: రాజన్, కొరియోగ్రఫీ: శోభి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: ఏ జే రాజా, పీ ఆర్ఓ: జీఎస్‌కే మీడియా (సురేష్ - శ్రీనివాస్), ప్రొడ్యూసర్స్: కేఈ జ్ఞానవేల్ రాజా, వంశీ, ప్రమోద్, దర్శకత్వం: శివ తదితరులు.

## వండర్‌బార్ ఫిల్మ్స్ డి52 మూవీ టైటిల్ 'ఇడ్లీ కడై'

'రాయన్' తో బ్లాక్‌బస్టర్ సక్సెస్‌ని అందుకున్న నేషనల్ అవార్డ్ అవార్డ్ విన్నింగ్ సూపర్‌స్టార్ ధనుష్ హైలీ యాంటిసిపేటెడ్ డి52 ప్రాజెక్ట్‌ని ఎనౌన్స్ చేశారు. ధనుష్ హీరో, డైరెక్టర్‌గా రాబోతున్న ఈ మూవీకి 'ఇడ్లీ కడై' అనే ఇంట్రస్టింగ్ టైటిల్‌ని ఖరారు చేశారు. డాన్ పిక్చర్స్, వండర్ బార్ ఫిల్మ్స్ బ్యానర్స్‌పై ఆకాష్ భాస్కరన్ ఈ చిత్రాన్ని ప్రతి ష్మాత్మకంగా నిర్మిస్తున్నారు. డైరెక్టర్‌గా ధనుష్‌కి ఇది నాలుగో మూవీ. ఇడ్లీ బండి దగ్గర పిల్లలు నిల్చున్న టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్లజెంట్‌గా వుంది. ఈ పోస్టర్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. నిర్మాత ఆకాష్ భాస్కరన్ మాట్లాడుతూ, డాన్ మెడిన్ ప్రాజెక్ట్‌ను అనౌన్స్ చేసినం దుకు చాలా సంతో షంగా వుంది. ఇది ప్రొడక్షన్ హౌస్‌కి ఒక మైల్ స్టోన్ మూవీ. ధనుష్ సర్‌తో కలిసి మా తొలి ప్రాజెక్ట్ చేయడం ఆనందంగా వుంది. ఈ అవకాశం ఇచ్చిన ధనుష్‌కి థాంక్‌యూ అన్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నిషియన్స్ పని చేస్తున్నారు. టాప్ కంపోజర్ జీవీ ప్రకాష్‌కుమార్ మ్యూజిక్ అందిస్తున్నారు. కిరణ్‌కౌశిక్ డీవోపీగా పనిచేస్తుం డగా, ప్రసన్న జీకే ఎడిటర్, జాకీ ప్రొడక్షన్ డిజైనర్. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు సంబంధించిన వివరాలని మేకర్స్ త్వరలో తెలియజేస్తారు.

నటీనటులు: ధనుష్.

సాంకేతిక సిబ్బంది: దర్శకత్వం: ధనుష్, నిర్మాత: ఆకాష్ భాస్కరన్, బ్యానర్స్: డాన్‌పిక్చర్స్, వండర్‌బార్ ఫిల్మ్స్, మ్యూజిక్: జీవీప్రకాష్ కుమార్, డీవోపీ: కిరణ్ కౌశిక్, ఎడిటర్: ప్రసన్న జీకే, ప్రొడక్షన్ డిజైనర్: జాకీ, పీఆర్వో: వంశీ - శేఖర్ తదితరులు.



## 'ధూం ధాం' రిలీజ్‌కు రెడీ

చేతన కృష్ణ, హెబ్బా పటేల్ హీరో యిన్లుగా నటిస్తున్న సినిమా 'ధూం ధాం'. సాయికుమార్, వెన్నెలకిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ ఇతర కీలకపాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఫ్రైడే ఫ్రేమ్ వర్క్స్ బ్యానర్‌పై ఎంఎస్ రామ్ కుమార్ నిర్మిస్తున్నారు. 'ధూం ధాం' సినిమాను లవ్, ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు సాయి కిషోర్ మచ్చా రూపొందిస్తున్నారు. గోపీ మోహన్ స్టోరీ స్క్రీన్‌ప్లే అందిస్తున్నారు. అక్టోబర్‌లో ఈ సినిమా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్‌కు రాబోతోంది. ఈ రోజు తెలుగు నట దిగ్గజం అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి సందర్భంగా ఆయనకు ట్రిబ్యూట్‌గా 'ధూం ధాం' సినిమా నుంచి స్పెషల్ వీడియో రిలీజ్ చేశారు. ఏఎన్నార్ క్లాసిక్ మూవీ ప్రేమ్‌నగర్ లోని మనసుగతి ఇంతే పాటను వెన్నెల కిషోర్ పాడుతున్న వీడియో ఆకట్టుకుంటోంది. 'ధూం ధాం' సినిమా నుంచి ఇప్పటిదాకా రిలీజ్ చేసిన కంటెంట్ ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. గోపీ సుందర్ స్వరపర్చిన పాటలు ఛాట్ బస్టర్స్ అయ్యాయి. ఈ పాజిటివ్ వైబ్స్‌తో 'ధూం ధాం' సినిమాను హోల్ సమ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా అక్టోబర్ 18వ తేదీన రిలీజ్ చేసేందుకు మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. నటీనటులు: చేతన్‌కృష్ణ, హెబ్బాపటేల్, సాయికుమార్, వెన్నెల కిషోర్, పృథ్వీరాజ్, గోపరాజు రమణ, శివన్నారాయణ, బెనర్జీ, సాయిశ్రీనివాస్, ప్రవీణ్, నవీన్‌నేని, గిరిధర్, భద్రమ్ తదితరులు. టెక్నికల్ టీమ్: డైలాగ్స్: ప్రవీణ్ వర్మ, కొరియోగ్రఫీ: విజయ్ బిన్ని, భాను, లిరిక్స్: సరస్వతీ పుత్ర రామజోగయ్యశాస్త్రి, ఫైట్స్: రియల్ సతీష్, పబ్లిసిటీ డిజైనర్స్: అనిల్, భాను, ఆర్ట్ డైరెక్టర్: రఘుకులకర్ణి, ఎడిటింగ్: అమర్ రెడ్డి కుడుముల.



## గాయని కె.ఎస్.చిత్ర లైవ్ కచేరీ డిసెంబర్ 22న శిల్ప కళా వేదికలో..

ఎన్ చాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్‌టైన్‌మెంట్ ఆధ్వర్యంలో ప్రఖ్యాత తెలుగు గాయని కె.ఎస్. చిత్ర పాల్గొనబోయే ప్రతిష్టాత్మక సంగీత విభావరి 'చిత్రామృతం' ఈ ఏడాది డిసెంబర్ 22, 2024న శిల్పకళా వేదిక, హైదరాబాద్ అంగరంగ వైభవంగా జరగనుంది. ఈ వేడుకకు సంబంధించిన అధికారిక పోస్టర్‌ను నేడు బంజారాహిల్స్‌లోని సంస్థ ప్రముఖ గాయని సునీత ఉపదస్ట్ర ఆవిష్కరించారు. ఈ కచేరీని ఎన్ చాంట్ మీడియా, ఎమ్3 ఎంటర్‌టైన్‌మెంట్ సంయుక్తంగా నిర్వహిస్తున్నారు. ఈ సంగీత రాత్రిలో చిత్ర తమ చిరస్మరణీయమైన తెలుగు పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్దులను చేయనున్నారు. యువ గాయనీ గాయకుల అనుబంధంతో ఈ సంగీత విభావరి మరింత ప్రత్యేకత సంతరించుకుంది. 'చిత్రామృతం' కార్యక్రమానికి టెక్కెట్లు అందుబాటులో ఉన్నాయి. ఈ ఘనమైన సంగీత రాత్ర కోసం సంగీత ప్రియులు ఎంతగానో ఎదురు చూస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడిన సునీత ఉపద్రష్ట 'నేను చిత్ర పెద్ద అభిమానిని. ఆమె గాత్రంలో ఉన్న దైవికతను నేను ఎప్పుడూ ఆస్వాదిస్తుంటాను. ఈ కచేరీకి సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించడం నా పట్ల చాలా గౌరవంగా భావిస్తున్నాను. డిసెంబర్ 22న జరిగే ఈ సంగీత విభావరి కోసం నేను ఎంతగానో ఎదురు చూస్తున్నాను' అని తెలిపారు. సంగీత ప్రియులందరికీ ఈ కార్యక్రమం జీవితంలో మరిచిపోలేని సంగీత అనుభూతిని అందిస్తుంది.




## 'కన్యక'కు మంచి రెస్పాన్స్

ప్రముఖ ఓటీటీల్లో స్ట్రీమింగ్ అవుతూ మంచి రెస్పాన్స్ తెచ్చుకుంటోంది 'కన్యక' మూవీ. ఈ చిత్రాన్ని బి సినీ ఈటి సమర్పణలో శ్రీ కాశీ విశ్వనాథ్ పిక్చర్స్ బ్యానర్స్‌పై కేవీ అమరలింగేశ్వర రావు, ఆతుకూరి సాంబశివరావు, కూరపాటి పూర్ణచంద్రరావు నిర్మించారు. ఈ సినిమా ప్రస్తుతం ఎయిర్ టెల్ ఎక్స్‌ట్రీమ్ హంగామా, టాటా ప్లే బింగే, వాచో, వి మూవీస్ టీవీ ఇంకా ప్రముఖ ఓటీటీ ప్లాట్ ఫామ్స్‌లో స్ట్రీమింగ్ అవుతోంది. విశ్వనాథ శాస్త్రి అనే ఒక బ్రాహ్మణోత్తముని కూతురు కన్యక కనిపించకుండా పోతుంది. ఆ అమ్మాయి లేచి పోయిందా లేదా ఎవరైనా చంపేశారా అని శ్రావ్య అనే అమ్మాయి ఆ ఊరికొచ్చి విశ్వనాథ శాస్త్రి ఇంటిలోనే ఉంటూ ఇన్వెస్టిగేట్ చేస్తుంది. కన్యక ఏమైంది వచ్చిన అమ్మాయి ఎవరు.. చివరి వరకు అసలు ఏం జరిగింది అని సస్పెన్స్ కథాంశంతో, మనం చేసిన తప్పులను ఒక కన్ను గమనిస్తుంది అని మెసేజ్‌తో ఈ సినిమా ప్రేక్షకుల్ని ఆకట్టుకుంటోంది. ఓటీటీలో కన్యకకు వస్తున్న రెస్పాన్స్ పట్ల దర్శక నిర్మాతలు సంతోషాన్ని వ్యక్తం చేశారు. నిర్మాతలు కేవీ అమరలింగేశ్వరరావు, ఆతుకూరి సాంబ శివ రావు, కూరపాటి పూర్ణ చంద్ర రావు మాట్లాడుతూ, మా కన్యక సినిమా అన్ని ప్రముఖ ఓటీటీల్లో మంచి రెస్పాన్స్ వస్తోంది. మా మొదటి సినిమానే ఒక మంచి మెసేజ్ ఓరియంటెడ్ సినిమా చేసినందుకు ఆనందంగా వుంది. నకరికల్లు వాసవి కన్య టెంపుల్‌లో అమ్మవారి మీద చిత్రీకరించిన పాట హైలట్‌గా నిలుస్తోంది. కన్యక సకుటుంబంగా చూడదగిన మంచి సినిమా అన్నారు. దర్శకుడు రాఘవ మాట్లాడుతూ, ఆడవారి పట్ల అమానుషంగా ప్రవర్తిస్తే ఎవరు క్షమించిన అమ్మవారు క్షమించదు, శిక్షిస్తుందని ఈ చిత్రం ద్వారా తెలియజేశాం. చాలా తక్కువ రోజుల్లో తక్కువ బడ్జెట్‌లో ఫినిష్ చేశాం. షూటింగ్‌కు నకరికల్లు, చాగంటివారి పాలెం వాసులు ఎంతో సహకరించారు. కన్యక సినిమాకు ఓటీటీలో మంచి రెస్పాన్స్ రావడం ఆనందంగా ఉంది అన్నారు. నటీనటులు: శివరామ రాజు, జబర్దస్త్ వాసు, ఈశ్వర్, శ్రీహరి, పీవీఎల్ వరప్రసాద రావు, సర్కార్, ఫణిసూరి, కేవీ అమర్, సాంబశివరావు, పూర్ణచంద్రరావు, సాలిగ్రామం, ఆర్ఎంపీ వెంకటశేషయ్య, మమత, శిరీష, విజయనీరు కొండ, రేవతి తదితరులు నటించారు. టెక్నికల్ టీమ్: మాటలు: వెంకట్.టి, పాటలు - విజయేంద్ర చేలో, సంగీతం - అర్జున్, నేపథ్య సంగీతం: జీఆర్ నరేన్, డీవోపీ -రాము, తరుణ్, కొరియోగ్రఫీ: లక్కిశ్యామ్, ఎడిటర్ అండ్ కలరిస్ట్: సుభాన్.బి, ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్: డీకే బోయపాటి, పీఆర్ఓ: మూర్తి మల్లాల.





# అన్నింటికీ సబ్బు ఉందిగా !

లోషన్లు, క్రీములు అంటూ ఎన్ని వచ్చినా.. చాలా మందికి సబ్బు ఉంటేనే స్నానం చేసిన అనుభూతి. దాన్నలా రెండు చేతుల మధ్యా తీసుకుని నురగ తీస్తోంటే తెలియని అనుభూతి. ఆ ఫీలింగ్‌ని అమ్మాయిల స్కిన్‌కేర్‌లో ఇతర ఉత్పత్తులకీ జోడిస్తే ఎలా ఉంటుందన్న ఆలోచనలకు ఉదాహరణలే ఇవి.

**స్క్రబ్ తేలిగ్గా...** కొన్ని రోజులకే ఎండిపోయినట్లుగా అవ్వడం, డబ్బాలో నీళ్లు పడిపోవడం.. స్క్రబ్ చేసేప్పుడు వచ్చే సమస్యలే కదూ! ట్యూబ్‌లతోనూ తిప్పలు మామూలుగా ఉండవు. అవి గమనించారేమో.. ఇలా స్క్రబింగ్‌సోప్‌లు తీసుకొచ్చారు తయారీదారులు. సబ్బులా తీసుకుని మృదువుగా ముఖాన్ని రుద్దేయడమే! అయితే సోప్ కదా అని రోజూ వాడొద్దు మరి!



**ఆ నొప్పికి పరిష్కారం ...** మృదువైన చేతులు కావాలన్నా, స్లీవ్‌లెస్ స్కర్ట్‌లు, ఫ్రాకులు వేసుకోవాలన్నా.. అవాంఛిత రోమాలను తొలగించుకోవాల్సిందే! ఎక్కువ కాలం రాకుండా ఉంటాయని వ్యాక్స్, క్రీములు, షేవింగ్‌లపై ఆధారపడుతుంటాం. నొప్పికి తోడు ఎక్కువ సమయం తీసుకుంటాయివి. అందుకే ఈ 'హెయిర్ రిమూవల్ సోప్'లను ప్రయత్నించండి. సబ్బుని నీటితో కలిపి మందమైన పేస్ట్‌లా చేయాలి. శరీరానికి పట్టించి, ఓ అయిదు నిమిషాలు అయ్యాక నీటితో కడిగేస్తే చాలు వెంట్రుకలన్నీ రాలిపోతాయి. దీన్ని ముఖానికి ఉపయోగించొచ్చట. అప్పుడు త్రెడింగ్ సమస్యలూ ఉండవు.



**ప్లాస్టిక్ పెరగదు...** కుంకుడు కాయలు, శీకాయ తలకు చేసే మేలెంతో! అయినా వాటిని ఉడకబెట్టడం, రసం తీయడం పెద్ద పని అని పక్కన పెట్టేశాం. తేలిగ్గా అయిపోతుందని షాంపూలను వాడేస్తున్నాం. వాటిలోని రసాయనాలు చేసే చేటు అంతా ఇంతా కాదు. పైగా ప్లాస్టిక్ భూమిపై పోగయ్యేలా చేస్తున్నాయి. వాటికి పరిష్కారంగా వచ్చినవే షాంపూ బార్‌లు సబ్బులా వస్తాయి కదా.. ప్లాస్టిక్ పెరగదు. వీటిలో ఎక్కువగా కోల్డ్ ప్రెస్డ్ నూనెలు, కుంకుడు కాయలు, శీకాయ వంటి సహజ పదార్థాలతో చేసినవే ఉంటున్నాయి. వేగంగా తలంటూ పూర్తివుతుంది. కురులకీ మేలు అన్నమాట. స్కిన్‌కేర్‌ని సులభతరం చేస్తూ భలే ఉన్నాయి కదూ! ఇంకేం.. ప్రయత్నించేయండి. □

# నేషనల్ రేసింగ్ ఛాంపియన్ తొలి మహిళగా..



నాన్న ఇంకా స్పీడ్‌గా.. ముందువాళ్లని ఓవర్ టేక్ చెయ్.. సాధారణంగా ఎక్కడికైనా వెళుతున్నప్పుడు పిల్లలు చెప్పే మాటలే ఇవి. మెలికలు తిరిగే దారి, షార్ప్ కట్‌లతో సాగే.. రేసింగ్ కారులో కూర్చొని ఈ మాటలు అనాలంటే ఎంత ధైర్యం కావాలి? అదీ ఏడేళ్ల వయసులో! పెద్దవాళ్లకే ముచ్చెమటలు పట్టే దానిపై మనసు పారేసుకుంది. కాబట్టే నేషనల్ రేసింగ్ ఛాంపియన్‌సిప్‌ని గెలిచిన తొలి మహిళగా నిలిచింది

డయానా పండోల్ !

పోలో కప్ రేసింగ్..రెండు రోజుల పోటీ. ప్రతిభ కనబరిస్తే దేశవ్యాప్తంగా గుర్తింపు. అందుకే దాన్ని ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంది డయానా. తొలి రోజు రేసు మొదలు పెట్టి కాసేపైందంతే! వేరే బండి గుద్దుకోవడంతో తన కారు పక్కకి పోయింది. దానికితోడు టైర్ పంక్చర్. తిరిగి ఎంతో కష్టపడితే రేసులో నిలిచింది. ఇక రెండోరోజు ఎలాగైనా నిరూపించాలి అనుకుంటే మళ్లీ ఏదో సాంకేతిక సమస్య.

**తొలి సీరియస్ పోటీ..**కానీ ఇలా దురదృష్టం వెన్నంటింది. మరొకరైతే ఆగిపోయేవారేమో! డయానా మాత్రం ఆగిపోవాలి అనుకోలేదు. చివరి స్థానంలో నిలిచినా పర్లేదు. కానీ రేసు పూర్తి చేయాలి అనుకుంది. పోడియంఎక్కే అవకాశం పోగొట్టుకున్నా. పట్టుదలతో అందరి మన్ననలూ గెలుచుకుంది.

**లైసెన్స్ రాగానే...** ఈమెది పుణె. అమ్మానాన్నలకి రేసింగ్ అంటే ప్రాణం. మిగతా పిల్లలంతా కార్టూన్లు చూస్తోంటే ఏడేళ్ల డయానా మాత్రం నాన్నతో కలిసి కార్ రేసింగ్ ప్రోగ్రాములు చేసేది. ఆయన రేసర్. తండ్రితో కలిసి రేసింగ్ ట్రాక్‌కీ వెళ్లేది. అన్నతో కలిసి గో కార్టింగ్‌కి వెళ్లడమంటే సరదా. పండగలప్పుడు, పాకెట్‌మనీగా ఇచ్చిన డబ్బులు దాచుకుని మరీ కార్టింగ్‌కి వెళ్లేది. 15 ఏళ్లకే బండి నేర్చుకుంది. లైసెన్స్ తీసుకునే వయసు రాగానే అమ్మ దగ్గర కారు నడపడం నేర్చుకుంది. రేస్ కార్లను ఇష్టంగా నడిపేది. తన ప్రయాణాల కథలను స్నేహితులతో పంచుకుంటే అందరూ కాస్త భయపడేవారు. ఇంట్లోవాళ్లు మాత్రం ప్రోత్సమించేవారు. అయతే రేసర్ అవ్వాలన్న కోరిక కలిగింది మాత్రం ఓ టాలెంట్ హంట్ ప్రకటనతోనే! అదో ఆల్ విమెన్ రేసింగ్ ప్రోగ్రామ్. ఓసారి ప్రయత్నిద్దామని ఆడిషన్‌కి వెళ్లి అహురా రేసింగ్ టీమ్‌లో స్థానం సంపాదించింది. అప్పటికామె వయసు 21 ఏళ్లు. అక్కనుంచీ తన రేసింగ్ ప్రయాణం మొదలైంది. జాతీయ స్థాయిలోనే కాదు.. యూఎఇ, సింగపూర్, బెల్జియం, యూరప్ సహా ఎన్నో అంతర్జాతీయ పోటీల్లోనూ పాల్గొంది. కప్పులూ గెలుచుకుంది. తాజాగా ఇండియన్ నేషనల్ కార్ రేసింగ్ చాంపియన్‌షిప్‌ని గెలుచుకుని దాన్ని సాధించిన తొలి భారతీయ మహిళగా నిలిచింది డయానా.



**ఫోన్ పక్కనపెట్టి....** ఈమెకిప్పుడు 28 ఏళ్లు. పెళ్లైంది. ఇద్దరు పిల్లలు కూడా. ఆ బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూనే నచ్చినదానిలో దూసుకెళుతోంది. తాజా జాతీయ ఛాంపియన్‌షిప్‌లో పురుషులతో పోటీపడి మరీ సత్తా చాటింది డయానా. అందరనీ వెనక్కినెట్టి, కప్పు గెలుచుకుంది. ఇప్పటికీ రేసింగ్ అంటే అబ్బాయిల ఆటగానే చూస్తారు. అలాగని అమ్మాయిని నాకు కొన్ని ప్రత్యేక హక్కులు ఇవ్వాలని కోరుకోను. స్టీరింగ్‌ను చేతిలోకి తీసుకున్నాక ఎవరైనా ఒకటే! అయితే అమ్మాయి కదా అని చిన్నచూపు మాత్రం చూడొద్దు. నా వరకూ నాకు నాతో పోటీ మునుపటి కంటే మెరుగైన ప్రదర్శన ఇవ్వడానికే ప్రయత్నిస్తుంటా. ఈ పోటీలో కప్పు సాధించాలని చాలా సాధన చేశా. ఆ సమయంలో ఫోన్‌కి పూర్తిగా దూరంగా ఉన్నా అనే డయానా పియమానో వాయిస్తుంది. సింగ్ కూడా. అంధుల కోసం పరీక్షలూ రాస్తుంది. అంతేకాదు, మోటార్ వెహికల్స్, రేసింగ్‌లపై ఆసక్తి ఉన్న అమ్మాయిలను ప్రోత్సహిస్తోంది. ఇంతటితో సంతృప్తిపడను. నా బకెట్ లిస్ట్‌లో ఇంకా చాలా రేసులున్నాయి అంటోన్న డయానాకు ఆల్ ద బెస్ట్ చెబుదామా మరి? □

# అదిరే పట్టుకు కొత్త లుక్కు !

సంప్రదాయ వేడుకలేవైనా పట్టు లంగా, ఓణీలు, చీరల్లో కుందనపు బొమ్మల్లా మెరిసిపోయే అమ్మాయిలదే హవా. ఎంత మోడరన్ అమ్మాయికైనా పట్టు తెచ్చే వన్నె వేరు మరి! అలాగని పాత పద్ధతుల్లోనే ఎందుకు కొనసాగాలి? కొత్తదనం అద్దేద్దామంటోంది యువతరం. అందుకే ఆధునిక హంగులను అద్దేస్తోందిలా. పరికిణీలు పట్టువే! వాటికి పెప్లమ్, రఫెల్ జాకెట్లు, లాంగ్ స్లీవ్ టాపులను జోడిస్తున్నారు. లేదంటారా కాంట్రాస్ట్ బ్లౌజు.. నెట్, జార్జెట్ ఓణీలను జత చేసి స్టైల్ లుక్ తెచ్చేస్తున్నారు. అయితేఇందుకు వారి ఎంపిక పట్టు చీరలే. కంచి, నారాయణ పేట, ఆరణి, బనారస్..నచ్చిన పట్టు చీరను ఎంచుకొని, ఆ చీర మొత్తాన్నీ పరికిణీ చేసేస్తున్నారు. మెచ్చిన విధంగా చిన్న,పెద్ద కుచ్చిళ్లతో డిజైన్ చేయించుకుంటున్నారు. □



# పనీర్ మంచిదేనా?



చాలామందికి చాలా ఇష్టమైంది పనీర్. దీంతో చేసినకూరలు, స్నాక్స్.. ఏవైనా మహత్తరంగా ఉంటాయి. పనీర్ రుచే కాదు, బలం కూడా. అయితే మార్కెట్లో దొరుకుతున్న పనీర్ మంచిదో కాదో తప్పకుండా తెలుసుకోవాలి. ఎలాగంటారా? అందుకు ఐదు మార్గాలున్నాయి.

- అసలు పనీర్‌ను చూడగానే అర్థమైపోతుంది. అది మంచిదో కాదో తాజా పనీర్ తెల్లగా లేదా క్రీమ్ రంగులో ఉంటుంది. ముదురు పసుపు రంగులో ఉన్నా.. లేదా మొత్తం ఒకే రంగులో కాకుండా కొంత ఒక రంగులనట మరికొంత ఇంకో రంగులో ఉన్నా.. అది స్వచ్ఛమైంది కాదని గ్రహించాలి.
- . ఓ చిన్న ముక్కను నలిపి చూస్తే కొద్దిగా మెత్తగా తగులుతుంది. నాణ్యమైంది మరీ మెత్తగా లేదా మరీ గట్టిగా ఉండదు.
- వాసన చూస్తే తెలిసీ తెలియనట్టుగా కొద్దిగా పాల మిఠాయి వాసన వస్తుంది. అలా కాకుండా గాఢమైన లేదా పుల్లటి వాసన వచ్చిందంటే స్వచ్ఛంగా లేదన్నమాట.
- పనీర్ ముక్కను నీళ్ల గ్లాసులో వేస్తే.. మంచిదైతే మునిగిపోయి, అడుగున చెక్కుచెదరకుండా ఉంటుంది. కల్తీది కరిగిపోతుంది లేదా మిరిగిపోతుంది.
- పనీర్‌ను నూనె లేకుండా పెనం మీద వేడి చేయండి. మంచిదైతే ఆకారం మారదు. కొద్దిగా తేమ బయటికొస్తుంది. అదేకల్తీ పనీర్ అయితే కరిగిపోతుంది లేదా అందులోంచి చాలా నీరు వస్తుంది. □

# ట్యూబేర్‌క్యులస్ ఆర్థైటిస్

ఆరోగ్య భాగ్యం



డాక్టర్ కె.ఉమాదేవి
తిరుపతి

దీన్నే ట్యూబేర్‌క్యులస్ ఆర్థ్రాల్జియా లేదా ట్యూబేర్‌క్యులస్ ఆర్థ్రోపతీ లేదా ఆస్టియో ఆర్టిక్యులార్ టిబి అని అంటారు. ఇది ఎముకలు, జాయింట్స్‌కి వచ్చే క్షయ వ్యాధి. బ్రిటన్ వంటి దేశాల్లో ఇది తక్కువగా ఉన్నప్పటికి అభివృద్ధి చెందని దేశాల్లో ఎక్కువ. ఇది నార్త్ అమెరికా, యూరోప్ దేశాల్లో కన్పిస్తుంది. 50% వెన్నెముక ఎక్కువగా ఎఫెక్ట్ అవుతుంది. తర్వాత తుంటి(15%) మెకాలు, పాదం, మణికట్టు, మోచేయి, భుజం, సాక్రో ఇలియాక్ జాయింట్స్, స్టెర్నో క్లావిక్యులార్ జాయింట్స్ ఎఫెక్ట్ అవుతాయి. ఇది ప్రైమరీ ఫోకస్ వున్నప్పుడు, రక్తం ద్వారా, లింఫ్‌నోడ్స్ ద్వారా వ్యాపిస్తుంది.

ఇవి రెండు రకాలు: **అక్యూట్ ఆర్థ్రయిటిస్:** అరుదుగా వస్తుంది.

**క్రానిక్ ఆర్థ్రయిటిస్ :** సాధారణంగా పిల్లలు, యుక్త వయస్కుల్లో కన్పిస్తుంది. ఇది 4 దశలుగా ఏర్పడుతుంది. **మొదటి దశలో :** ఆస్టోసిస్ వల్ల క్షయ వ్యాప్తి, అభివృద్ధి జరిగి ఎముకపై పొర అయిన ఎపిఫిసిస్ పొడవు ఎముక చివరి వెడల్పు భాగంలో గులినమంట ఏర్పడుతుంది. ఇది ఒకే కేంద్రంగా ఉండి రోగలక్షణ పెరుగుదల, అవతరణగా ఉండి వ్యాధిగా మారుతుంది. (కోల్డ్ అబ్సెస్).

**రెండవ దశలో:** వెన్నెముకలోని వెన్నుపూస సంక్రమణ క్రమంగా వ్యాప్తి కల్గి మృదులాస్థి డై కావడం వల్ల ఉమ్మడి వ్యాధిగా రోగిలో రోగ లక్షణాలు కల్గుతాయి.

**మూడవ దశలో :** కోళ్ళనొప్పుల తీవ్రత, స్పాండిలైటిస్, కీలు నాళిక పూర్తిగా నిర్జీవంగా మారడం వల్ల పిస్టులా మరియు గడ్డలు ఏర్పడతాయి. నడకలో మార్పు వస్తుంది.

**నాల్గవ దశలో :** ఇది తీవ్రమైన సమస్యలకి దారి తీస్తుంది. రోగి దైనందిన కార్యక్రమాలకు అంతరాయం కల్గుతుంది. కీళ్ళ ఆపరేషన్ తప్పనిసరి అవుతుంది. ఎముకలు గుల్ల బారుతాయి. పెళుసుగా మారి ఎముకలు విరిగే ప్రమాదముంది. దీని వల్ల కండరాలు బిగుసుకొని పోతాయి.

అలసట, పుండ్లు, చీము కారడం, రాత్రి నొప్పులు, ఛాతీ, కంటి, తుంటి భాగంలో నొప్పి, నడవలేదు. రాత్రిళ్ళు చెమటలు, దగ్గు, జ్వరం వంటి లక్షణాలు ఎముకల్ని బట్టి, ఏయే భాగంలో ఎఫెక్ట్ అయిన విధానాన్ని బట్టి వ్యాధి లక్షణాలు మారుతాయి.

**కారణాలు :** పోషకాహార లోపం అపరిశుభ్రత, మురికి వాడలు జనసమర్థ్యమున్న ప్రాంతాల, శరణార్థుల్లోను, దీర్ఘకాలిక వ్యాధుల్లో ఎక్కువ. ఇన్ఫెక్టివ్ జ్వరాలు, వెంట వెంటనే కాన్పులు కావడం, దెబ్బలు తగలడం ఇది రావడానికి ముఖ్య కారణం. వీరిలో ప్లూరసీ, సర్వైకల్ ఎండినైటిస్ ఆసనంలో ఫిస్టులా, అబ్డామినల్ టి.బి. దెబ్బ తగిలిన హిస్టరీ ఉంటుంది. పల్మోనరీ లేదా రీనల్ ట్యూబేర్‌క్యులోసిస్ ఉన్నా వస్తుంది. ఇది రక్తం, లింఫాటిక్స్ ద్వారా వ్యాపిస్తుంది. ఇది ఎపిడమిక్స్‌గా, ఇంటర్నేషనల్ ట్రావెలర్స్‌లో, హెచ్‌ఐవి, లెప్రసీ రోగుల్లో, ఇమ్యూన్ రెస్టిస్టెన్సీ తగ్గించే మందులు స్టీరాయిడ్, కీమోథిరపీ వాడే వారిలో, ఆంటి టిబి మందుల డ్రగ్ రెసిస్టెన్సీ వున్న వారిలో, సెప్టిక్ ఆర్థ్రయిటిస్, ఫెరిపెరల్ న్యూరోపతీ ఉన్నవారిలో వస్తుంది. ఇది పిల్లల్లో నిదానంగా డెవలప్ అవుతుంది. సామాన్యంగా ఒక ఎముకకు మాత్రమే వస్తుంది. అరుదుగా చాలా బోన్స్ ఎఫెక్ట్ అవుతాయి. ఎముకలోని సైనోవియల్ మెంబ్రెన్ పొర దెబ్బ తింటుంది. దీనివల్ల మెంబ్రేన్ మందంగా తయారై కోల్డ్ అబ్సెస్ జాయింట్‌లో తయారవుతుంది. ఇది డెవలప్ కావడానికి 1-10 సంవత్సరాలు పట్టవచ్చు. 30-40 % మందిలో కాల్షియం లోపం ఉంటుంది. కొందరిలో జాయింట్స్ మధ్యకాని, వెన్ను పూసల మధ్య స్థలం సన్నబడడం, సరైన పోషక పదార్థాలు అందక మెంబ్రెన్ కృశించిపోవడం ఉంటుంది. ఇది 2 విధాలుగా ఉంటుంది.

**మొదటి విధానం :** 1: కేషియస్ ఎక్స్‌డేటివ్ టైప్: ఈ టైప్: ఈ టైప్‌లో ఎముక ఎక్కువగా డామేజ్ అవుతుంది. దీని వల్ల వాపు ఎక్కువై అబ్సెస్ తయారవుతుంది. దీని వల్ల వెన్నెముక వంగిపోవడం వల్ల ప్రక్కనున్న పొరలు ముడుచుకొని పోతాయి. చీము గడ్డలు పగిలి సైనస్ ఏర్పడుతుంది. వీటిలో ద్రవం (ఎక్స్‌డీషన్) ఎక్కువగా ఉండి రసి కారుతుంటుంది. ఇది పిల్లల్లో ఎక్కువగా కన్పిస్తుంది. □

# ఇవి తినకపోవడం మంచిది

ఇంటిల్లిపాదినీ చక్కబెట్టే మన ఆడాళ్లు ఏం తింటారో, ఎప్పుడు తింటరో తెలియదు. అలా ఎక్కువ కాలం వేళాపాళా లేకుండా తినడం, అసలు తినకపోవడం వంటివన్నీ తరువాత జంక్‌ఫుడ్ మీదకు మనసు మళ్లేలా చేస్తాయి. ఫలితంగానే అజీర్తి, మలబద్ధకం, గ్యాస్, బరువుపెరగడం వంటి సమస్యలన్నీ.. మరి అలాకాకుండా ఉండాలంటే వీటికి దూరంగా ఉండమంటున్నారు నిపుణులు.

- కొవ్వు శాతం ఎక్కువగా ఉండే ఆహారాలు జీర్ణ వ్యవస్థను దెబ్బ తీస్తాయి. ఇతర ఆహారాలతో పోలిస్తే కొవ్వు పదార్థాలు జీర్ణం కావడానికి ఎక్కువ సమయం పడుతుంది. వినియోగించే కొవ్వు రకాన్ని బట్టి, అవి అరిగే సమయం మారుతుంది. అధిక కొవ్వు పదార్థాలు గ్యాస్, ఉబ్బరం, మలబద్ధకాలకి కారణవుతాయి. వీలైనంతవరకూ వీటికి దూరంగా ఉండటమే మంచిది. నట్స్, సీడ్స్,గుడ్లు,బీన్స్, చేపలు వంటి ఆరోగ్యకరమైన కొవ్వులు దొరికే పదార్థాలను తీసుకోండి.
- కారంగా,ఘాటుగా ఉన్న పదార్థాలు రుచికి భలే ఉంటాయి. కానీ, అతిగా తింటే జీర్ణాశయ ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయి. ఇవి పొట్ట, పేగు లైనింగ్‌పై ప్రభావం చూపిస్తాయి. ఫలితంగా డయేరియా కడుపులో మంట, నొప్పి వంటి ఇబ్బందులను ఎదుర్కోవాలి.



అతి ఏదైనా సమస్యే అది గుర్తుంచుకోవాలి. స్వీట్లూ, కృత్రిమ స్వీటెనర్లు ఉన్న పదార్థాలను తీసుకోవడం అంత మంచిది కాదు. ఇందులో చక్కెరతో పాటు కెలొరీల మోతాదూ ఎక్కువే. ఇవి పేగుల్లోని ఆరోగ్యకరమైన బ్యాక్టీరియా సమతుల్యతను దెబ్బతీస్తాయి. ఫలితంగా గ్యాస్, కడుపు ఉబ్బరం వంటి జీర్ణసమస్యలు రావచ్చు.

- . బేకరీ ఐటెమ్స్ ప్రాసెస్ చేసిన పిండితోనే ఎక్కువగా చేస్తారు. వీటిని ఎక్కువగా తినడం వల్ల శరీరంలో చెడు కొలెస్ట్రాల్ లెవల్స్ పెరిగిపోతాయి. ఇవి పేగుల వాపునకు కారణమవుతాయి. బరువు పెరగడంతోపాటు టైప్ 2 డయాబెటిస్‌న రిస్క్‌నీ ఎదుర్కోవాల్సి వస్తుంది. బదులుగా చిరుధాన్యాలతో చేసిన చిరుతిళ్లు, పండ్ల ముక్కలు వంటివాటిని తీసుకోవచ్చు. ఇవి జీర్ణ ప్రక్రియను వేగవంతం చేయడంతోపాటు బరువూ, వాటి వల్ల వచ్చే ఇతరత్రా సమస్యల్నీ తగ్గిస్తాయి. □

# ఆదర్శ మార్గాలు

కాలాన్ని దైవంగా భావిస్తూ సాగడానికి, కుటుంబ వ్యవస్థ సవ్యంగా నడపటానికి రామాయణ, భారత, భాగవతాది ఇతిహాస పురాణాల్లో ఎన్నో ఉదాహరణలు కనిపిస్తాయి. రాముడు సోదరులతో సఖ్యంగా ఉన్న తీరు, తమ్ములు అన్నను గౌరవించిన తీరు. ఇవన్నీ ప్రతి తరంలోనూ పెద్దలు ముందు తాము తెలుసుకుని, అనుసరించి చిన్నలకు చెబుతుండాలి. యాగరక్షణకు శ్రీరాముణ్ణి మాత్రమే పంపమని విశ్వామిత్రుడు దశరథుణ్ణి కోరితే.. లక్ష్మణుడు స్వచ్ఛందంగా అన్న సేవకోసం అడవులకు బయల్దేరాడు. కైకేయి ఆదేశం మేరకు శ్రీరాముడు అరణ్యాలకు వెళ్తుంటే.. సొంత సుఖాలను వదులుకొని లక్ష్మణుడు పద్నాలుగేళ్ల అన్నను వెన్నంటే ఉన్నాడు. మహా భారతంలో యక్ష ప్రశ్నల సందర్భం కూడా సోదర బంధాన్ని ప్రతిబింబిస్తుంది. యక్షమాయ వల్ల భీమార్జున నకుల సహదేవులు మరణించినప్పుడు ధర్మరాజు యక్షప్రశ్నలకు సరైన సమాధానాలు చెప్పాడు. దానికి మెచ్చిన యక్షుడు మరణించిన వారిలో ఒక్కరిని మాత్రమే బతికిస్తానన్నాడు. ధర్మరాజు నకులుణ్ణి కోరుకున్నాడు. అంతులేని బలపరాక్రమవంతులైన భీమార్జునులను కాదని,నకులుణ్ణే ఎందుకు కోరావని-యక్షుడు అడిగాడు. కుంతికి జన్మించిన వారిలో తాను బతికే ఉన్నానని, సవతి తల్లి మాద్రి కొడుకుని కూడా బతికించడం తన బాధ్యత కనుక అలా కోరానన్నాడు ధర్మరాజు. ఆయన మాటల్లో ధర్మం కుటుంబానికి ఇచ్చిన ప్రాధాన్యత, సోదరబంధ సౌందర్యం కనిపించడంతో.. యక్షుడు సంతోషించాడు, అందరినీ బతికించాడు. ఇవి కొన్ని ఉదాహరణలే ఇలా కుటుంబసభునయలందరూ ఒకరి కష్టంలో ఒకరు పాలు పంచుకోవటం, సుఖసంతోషాల్లో కలిసి ఆనందించటం అనే తత్త్వం ప్రపంచవ్యాప్తంగా పెరగాలి. కాలం విలువను తెలుసుకుని జీవితాన్ని సార్థకం చేసుకోవాలననదే ఆధ్యాత్మిక వేత్తల లక్ష్యం. ఈ లక్ష్య సాధనలోనే అనంతమైన ఆనందం,

ఆధ్యాత్మికం

# సృజనకు స్క్రాచ్ బుక్

బుజ్జాయిల కలల ప్రపంచాన్నంతా కళ్ల ముందు ఆవిష్కరించేలా చేస్తుందీ 'స్క్రాచ్ బుక్' ఇందులో పేజీపై పాపాయి గీసే ప్రతి గీత రంగుల వారివిల్లుగా ఆరిపో తుంది. కళాప్రపంచాన్ని వారెదుట ప్రత్యక్షమయ్యేలా చేసే ఈ బుల్లి పుస్తకం గురించి తెలుసుకుందాం.. ఆర్డ్.. చిన్నా, పెద్ద సైజుల్లో మార్కెట్‌లో లభ్యమయ్యే 'ఆర్డ్ స్క్రాచ్ బుక్‌లోవన్నీ నల్లని పేజీలే. ఈ డ్రాయింగ్ బుక్‌పై చెక్క. పెన్సిల్‌నే ఉపయోగించాలి. కందేలు, ఏనుగు, ప్రకృతిదృశ్యం, సూర్యచంద్రులు, అంతరిక్షమంటూ మనసుకు నచ్చినవాటిని పెన్సిల్‌తో ఈ పేజీలపై గీస్తే చాలు. రంగురంగుల బొమ్మలు ప్రత్యక్షమవుతూయి. చిన్నారుల సృజనాత్మకతను వెలికి తీస్తాయి. పిల్లలు గీసే ఈ చిత్రలేఖనాలను జ్ఞాపకాలుగా ఫ్రేమ్స్ చేసి వారి గదికి అలంకరణగా మార్చితే చాలు. వారి కళ్లల్లో ఆనందం ఇంటినంతటినీ కళకళలాడేలా చేస్తుంది. ప్రేమగా.. స్క్రాచ్ పేపర్‌నోట్ బుక్‌లో తమ మనసులోని మాటకు పిల్లలు రంగులద్దొచ్చు. ప్రత్యేక రోజుల్లో అమ్మానాన్నలకు, స్నేహితులకు ప్రేమగా ఈ పేజీలపై రంగురంగుల అక్షరాలతో శుభాకాంక్షలు రాయొచ్చు. ఆరి మనసులో భావాలను అందంగా తీర్చిదిద్ది మరీ కానుకగా అందించొచ్చున. వీటిని తల్లిదండ్రులు ఫ్రేమ్‌లుగా మార్చి ఇంటి అలంకరణలోనూ భాగం చేసుకోవచ్చు.స్వయంగా.. చిన్నారుల ఆలోచనలను రంగులుగా మార్చే స్క్రాచ్ బుక్‌ను ఇంట్లోనూ తయారుచేసుకోవచ్చు.



ముందుగా దళసరి షీట్‌ను సిద్ధం చేసుకొని దానిపై రంగురంగుల క్రేయాన్స్‌తో పేజి మొత్తంగా గీయాలి. రెండు చెంచాల సబ్బు నీటిలో నలుపు రంగు అక్రిలిక్ పెయింట్ గంటలు అరనిస్తేచాలు. ఆర్ట్ స్క్రాచ్ పేజీ సిద్ధమైనట్టే. □

# తొలి టెస్ట్‌లో 149కే కుప్పకూలిన బంగ్లా

## బౌలర్ల విజృంభణతో 227 ఆధిక్యంతో భారత్





**న్యూఢిల్లీ:** టీమిండియాతో జరుగుతున్న తొలి టెస్టులో బాంగ్లాదేశ్ తొలి ఇన్నింగ్స్‌లో 149 పరుగులకే ఆలౌట్ అయింది. చెన్నై వేదికగా జరుగుతున్న టెస్టు మ్యాచ్ రెండో రోజు శుక్రవారం టీమిండియా బౌలర్లు ముఖ్యంగా పేసర్లు ఆకాశమే హద్దుగా చెలరేగి బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌ను పేకమేడలా కుప్పకూల్చారు. బుమ్రా 4 వికెట్లు, ఆకాశ్‌దీప్ 2 వికెట్లు, జడేజా 2 వికెట్లు తీశారు బంగ్లాదేశ్ ఇన్నింగ్స్‌లో నజ్ముల్ హుస్సేన్ షాంటో 30 బంతుల్లో 20 పరుగులు, 3 ఫోర్లు చేయగా, షకీబ్ అల్ హసన్ 64 బంతుల్లో 32 పరుగులు,5 ఫోర్లు, లిట్టన్ దాస్ 42 బంతుల్లో 22 పరుగులు, 3 ఫోర్లు, తస్కిన్ అహ్మద్ 21 బంతుల్లో 11 పరుగులు, 1 ఫోర్లు, నహిద్ రాణా 11 బంతుల్లో 11 పరుగులు, 2 ఫోర్లు, హస్సాన్ మిరాజ్ 52 బంతుల్లో 27 పరుగులు, 2ఫోర్లు, 1సిక్స్‌తో నాటౌట్‌గా రెండంకెల స్కోర్లు చేశారు. అంతకు ముందు శుక్రవారం నాడు బంగ్లాతో తొలి టెస్ట్ మ్యాచ్ రెండో రోజు ఆట ముగిసింది. టీమిండియా సెకండ్ ఇన్నింగ్స్‌లో 3 వికెట్ల నష్టానికి 81 పరుగులు చేసింది. యశస్వి జైస్వాల్ 10 పరుగులు, రోహిత్ శర్మ 5 పరుగులు, విరాట్ కోహ్లీ 17 పరుగులతో ఔట్ కాగా, శుభమన్ గిల్ 33 పరుగులు, రిషబ్ పంత్ 12 పరుగులతో క్రీజ్‌లో ఉన్నారు. రెండో ఇన్నింగ్స్‌లో కోహ్లీ 17 పరుగుల రూపంలో టీమిండియా 3 వికెట్ కోల్పోయింది. మెహదీ హసన్ మిరాజ్ బౌలింగ్‌లో ఎల్బీడబ్ల్యూగా వెనుదిరిగాడు. పంత్ క్రీజులోకి వచ్చాడు. గిల్ 31 పరుగులతో ఆడుతుండగా, 6.4వ ఓవర్‌లో 28 పరుగలకే భారత్ ఇద్దరు ఓపెనర్ల వికెట్లు కోల్పోయింది. రోహిత్ 5 పరుగులతో, యశస్వి జైస్వాల్ 10 పరుగులు చేసి ఔటయ్యారు. రోహిత్‌ను తస్కిన్, జైస్వాల్‌ను నహీద్ రాణా పెవిలియన్‌కు పంపారు. బంగ్లా బౌలర్లలో తస్కిన్, నహిద్ ఉరాణా, మెహిది హసన్ మీరజ్ తలో వికెట్ పడగొట్టారు. కాగా భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 376 పరుగులకు ఆలౌట్ అయింది. అశ్విన్ సూపర్ సెంచరీతో 113 పరుగులు చేసి భారత్‌కు గౌరవ ప్రదమైన స్కోరు అందించాడు. అతనికి జడేజా 86 పరుగులు చేసి సహకరించాడు. వీరిద్దరూ 7వ వికెట్‌కు 199 పరుగులు జోడించి భారత్ ఇన్నింగ్స్‌కు జీవం పోశారు. కఠినమైన ఎర్రమట్టి పిచ్‌పై వీరిద్దరి బ్యాటింగ్ ఆసక్తికరమైంది. భారత్ ఇన్నింగ్స్‌లో యశస్వి జైస్వాల్ 56 పరుగులతో అర్థ సెంచరీ చేసి రాణించాడు. పంత్ 38పరుగులు చేసి పర్వాలేదనిపించాడు. రోమిత్ 6 పరుగులు, గిల్ ఒక్క పరుగు కూడా చేయకుండా, కోహ్లీ 6 పరుగులు, రాహులు 16 పరుగులు చేసి విఫలమయ్యారు. ఇక బంగ్లా తొలి ఇన్నింగ్స్ ముగిసిన అనంతరం టీమిండియా 277 పరుగుల ఆధిక్యంలో ఉంది.



# సన్ రైజర్స్ నుండి వీరు ఔట్

## జట్టును పటిష్ట పరిచేందుకు కీలక మార్పులు

**న్యూఢిల్లీ:** ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)-2024 సీజన్‌లో సన్ రైజర్స్ హైదరాబాద్ రన్నరప్‌గా నిలిచింది. ప్యాట్ కమిన్స్ కెప్టెన్సీలో సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ఈ ఏడాది దూకుడైన ఆటతీరు కనపరిచింది. అయితే ఫైనల్లో కోల్‌కతా నైట్ రైడర్స్ చేతిలో ఘోరంగా ఓడిపోయి ట్రోఫీని చేజార్చుకున్నారు. ఈ నేపథ్యంలో వచ్చే ఏడాది జరగనున్న ఐపిఎల్-2025లో టైటిల్‌ను సొంతం చేసుకోవాలనే పట్టుదలతో ఈ ఫ్రాంచైజీ నిర్వహకులు కావ్య మారన్ జట్టును పటిష్ట పరిచే పనిలో పడింది. ఇందుకు జట్టులో కీలక మార్పులు, చేర్పులు చేస్తోంది. ఇందులో భాగంగా ఐపిఎల్-2025కు సంబంధించి డిసెంబరులో జరిగే మెగా వేలానికి జట్టులోని పలువురికి ఉద్వాసన పలకాలని నిర్ణయించింది. వీరిలో జట్టు కెప్టెన్ మార్క్‌రమ్, వికెట్ కీపర్ గ్లెన్ ఫిలిప్స్, ఆల్ రౌండర్ నితీశ్ కుమార్‌రెడ్డిని విడుదల చేయాలని ఫ్రాంచైజీ భావిస్తోంది. గత ఏడాది సన్ రైజర్స్ హైదరాబాద్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవరించిన ఐడెన్ మార్క్‌రమ్ ఐపీఎల్-2024లో పూర్తిగా విఫలమయ్యాడు. మిడిలార్డర్‌లో ఆశించిన స్థాయిలో రాణించలేకపోయాడు. ఇక సన్ రైజర్స్ ఈ రైట్ హ్యాండ్ ప్లేయర్‌ను విడిపెడితే మిగిలిన ఫ్రాంచైజీలు మార్క్‌రమ్ కోసం పోటీపడే అవకాశాల ఉన్నాయి. అలాగే ఈ సీజనులో సన్ రైజర్స్ తరపున గ్లెన్ ఫిలిప్స్ ఒక్కమ్యాచ్‌లోకూడా ఆడలేదు. క్లాసెన్ రూపంలో వికెట్ కీపర్ జట్టులో ఉండటంతో ఫిలిప్స్ బెంచ్‌కే పరిమితం అయ్యాడు. ఈసారి ఈ ప్లేయర్‌ను వదిలించుకోవాలని సన్ రైజర్స్ నిర్ణయించింది. దీంతో ఫిలిప్స్ వేలంలోకి వస్తే ఈ ఆల్ రౌండర్ కోసం పలు ఫ్రాంచైజీలు ఆసక్తి కనపరచే వీలుంది. ఇక గత ఐపీఎల్‌లో ఆల్ రౌండర్‌గా సత్తా చాటిన నితీష్ కుమార్‌రెడ్డి పలు సందర్భాల్లో వైఫల్యం చెందాడు. ఇదేసమయంలో బంతితో పాటు, ఫీల్డింగ్‌లోనూ మెరుపులు మెరిపించిన సందర్భాలు కూడా ఉన్నాయి. అయితే ఇతనిని కూడా సన్ రైజర్స్ వదులుకోనుంది. ఇక సన్ రైజర్స్ హైదరాబాద్‌కు సంబంధించి అభిషేక్‌శర్మ, పాట్ కమిన్స్, ట్రావిస్ హెడ్, హెన్రిక్ క్లాసెన్‌లను కొనసాగించే వీలుంది.



# చైనా వరల్డ్ టూర్‌లో క్వార్టర్ ఫైనల్లో మాళవిక

**న్యూఢిల్లీ:** చైనా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత్ యువ షట్లర్ మాళవిక బన్సోద్ క్వార్టర్ ఫైనల్స్‌లోకి దూసుకెళ్లింది. ప్రిక్వార్టర్స్‌లో తనకన్నా ఎక్కువ ర్యాంక్‌లో ఉన్న ప్లేయర్‌ను ఓడించి సత్తా చాటింది. చైనాలోని చాంగ్జౌ వేదికగా జరిగిన ఈ టోర్నమెంట్‌లో మహిళల సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో ప్రపంచ 43వ ర్యాంకర్ మాళవిక 21-17, 19-21, 21-16తో రెండు సార్లు కామన్వెల్త్ క్రీడలఛాంపియన్ స్కాట్లాండ్‌కు చెందిన క్రిస్టీ గిల్మోర్‌ను కంగు తినిపించింది. ప్రపంచ 25వ ర్యాంకర్‌తో జరిగిన ఈ పోరులో ప్రతీ గేమ్‌లోనూ ఒక్కో పాయింట్ గెలిచేందుకు 22 ఏళ్ల మాళవిక చెమటోడాల్సి వచ్చింది. రెండో గేమ్‌లో ఆఖరి వరకూ పోరాడినా గేమ్‌ను 2 పాయింట్ల తేడాతో కోల్పోయిన భారత్ షట్లర్ నిర్ణాయాక మూడో గేమ్‌లో పుంజుకుని ఆడింది. ప్రత్యర్థిపై ఆధిక్యాన్ని పెంచుకుంటూ 21-16తో గేమ్‌ను, మ్యాచ్‌ను గెలిచింది. క్వార్టర్ ఫైనలోలన భారత్ ప్లేయర్‌కు మరింత క్లిష్టమైన ప్రత్యర్థి ఎదురవుతోంది.

# క్రికెట్ చరిత్రలో అఫ్ఘాన్ సరికొత్త రికార్డు

## 46 దేశాలపై జయకేతనం



**న్యూఢిల్లీ:** క్రికెట్ చరిత్రలోనే ఆఫ్ఘనిస్థాన్ సరికొత్త రికార్డు సృష్టించింది. మూడు వన్డేల సిరీస్‌లో భాగంగా దక్షిణాఫ్రికాతో జరుగుతున్న తొలి మ్యాచ్‌లో ఆఫ్ఘనిస్థాన్ జట్టు ఘన విజయం సాధించింది. షార్జా వేదికగా ఆఫ్ఘనిస్థాన్‌తో జరిగిన తొలి వన్డేలో తొలుత బ్యాటింగ్ చేసిన దక్షిణాఫ్రికా 33.3 ఓవర్లలో 106 పరుగులకు ఆలౌట్ అయింది. ఈ లక్ష్యాన్ని ఛేదించిన అఫ్ఘాన్ జట్టు 26 ఓవర్లలో 107 పరుగులు చేసి 6 వికెట్ల తేడాతో విజయం సాధించింది. ఈ విజయంతో అఫ్ఘాన్ ఆల్ రౌండర్ మహ్మద్ నబీ క్రికెట్‌లో సరికొత్త చరిత్ర క్రియేట్ చేశాడు. అంతేకాకుండా 46 దేశాలపై విజయం సాధించడం అన్నింటికంటే ప్రత్యేకత. దీంతో క్రికెట్ చరిత్రలో అత్యధిక దేశాలపై గెలిచిన వ్యక్తిగా మహ్మద్ నబీ ప్రత్యేక రికార్డు కొట్టాడు. 2009 నుండి ఆఫ్ఘనిస్థాన్ తరపున ఆడుతున్న నబీ ఇప్పటి వరకూ 46 దేశాలపై విజయం సాధించాడు. మహ్మద్ నబీ స్కాట్లాండ్‌తో జరిగిన మ్యాచ్‌తో అంతర్జాతీయ కెరీర్‌ను ప్రారంభించాడు. అమెరికా, చైనా, ఇటలీ, అర్జెంటీనా, పాపువా న్యూ గినియా, ఒమన్, సింగపూర్, ఉగాండా, ఐర్లాండ్, నమీబియా, నెదర్లాండ్స్, స్కాట్లాండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, దక్షిణాఫ్రికా, జింబాబ్వే, కెనడా తదితర జట్లతో ఆడిన మ్యాచ్‌ల్లో నబీ విజయం సాధించాడు.

# మహిళల టి20 వరల్డ్ కప్‌కు శ్రీలంక జట్టు ఖరారు

**న్యూఢిల్లీ:** మహిళల టి20 వరల్డ్ కప్-2024 కోసం శ్రీలంక తన జట్టును ఖరారు చేసింది. ఈ జట్టులో 15 మంది సభ్యులను శుక్రవారం శ్రీలంక క్రికెట్ బోర్డు ప్రకటించింది. ఈ జట్టుకు చమారీ ఆటపట్టును కెప్టెన్‌గా ఎంపిక చేసింది. 38 ఏళ్ల వెటరన్ స్పిన్నర్ ఇనోకా రణవీర వరల్డ్ కప్ జట్టులో చోటు దక్కించుకుంది. యువ ఓపెనర్ విష్మి గుణరత్నే, మిడిలార్డర్ బ్యాటర్లు కవిషా దిల్హారి, హర్షిత సమరవిక్రమ జట్టులో చోటు నిలబెట్టుకున్నారు. శ్రీలంక జట్టులో చమారీ ఆటపట్టు (కెప్టెన్), హర్షిత సమరవిక్రమ, విష్మి గుణరత్నే, కవిషా దిల్హారి, నీలాక్షి డి సిల్వా, హాసిని పెరీరా, అనుష్క సంజీవని, సచినీ నిసంసాలా, ఉదేశిక ప్రబోధనీ, ఇనోషి ఫెర్నాండో, అచిని కులసూర్య, ఇనోకా రణవీర, శశని గింహని, అమా కాంచన సుగందిక కుమారి (ట్రావెలింగ్ రిజర్వ్: కౌశిని నుత్యాంగన) ఉన్నారు. కాగా టి20 వరల్డ్‌కప్-2024 కోసం ఇప్పటి వరకూ భారత్, దక్షిణాఫ్రికా, పాకిస్థాన్, వెస్టిండీస్, ఇంగ్లండ్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా, బంగ్లాదేశ్, శ్రీలంక 9 దేశాలు తమ తమ జట్లను ప్రకటించాయి. స్కాట్లాండ్ ఒక్కటి జట్టును ప్రకటించాల్సి ఉంది. ఇక ఈ ప్రపంచ కప్ గ్రూప్-ఏ లో భారత్, శ్రీలంక, పాకిస్థాన్, న్యూజిలాండ్, ఆస్ట్రేలియా పోటీ పడనున్నాయి. గ్రూప్-బి లో స్కాట్లాండ్, వెస్టిండీస్, బంగ్లాదేశ్, దక్షిణాఫ్రికా, ఇంగ్లండ్ ఉన్నాయి. ఈ వరల్డ్ కప్ మ్యాచ్‌లు అక్టోబరు 3 నుండి ప్రారంభమవుతాయి. తొలి మ్యాచ్ బాంగ్లాదేశ్, స్కాట్లాండ్ తలపడనున్నాయి. భారత్ తమ తొలి మ్యాచ్‌ను అక్టోబరు 4న న్యూజిలాండ్‌తో ఆడనుంది. భారత్, పాకిస్థాన్ హై ఓల్టేజ్ మ్యాచ్ అక్టోబరు 6న జరుగనుంది. షార్జా, దుబాయ్ వేదికలుగా టీ20 వరల్డ్ కప్ జరుగనున్నాయి. ఈ మెగా టోర్నీ అక్టోబరు 20న జరిగే ఫైనల్స్‌తో ముగుస్తుంది.

# వాణిజ్యం

# ఫెడ్ జోష్‌తో స్టాక్ సూచీల ర్యాలీ

## ఒక్క రోజులో రూ.లక్షల కోట్లు జంప్

**ముంబై, సెప్టెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు శుక్రవారం భారీ లాభాల్లో ముగిసాయి. ఫెడ్ వడ్డీరేట్ల కోత, అంతర్జాతీయ మార్కెట్ల నుంచి సానుకూల సంకేతాలతో దూసుకెళ్లాయి. సరికొత్త జీవన కాల గరిష్టాలను అందుకున్నాయి. సెన్సెక్స్ తొలిసారి 84వేల మార్కు దాటడమే కాకుండా 84,500 ఎగువన ముగిసింది. ఇంట్రాడేలో నిఫ్టీ కూడా 24,800 దాటి చివరికి కాస్త దిగువన ముగిసింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బిఎస్ఇలో నమోదిత కంపెనీల మొత్తం విలువ ఒక్కరోజులోనే రూ.6 లక్షల కోట్లు పెరిగి రూ.472 లక్షల కోట్లకు చేరింది. సెన్సెక్స్ ఉదయం 83,603.04 పాయింట్ల వద్ద భారీ లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా లాభాల్లోనే కొనసాగింది. తొలిసారి 84వేల మార్కును దాటిన సెన్సెక్స్ ఇంట్రాడేలో ఏకంగా 84,694 పాయింట్ల వద్ద గరిష్టానికి చేరింది. చివరికి 1359 పాయింట్ల లాభంతో 84,544.31 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ 375 పాయింట్ల లాభంతో 25,790.95 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.83.54గా ఉంది. స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా, ఇండస్ ఇండ్ బ్యాంకు, టిసిఎస్, బజాజ్ ఫైనాన్స్ వంటి షేర్లు మినహా మిగిలిన అన్ని షేర్లూ లాభపడ్డాయి. మహీంద్రా అండ్ మహీంద్రా, జెఎస్ డబ్ల్యూ స్టీల్, ఐసిఐసిఐ బ్యాంకు, ఎల్అండ్‌టి, భారతీఎయిర్‌టెల్ వంటి షేర్లు లాభపడ్డాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ 74 డాలర్లు, బంగారం ఔన్సు 2633 డాలర్ల వద్ద కొనసాగాయి.



## 5 రోజులుగా అనిల్ అంబానీ స్టాక్ అప్పర్ సర్క్యూట్..

**ముంబై, సెప్టెంబరు 19:** దేశీయ స్టాక్ మార్కెట్లలో ప్రస్తుతం అనిల్ అంబానీ షేర్ల ర్యాలీ కొనసాగుతోంది. దివాలాతో కాలగర్భంలో కలిసిపోయిన అనిల్ అంబానీ షేరు ప్రస్తుతం ఆయన కమ్ బ్యాక్ స్టోరీతో మళ్లీ మీడియా ఫోకస్ సంపాదించుకుంటోంది. ఈ క్రమంలో అనిల్‌అంబానీ ముందుగా తన పాత రుణాల చెల్లింపులను చేపడుతూ కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారు. ఈ చర్యలు లిస్టెడ్ అనిల్ అంబానీ కంపెనీ షేర్లకు స్వర్ణ యుగాన్ని తిరిగి తీసుకొస్తున్నాయని చెప్పుకోవచ్చు. దీంతో నమ్మకంగా పెట్టుబడులను దీర్ఘకాలం నుంచి కొనసాగిస్తున్న చాలా మందికి ప్రస్తుతం కనకవర్షం కురుస్తోంది. దీనికి తోడు అనిల్ అంబానీ భవిష్యత్తు వ్యాపార ప్రణాళికలు బయటకు పొక్కడం కూడా ఆయన ప్రయాణంపై పెట్టుబడిదారుల్లో కొత్త ఆశలను చిగురింపచేస్తోంది. శుక్రవారం రిలయన్స్ ఇన్‌ఫ్రా కంపెనీ షేర్లు ఇంట్రాడేలో ఏకంగా 9శాతం పెరుగుదలతో దూసుకుపోతున్నాయి. దీంతో స్టాక్ సరికొత్త యేడాది గరిష్ట ధర రూ.312.98ని చేరుకున్నాయి. ఈ వారం ప్రారంభం నుంచి కంపెనీ షేర్ల పనితీరును పరిశీలిస్తే, రాకెట్ వేగంతో నిరంతరాయంగా అప్పర్ సర్క్యూట్ కొడుతున్న షేర్లు 46శాతం పెరుగుదలను చూశాయి. ఇప్పటికే వారం ప్రారంభంలో రిలయన్స్ పవర్ కంపెనీ పూర్తిగా రుణ విముక్తులైందనే వార్త పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించగా, దీనికి తోడు ప్రస్తుతం ఇన్‌ఫ్రా కంపెనీ నుంచి మరో శుభ వార్త కూడా అందించింది. రిలయన్స్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ తన విస్త రణ ప్రణాళికలకు నిధులు సమ కూర్చేందుకు రూ.6,014 కోట్లు సమీకరించాలని యోచిస్తోంది. తొలిదశలో ప్రిఫరెన్షియల్ ఇష్యూ ద్వారా రూ.3,014 కోట్లు, రెండవ దశలో క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్ డీల్ ద్వారా మరో రూ.3వేల కోట్లు సమీకరించనున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో బ్లాక్‌స్టోన్ మాజీ చీఫ్ మాథ్యూ సిరియాక్, ఈక్విటీ ఇన్వెస్టర్ నిమిష్ షా మైనారిటీ వాటా కోసం రిలయన్స్ ఇన్‌ఫ్రా ప్రిఫరెన్షియల్ ఇష్యూలో రూ.1,814 కోట్లు పెట్టుబడి పెట్టనున్నారు.కంపెనీ ఈసొమ్మును వర్కింగ్ కేపిటల్, విస్తరణ ప్రణాళికల కోసం వినియోగించాలని చూస్తోంది.



## చమురు దిగుమతులపై బ్రెజిల్‌తో భారత్ చర్చలు

**న్యూఢిల్లీ, సెప్టెంబరు 19:** భారత్ తన అవసరాల కోసం చమురు దిగుమతులను పెంచడానికి ఎక్కువ దృష్టిపెట్టింది. ఈ నేపథ్యంలో బ్రెజిల్‌తో భారత్ చర్చలు జరుపుతోంది. ఈ విషయాన్ని కేంద్ర పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి శుక్రవారం తెలిపారు. రెండు దేశాల మధ్య ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి జరుగుతున్న చర్చల్లో ప్రముఖంగా చమురు అంశం గురించి మాట్లాడుకున్నారు. ఈ మేరకు పూరీబ్రెసిలియాలోని పెట్రోబ్రాస్ ప్రెసిడెంట్, మగ్డా చాంబ్రియార్డ్‌తో హర్దీప్ సింగ్ పూరి సమావేశమయ్యారు. రెండుదేశాల మధ్య ముడి చమురు కొనుగోళ్లను మరింత మెరుగుపరచడానికి, ఆఫ్‌షోర్ డీప్ ఎక్స్‌ప్లోరేషన్, ప్రొడక్షన్ ప్రాజెక్టులలో సహకరించే అవకాశాల గురించి చర్చించారు. అలాగే బ్రెజిల్‌లో భారత పెట్టుబడుల గురించి కూడా మాట్లాడుకున్నారు. బ్రెజిల్ ప్రపంచంలోని అతిపెద్ద వ్యవసాయ ఉత్పత్తిదారులలో ఒకటి. ఇది ఇథనాల్, కూరగాయల నూనె-బయోడీజిల్ వంటి జీవ ఇంధనాల ఉత్పత్తిలో అగ్రగామిగా ఉంది. ద్వైపాక్షిక చర్యల్లో భాగంగా విమానయాన ఇంధనాల అభివృద్ధిలో కూడా ఈ రెండు దేశాలు కలిసి పనిచేయాలని నిర్ణయించాయి. ఈ సమావేశంలో పెట్రోబ్రాస్ ప్రెసిడెంట్‌ను ఫిబ్రవరి 11 నుంచి 14, 2025 వరకు ఢిల్లీలో నిర్వహించనున్న ఇండియా ఎనర్జీ వీక్‌లో పాల్గొనవలసిందిగా ఆహ్వానించినట్లు మంత్రి తెలిపారు.



## వివాద్ సే విశ్వాస్ 2.0..నోటిఫై చేసిన కేంద్రం

**న్యూఢిల్లీ, సెప్టెంబర్ 19:** ప్రత్యక్ష పన్ను వివాదాల్ని పరిష్కరించడానికి తీసుకొచ్చిన వివాద్ సే విశ్వాస్ 2.0 పథకం అమలు తేదీని కేంద్రం నోటిఫై చేసింది. అక్టోబర్ 1 నుంచి ఈ పథకం అమల్లోకి రానుందని శుక్రవారం తెలిపింది. ప్రత్యక్ష పన్ను అప్పీళ్ల సెటిల్‌మెంట్ కోసం ఈ యేడాది జులైలో ప్రవేశపెట్టిన 2024-25 బడ్జెట్‌లో ఈ పథకం గురించి నిర్మలా సీతారామన్ ప్రకటించిన విషయం విదితమే. ప్రత్యక్ష పన్నులకు సంబంధించి వివిధ న్యాయ వేదికల్లో రూ.35 లక్షల కోట్ల విలువైన 2.7 కోట్ల కేసులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ నేపథ్యంలో బడ్జెట్‌లో ఈ పథకాన్ని ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారు. పన్ను విధానాలను సరళీకరించడంతో పాటు, పన్ను చెల్లింపుదారులకు సంబంధించిన సేవలను మెరుగుపరిచి, చిక్కుముడులు తగ్గించాలని తాము ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు. వివాద్ సే విశ్వాస్ 2.0కు సంబంధించిన నిబంధనలు, ఫారాలు వచ్చే వారం నుంచి అందుబాటులోకి వచ్చే అవకాశం ఉందని డెలాయిట్ ఇండియా పార్ట్‌నర్ కరిష్మా ఆర్ ఫాటర్మేకర్ పేర్కొన్నారు. ప్రత్యక్ష పన్నులకు సంబంధించిన వివాదాలు/అప్పీళ్ల పరిష్కారం కోసం 2020లోనూ ఈ పథకాన్ని కేంద్రం తీసుకొచ్చింది. వివాద్ సే విశ్వాస్ పేరిట అమల్లోకి వచ్చిన ఈ స్కీమ్‌ను సుమారు లక్ష మంది పన్ను చెల్లింపుదారులు సద్వినియోగంచేసుకున్నారు. దీంతో రూ.75వేల కోట్లు ప్రభుత్వ ఖజానాకు సమకూరాయి. ఈ నేపథ్యంలో 2.0కు కేంద్రం శ్రీకారం చుట్టింది.



## భారత్‌పే కుంభకోణం.. మరొకరి అరెస్టు

**ముంబై, సెప్టెంబరు 19:** ఫిన్‌టెక్ సంస్థ భారత్‌పే మాజీ ఎండి, సహ వ్యవస్థాపకులు అష్నీర్ గ్రోవర్ కుటుంబ సభ్యుడిని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. సంస్థ నిధుల దుర్వినియోగంలో అష్నీర్ బావమరిది దీపక్‌గుప్తాకు సంబంధం ఉందనే ఆరోపణలతో తనను అదుపులోకి తీసుకున్నట్లు ఢిల్లీ పోలీసు ఆర్థిక నేరాల విభాగం (ఇవోడబ్ల్యు) తెలిపింది. పోలీసుల కథనం ప్రకారం భారత్‌పే సహవ్యవస్థాపకులు అష్నీర్ గ్రోవర్ బావమరిది దీపక్ గుప్తా సంస్థ నిధుల దుర్వినియోగంలో పలువురికి సహకరించినట్లు ఆరోపణలున్నాయి. సంస్థకు చెందిన అనేక మంది విక్రేతలతో ఆయనకు సంబంధం ఉందని ప్రాథమిక సమాచారం. నిధులు దుర్వినియోగం కేసులో ఇప్పటికే అరెస్టయిన అమిత్ కుమార్ బన్సల్‌కు దీపక్ గుప్తా సూచనలిచ్చారని ఆరోపణలొచ్చాయి' అని తెలిపారు. భారత్‌పేలో విధులు నిర్వహించే సమయంలో అష్నీర్ గ్రోవర్ దంపతులు విలాసాలకు అలవాటుపడి రూ.81 కోట్లు సంస్థ నిధుల్ని కాజేశారు. ట్యాక్స్ క్రెడిట్, జిఎస్‌టి అధికారులకు పెనాల్టీ చెల్లింపుల్లో అవకతవకలు, ట్రావెల్ ఏజెన్సీలకు అక్రమ చెల్లింపులు, నకిలీ ఇన్‌వాయిస్‌లను సృష్టించడం, సాక్ష్యాలను నాశనం చేయడం వంటి కార్యకలాపాలకు పాల్పడ్డారు. ఆ కుంభకోణం వెలుగులోకి రావడంతో భారత్‌పే వారిద్దరిని సంస్థ నుంచి తొలగించింది. ఇదే అంశంపై అష్నీర్ దంపతుల్ని విచారించాలని కోరుతూ భారత్‌పే ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించింది. ఆ కేసులో వాళ్లిద్దరూ విదేశాలకు పారిపోకుండా గతేడాది నవంబర్‌లో ఇఒడబ్ల్యూ లుకౌట్ నోటీసులు జారీచేసింది. వీరిపై ఐపిఒ సెక్షన్లు 406, 408, 509, 420, 467, 120బి, 201 కింద కేసులు నమోదు చేశారు. అష్నీర్ గ్రోవర్, మాధురీ గ్రోవర్, శ్వేతాంక్ జైన్, సురేష్ జైన్, దీపక్ గుప్తాపై భారత్‌పై గతంలోనే ఢిల్లీ పోలీసులకు ఫిర్యాదు చేసింది.



## ఐటిడి సిమెంట్రేషన్‌లో అదానీ ప్రమోటర్ వాటా!



**ముంబై, సెప్టెంబరు 19:** గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ వ్యాపార విస్తరణలో దూకుడుగా ముందుకెళ్తోంది. సిమెంట్ వ్యాపారంలో తన వ్యాపార సామర్థ్యాన్ని మరింత విస్తరించాలని చూస్తోంది. అందులో భాగంగా ఐటిడి సిమెంట్రేషన్ ఇండియాలో 46.64శాతం ప్రమోటర్ వాటాను కొనుగోలు చేయనున్నట్లు తెలుస్తోంది. ఈ విషయాన్ని ఒక సంస్థ వెల్లడించింది. ఈ వారం ప్రారంభంలో వాటా కొనుగోలుపై ఇరు పార్టీలు ఓ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. రూ.5,888.57 కోట్లతో వాటాను కొనుగోలు చేసేందుకు వీరిద్దరి మధ్య ఒప్పందం కుదిరినట్లు కూడా తెలిసింది. ఈ విషయాన్ని ఇప్పటివరకు ఇరు కంపెనీలు ధ్రువీకరించలేదు. త్వరలోనే అధికారిక ప్రకటన వెల్లడయ్యే అవకాశం ఉందని తెలిసింది. ఈ వార్తల నేపథ్యంలో ఐటిడి సిమెంటేషన్ ఇండియా లిమిటెడ్ షేర్లు దూసుకెళ్తున్నాయి. అంబుజా, ఎసిసి సిమెంట్స్‌లో వాటాల కొనుగోలు ద్వారా సిమెంట్ వ్యాపారంలోకి ప్రవేశించిన అదానీగ్రూప్ విస్తరణ దిశగా అడుగులు వేస్తోంది. 2028 ఆర్థిక సంవత్సరానికి దేశీయ సిమెంట్ మార్కెట్‌లో తన వాటాను 20శాతానికి పెంచుకోవాలని చూస్తోంది. రుణ రహితంగా ఉండాలని నిర్ణయించుకుంది. 2028 నాటికి యేటా ఉత్పత్తి 140 మిలియన్ టన్నులకు చేర్చాలని, వృద్ధితో దూసుకెళ్లాలని ప్రణాళికలు రచిస్తోంది. అదానీ గ్రూప్ ఎంట్రీతో సిమెంట్ వ్యాపారంలో అప్పటికే ఉన్న అల్ట్రాటెక్ సిమెంట్ గట్టి పోటీని ఎదుర్కొంటోంది. దీంతో చిన్న కంపెనీలను కొనుగోలు చేస్తున్నారు. గత రెండేళ్లలోనే అదానీ, అల్ట్రాటెక్ సిమెంట్ కంపెనీలు ఇప్పటి వరకు ఆరు కొనుగోళ్లను పూర్తి చేశాయి. అల్ట్రాటెక్ ఏడో కొనుగోలుకు సిద్ధంగా ఉన్నట్లు తాజాగా ప్రకటించింది.

Printed and Published by GireeshSanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *DamerlaSai Baba, *responsible for selection of news under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.